ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం 22.09.2025 | సంపుటి :12 సంచిక : 64 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI
JANAMSAKSHI TV

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



# మేడారంకు మహర్దశ

## పూజారులు కోరినట్టు ఆలయాన్నిఅభివృద్ధి చేయండి

- గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలి
- ఇది వారి భావోద్వేగాలకు గౌరవంగా నిలిచే నిర్ణయం
- సంప్రదాయాలకు కేంద్రస్థానం కలిగిన మాస్టర్ ప్లాన్
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధికి సంబంధించి ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. గిరిజన సంప్రదాయాలు, సంస్కృతికు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ అంశంపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి ప్రణాళికలను ఖరారు చేసే ముందు క్షేత్రస్థాయిలో సమ్మక్క-సారలమ్మ పూజారులతో చర్చించి, వారి సలహాలు, సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలని సీఎం తెలిపారు. ఇందులో భాగంగా, ఈ నెల 23న తాను స్వయంగా మేడారం సందర్శిస్తానని, మంత్రులు, అధికారులు, గిరిజన ప్రజా ప్రతినిధులతో కలిసి డిజైన్లను ఖరారు చేస్తామని వెల్లడించారు. అభివృద్ధి పనులను పర్యవేక్షించేందుకు వెంటనే ఒక టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొన్ని కీలక సూచనలు చేశారు. "పూజారులు కోరినట్లుగా ఆలయ ప్రాంగణాన్ని విస్తరించాలి. అయితే, అమ్మవార్ల గద్దెలను రాతి రూపాలు మాత్రం యథాతథంగా, ఎలాంటి మార్పులు చేయకుండా ఉంచాలి," అని ఆయన స్పష్టం చేశారు. మేడారంలో నిర్మించే స్వాగత తోరణాలు, ఇతర కట్టడాలన్నీ గిరిజన సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండాలని, ఆలయ పరిసరాల్లో స్థానిక సంప్రదాయ వృక్షాలను నాటాలని సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, మిగతా 2లో..

> మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధి పనుల్లో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. జాతర అభివృద్ధి కోసం రూపొందించే మాస్టర్ ప్లాన్‌లో గిరిజన సంప్రదాయాలకు ఎలాంటి లోటు రాకుండా చూడాలి. ఇది గిరిజన భక్తుల భావోద్వేగాలకు గౌరవంగా నిలిచే నిర్ణయం. జాతర ప్రాంతంలో నిర్మించనున్న స్వాగత ద్వారాలు, కట్టడాలు, ఆలయ పరిసరాల అభివృద్ధి, అన్నీ గిరిజన సంస్కృతిని ప్రతిబింబించేలా ఉండాలి.
> - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




# దేశీయ వస్తువులే కొనండి

> "సోమవారం నుంచి జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభం కానుంది. జీఎస్టీ తగ్గింపు వల్ల పేదలు, మధ్యతరగతికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ మార్పులు రాష్ట్రాల అభివృద్ధికి దోహదం చేస్తాయి. ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుంది. ఆత్మనిర్భర్ భారత్‌కు మరింత ఊతమిస్తాయి. సరికొత్త చరిత్ర సృష్టించేందుకు ఇది దోహదం చేస్తాయి. దేశమంతా సంతోషపడే జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి వస్తున్నాయి. భారత వృద్ధిరేటుకు మరింత ఊతమిస్తాయి. గతంలో దేశంలో రకరకాల పన్నులతో ప్రజలు అయోమయానికి గురయ్యేవారు. అన్నిరకాల పన్నులను రద్దు చేసి 2017లో జీఎస్టీ తీసుకువచ్చాం. దేశంలోని అన్ని వర్గాలతోనూ చర్చించి ఈ సంస్కరణలు తెచ్చాం. ఇప్పటి నుంచి కేవలం రెండు శ్లాబులు మాత్రమే ఉంటాయి. తాజా మార్పులతో వస్తు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుంది. ప్రజల పొదుపు పెరుగుతుంది"
> - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

## జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభోత్సవంతో కొత్త చరిత్ర మొదలవుతుంది

- వన్ నేషన్- వన్ ట్యాక్స్‌ను సాకారం చేశాం
- జీఎస్టీ సంస్కరణలతో దేశాభివృద్ధి వేగవంతం
- పేద, మధ్య తరగతి ప్రజలకు ఇది ఎంతో మేలు
- జీఎస్టీ 2.0పై జాతినుద్దేశించి మోదీ ప్రసంగం



న్యూఢిల్లీ(జనంసాక్షి): సోమవారం నుంచి కొత్త జీఎస్టీ శ్లాబులు అమల్లోకి రానున్న విషయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజల ఆదా యం మిగులుతుందన్నారు ప్రధాని మోదీ. జీఎస్టీ 2.0పై ఆదివారం ప్రధాని మోదీ జాతినుద్దేశించి ప్రసంగించారు.మోదీ తన ప్రసంగంలో 'రేపటి నుంచి జీఎస్టీ సంస్కరణలు అమలవుతున్నాయి. జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఆదాయం మిగులుతుంది. జీఎస్టీ సంస్కరణలతో దేశంలో అందరికి మేలు జరుగుతోంది. జీఎస్టీ సంస్కరణలో భారత వృద్ధి రేటు మరింత పెరుగుతోంది. 2017లో జీఎస్టీ అధ్యాయం మొదలైంది. అంతకు ముందు ఎన్నోరకాల పన్నులు ఉండేవి.అంతకు ముందు ఎన్నోరకాల పన్నులు ఉండేవి. ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి వెళ్లాలన్నా పన్నులు కట్టాల్సివచ్చేది. మిగతా 2లో..

# పాలస్తీనాను దేశంగా గుర్తిస్తున్నాం

- ప్రకటించిన బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా
- అమెరికా, ఇజ్రాయెల్‌ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ ముందుకే..

**లండన్(జనంసాక్షి):**బ్రిటన్ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. అమెరికా, ఇజ్రాయెల్‌ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ.. పాలస్తీనాను అధికారికంగా దేశంగా గుర్తించింది. బ్రిటిష్ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ ఈ విషయాన్ని ప్రకటించారు. పాలస్తీనీయులు, ఇజ్రాయెల్ పౌరుల్లో శాంతిస్థాపన ఆశలను పునరుద్ధరించేందుకు, ద్విదేశ పరిష్కారం కోసం ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కెనడా, ఆస్ట్రేలియాలు సైతం ఈమేరకు ప్రకటన చేశాయి. మిగతా 9లో..





# ఆల్మట్టీ ఎత్తుపెంచనివ్వం

## ఢిల్లీలో మా వాదనలు వినిపిస్తాం • కృష్ణా జలాల పంపిణీలో న్యాయం జరిగే వరకు పోరాటం
## జవహర్ జాన్ పహడ్ ఎత్తిపోతల నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**పాలకవీడు(జనంసాక్షి):**ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచడాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని,ఈ విషయంలో తెలంగాణకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని రాష్ట్ర నీటి పా రుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన సూర్యాపేట జిల్లా,పాలకీడు మండలం,జాన్ పహడ్ గ్రామంలో కృష్ణా నది పై నిర్మిస్తున్న జవహర్ జాన్ పహడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ కృష్ణా నది జలాల పంపకంలో గత పాలకులు పదేళ్ల నిర్లక్ష్యం చేయటంతో కృష్ణా నదిలో 811,టియమ్ సిలలో, ఆంధ్ర కి 512 టియమ్ సి లు,తెలంగాణకి 299 టీఎంసీలకు వ్రాతపూర్వకంగా ఒప్పుకున్నారని, కానీ తాము అధికారంలోకి వచ్చాక నదీ పరివాహక ప్రాంతం,ఆయకట్టు,జనాభాను పరిగణనలోకి తీసుకొని నీటి కేటాయింపులు చేయాలని కోరడం జరిగిందని, మిగతా 2లో..

# మహిళలు సంపదతో ఆర్థికంగా ఎదగాలి

> తెలంగాణ రాష్ట్రమంతా సౌభాగ్యంగా ఉండాలి

## వరంగల్‌లో బతుకమ్మ వేడుకల ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి

**వరంగల్‌బ్యూరో(జనంసాక్షి):**అనేక రకాల పూలతో తొమ్మిది రోజులపాటు మహిళలు ఎంతో భక్తిశ్ర ద్ధలతో గౌరమ్మను పూజిస్తారని, వారి పూజలు ఫలప్ర దమై రాష్ట్రంతో పాటు రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం నాడు రాత్రి వరంగల్ లో తెలంగాణ సంగీత అకాడమీ ఆధ్వర్యంలో కాకతీయ నృత్య ప్రదర్శనతో పాటు, వేయి స్తంభాల గుడి వద్ద బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ పండుగ ప్రారంభం అయింది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అన్నారు. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో శ్రద్ధతో పూజలు నిర్వహిస్తారని గౌరమ్మను ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారు అన్నారు. ఈ బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల పలవంతం మిగతా 2లో..



# వన్‌టైమ్ ఫీజు మాత్రమే..




## వార్షిక రుసుము కాదు • హెచ్1బీ వీసా ఫీజు పెంపుపై అమెరికా క్లారిటీ

**వాషింగ్టన్(జనంసాక్షి):**అమెరికా అధ్యక్షుడు ట్రంప్, వాణిజ్యమంత్రి హొవార్డ్ లుట్నిక్ హెచ్1బీ వీసాపై చేసిన ప్రకటన తీవ్ర గందర గోళం సృష్టించింది. దీంతో శ్వేత సౌధం మళ్లీ పలుఅంశాలపై స్పష్టతనిచ్చి గం దరగోళం తొలగించే యత్నం చేసింది.ఈ క్రమంలో లక్ష డాలర్లు వన్‌టైమ్ ఫీజుగా తేలింది. అమెరికా కాలమానం ప్రకారం 21వ తేదీ మొదలయ్యాక అర్ధరాత్రి 12.01 నుంచి ఇది అమల్లోకి వచ్చిం ది. అంటే మన కాలమానం ప్రకారం సుమారు ఉదయం 9.31 గంటలకు అమల్లోకి వచ్చింది.ఈ నిబంధన సెప్టెంబర్ 21 కంటే ముందే దాఖలు చేసిన హెచ్1బీ వీసా పిటిషన్‌లకు వర్తించదని అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ వెల్లడించింది. హెచ్1బీ వీసా కేటాయించాలని కంపెనీలు అధికారికంగా చేసుకొనే దరఖాస్తును పిటిషన్‌గా వ్యవహరిస్తారు. ఇప్పటికే ఆమోదం లభించిన పిటిషన్లు కూడా దీని పరిధిలోకి రావని వెల్లడించింది.ఇక ఇప్పటికే హెచ్1బీ వీసా చెల్లుబాటులో ఉన్నవారు కూడా అమెరికాకు రాకపోకలు సాగించవచ్చని తెలిపింది. ఈ మేరకు అమెరికా అధికారి జోసఫ్ ఎడ్‌లో ఒక మెమోలో వెల్లడించారు. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు తమ నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత వీసాదారుల ప్రయాణ హక్కుల పై కొత్త నిబంధన ప్రభావం చూపదన్నారు.అమెరికా ప్రభుత్వం హెచ్1బీ వీసా ఫీజును భారీగా పెంచడంతో నెలకొన్న ఇబ్బందికర పరిస్థితుల మిగతా 2లో..



# బగ్రామ్ ఎయిర్‌బేస్ ఇవ్వకపోతే కఠిన చర్యలు

## అఫ్గానిస్థాన్‌కు ట్రంప్ హెచ్చరికలు

**వాషింగ్టన్(జనంసాక్షి):**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అఫ్గానిస్థాన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. బగ్రామ్ ఎయిర్‌బేస్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అనుకుంటున్నట్లు ఇటీవల ఆయన పేర్కొన్న సంగతి తెలిసిందే.ఈ క్రమంలో దాన్ని తిరిగి ఇవ్వకపోతే అఫ్గాన్‌పై కఠిన మిగతా 2లో..

# శత్రువులపై ప్రతీకారం తీర్చుకోవాలి

పామ్ బోండీకి ట్రంప్ సీక్రెట్ మెసేజ్! 2లో..

# తీరు మారని పాక్

## మళ్లీ దాయాది కవ్వింపులు • నియంత్రణ రేఖ వెంబడి కాల్పులు



**ఇస్లామాబాద్(జనంసాక్షి):**పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కశ్మీర్ అంశంపై మరోసారి విషం చిమ్మారు. ఈ సమస్యను పరిష్కరించకుండానే భారత్- పాక్‌ల మధ్య సాధారణ సంబంధాలు ఏర్పడతాయని ఎవరైనా విశ్వసిస్తున్నారంటే..వారు భ్రమలో జీవిస్తున్నట్లేనని వ్యాఖ్యానించారు. లండన్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ మేరకు అవాకులు చవాకులు పేలారు. ప్రాంతీయంగా శాంతిని నెలకొల్పేందుకు భారత్ ప్రయత్నాలు చేయాలని పేర్కొనడం గమనార్హం."భారత్- పాకిస్థాన్ పొరుగు దేశాలు. కలిసి ఉండటం నేర్చుకోవాలి. అయితే, కశ్మీర్ మిగతా 2లో..

# భారత్-పాక్‌లు కలిసిఉండాలి

- కానీ కశ్మీర్ సమస్యకు పరిష్కారం కానంతవరకు సంబంధాలు సాధారణ స్థితికి చేరుకోలేవు
- కశ్మీరీ ప్రజల త్యాగాలను వృథా కానివ్వం
- భారత్ సహకారం అందించే బదులు.. పోరాట ధోరణిని అవలంబిస్తోంది
- పహల్గాంపై దర్యాప్తుకు అంతర్జాతీయ కమిటీని ఏర్పాటు చేయాలని కోరాం
- పాక్ ప్రధాని షెహబాద్ షరీఫ్

2లో..

## గాజులరామారం ఆక్రమణల్లో

# పెద్దతలకాయలు



## కబ్జా చేసినవారిలో నేతలు, ఉన్నతాధికారులు: హైడ్రా కమిషనర్



హైదరాబాద్(జనంసాక్షి): గాజుల రామారంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు తొలగిస్తున్నామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసినవారిలో రాజకీయ నేతలు, ఉన్నతాధికారులు ఉన్నారని చెప్పారు.40 ఎకరాల్లో పేదలు నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. అధికారులతో స్థానిక నేతలు మిగతా 2,3,11లో..

## వన్‌టైమ్‌ ఫీజు మాత్రమే..

నేపథ్యంలో కేంద్రం స్పందించింది. భారత దౌత్య కార్యాలయం ప్రత్యేక హెల్ప్‌లైన్‌ నెంబర్‌ను ఏర్పాటు చేసింది. ఇందుకోసం +1-202-550-9931 నంబర్‌కు ఫోన్‌ లేదా వాట్సప్‌ చేయాలని సూచించింది. భారతీయులకు మాత్రమే అత్యవసర సాయం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపింది. హెచ్‌1బీ వీసాల్లో అత్యధికంగా 72శాతం వరకు భారతీయులకే కేటాయిస్తున్నారు.అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే వారికి ఇచ్చే హెచ్‌-1బీ వీసాల రుసుమును ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్‌ ట్రంప్‌ లక్ష డాలర్లకు పెంచడం ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. ట్రంప్‌ నిర్ణయం ఎంతో మంది ఉద్యోగార్థులపై ప్రభావం పడనుందని నిపుణులు భావిస్తున్నారు. మరోవైపు తక్షణం యూఎస్‌కు వచ్చేయాలంటూ అక్కడి టెక్‌ కంపెనీలు తమ ఉద్యోగులకు ఈ మెయిల్స్‌ పంపుతున్నాయి. ఈ గందరగోళం నేపథ్యంలో ట్రంప్‌ తీసుకొచ్చిన నిబంధనపై వైట్‌హౌస్‌ ప్రెస్‌ సెక్రటరీ కరోలిన్‌ లీవిట్‌ 'ఎక్స్‌' వేదికగా స్పష్టతనిచ్చారు.హెచ్‌-1బీ వీసాపై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని ఆమె స్పష్టం చేశారు. దరఖాస్తు చేసుకునే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్‌ ఫీజు మాత్రమేనని చెప్పారు. ఇప్పటికే ఈ వీసా కలిగి ఉండి అమెరికా బయట ఉన్న వారు భయపడాల్సిన అవసరం లేదని, వారిపై ఈ లక్ష డాలర్ల రుసుము విధించబోమని తెలిపారు. వారంతా ఎప్పటిలాగే అమెరికా నుంచి బయటకు వెళ్లి తిరిగి రావొచ్చని, కొత్త నిబంధన వారికి వర్తించదని వివరించారు. ఈ వన్‌టైమ్‌ లక్ష డాలర్ల రుసుము ఇకపై కొత్తగా హెచ్‌-1బీ వీసాకు దరఖాస్తు చేసుకునే వారికే మాత్రమే అమలు చేస్తామని, ప్రస్తుత వీసాదారులకు, రెన్యూవల్‌కు వర్తించదని చెప్పారు.

**హెచ్‌1బీ వీసాపై గందరగోళ ప్రకటనలు.. పండుగ, పెళ్లి ప్రయాణాలు రద్దు**

హెచ్‌1బీ వీసా రుసుము అంశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ ట్రంప్‌, వైట్‌ హౌస్‌ చేసిన పరస్పర విరుద్ధ ప్రకటనలు గందరగోళానికి గురి చేశాయి. ఈ విషయంలో సోషల్‌ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. హెచ్‌1బీ వీసా రుసుమును లక్షల డాలర్లకు పెంచుతున్నట్లు తొలుత డొనాల్డ్‌ ట్రంప్‌ (%ణశీఅaశ్రీం ుతీబఎజూ%) ప్రకటన చేశారు. దీంతో వీసా హోల్డర్లు, దరఖాస్తుదారుల భయాందోళనకు గురయ్యారు. ఈ క్రమంలో యూఎస్‌లో ఉన్న టెక్‌ కంపెనీలు.. తమ ఉద్యోగులు వెంటనే యూఎస్‌కు తిరిగి రావాలంటూ మెయిల్స్‌ పంపించాయి. ఇది అనేక మందిని కలవరపాటుకి గురిచేసింది. ఇప్పుడు దేశం విడిచి మళ్లీ యూఎస్‌లోకి అడుగు పెట్టలేమేమో అని కంగారుపడ్డారు. దీంతో తమ ప్రయాణాలను రద్దు చేసుకున్నారు. ట్రంప్‌ ప్రకటన చేసిన కాసేపటికి 'లక్ష డాలర్లు అనేది వన్‌ టైమ్‌ ఫీజు మాత్రమే' అని వైట్‌హౌస్‌ ప్రకటన చేసింది. ఈ క్రమంలోనే అనేక మంది తమ విమాన టికెట్లను రద్దు చేసుకోవాల్సి వచ్చింది. శాన్‌ఫ్రాన్సిస్కో ఎయిర్‌పోర్టు నుంచి భారత్‌కు వస్తోన్న ఓ విమానం టేకాఫ్‌కు కొద్దిసేపటి ముందు భారతీయ ప్రయాణికులు దిగిపోయారని సమాచారం. ఈ నేపథ్యంలో విమానం 3 గంటలు ఆలస్యంగా నడిచిందంటూ ఓ వ్యక్తి పెట్టిన పోస్టు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌ అవుతోంది. తన పెళ్లి కోసం చేయాల్సిన ప్రయాణాన్ని రద్దు చేసుకోవాల్సి వచ్చిందంటూ మరో వ్యక్తి పోస్టు పెట్టినట్లు అంతర్జాతీయ మీడియాలో వార్తలొస్తున్నాయి.

## శత్రువులపై ప్రతీకారం తీర్చుకోవాలి

**పామ్‌ బోండీకి ట్రంప్‌ సీక్రెట్‌ మెసేజ్‌!**

**వాషింగ్టన్‌(జనంసాక్షి):**తన రాజకీయ శత్రువులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలంటూ అటార్నీ జనరల్‌ పామ్‌ బోండీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ ట్రంప్‌ సూచించారు. ఈ మేరకు ఓ పోస్టు పెట్టారు. అయితే ఈ పోస్టుపై సామాజిక మాధ్యమాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. బోండీకి ట్రంప్‌ వ్యక్తిగతంగా మెసేజ్‌ పెట్టబోయి.. బహిరంగంగా పోస్టు పెట్టారంటూ నెటిజన్లు పేర్కొంటున్నారు. అసలేం జరిగిందంటే.. తన రాజకీయ శత్రువులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందంటూ పామ్‌ బోండీతో ట్రంప్‌ పేర్కొన్నారు. 'మనం ఇక ఆలస్యం చేయలేము. ఇది మన కీర్తి, విశ్వసనీయతను చంపేస్తుంది. వారు నన్ను రెండుసార్లు అభిశంసించారు. అభియోగాలు మోపారు. న్యాయం జరగాల్సిన సమయం వచ్చింది' అని రాసుకొచ్చారు. మాజీ ఎఫ్‌బీఐ డైరెక్టర్‌ జేమ్స్‌ కోమీ, కాలిఫోర్నియా డెమోక్రటిక్‌ సెనెటర్‌ ఆడమ్‌ షిఫ్‌, న్యూయార్క్‌ అటార్నీ జనరల్‌ లెటిటియా జేమ్స్‌ను ఉద్దేశిస్తూ ఆయన ఈ పోస్టు పెట్టారు. కొంతకాలం నుంచి వీరితో ట్రంప్‌కు వైరం నడుస్తోంది. ఈ క్రమంలో వారిపై చర్యలను తీసుకోవాలనే ఉద్దేశంతో ఆయన ఈ పోస్టు పెట్టినట్లుగా ఉంది. ట్రంప్‌ పోస్టు సోషల్‌ మీడియాలో వైరల్‌ అవుతోంది. బోండీకి వ్యక్తిగతంగా మెసేజ్‌ పెట్టబోయి.. ఆయన ఆన్‌లైన్‌లో పెట్టి ఉంటారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయితే, దీని గురించి అమెరికా అధికారులు స్పందించలేదు. మరోవైపు బోండీని ప్రశంసిస్తూ ట్రంప్‌ మరో పోస్టు పెట్టారు. యూఎస్‌ అటార్నీ జనరల్‌గా ఆమె అద్భుతంగా పనిచేస్తోందన్నారు. కానీ, తన విధానాలను ముందుకు తీసుకెళ్లేందుకు వర్జీనియాలోని లిండ్సే హాలిగాన్‌ వంటి ప్రాసిక్యూటర్‌ అవసరమని అభిప్రాయపడ్డారు. ఆమెను యూఎస్‌ అటార్నీగా నామినేట్‌ చేస్తానని ప్రకటించారు. లిండ్సే అందరికీ సమాన న్యాయం చేస్తారని వ్యాఖ్యానించారు.

# మేడారంకు మహర్దశ

పొంగులేటి శ్రీనివాస్‌ రెడ్డి, సీతక్క, ప్రభుత్వ సలహాదారు వి. వెంకట నరేందర్‌ రెడ్డి, ఎంపీ పోరిక బలరామ్‌ నాయక్‌, పలువురు అధికారులు పాల్గొన్నారు. 2026 నాటికి జాతరను ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందేలా, భక్తులకు ఆధునిక సదుపాయాలతో నిర్మించడమే లక్ష్యంగా ఈ అభివృద్ధి ప్రణాళికలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

**సంప్రదాయాలకు కేంద్రస్థానం కలిగిన మాస్టర్‌ ప్లాన్‌**

"జాతర అభివృద్ధికి రూపొందించే మాస్టర్‌ ప్లాన్‌లో గిరిజన సాంప్రదాయాలకు ఏ విధంగానూ హాని కలగకూడదు," అని స్పష్టం చేశారు. ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో ఆచారాలు, విశ్వాసాలు, సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మంత్రులు, అధికారులు, గిరిజన నాయకులతో కలిసి డిజైన్‌లను ఖరారు చేయనున్నట్లు ప్రకటించారు. ఆలయ విస్తరణ, కానీ గద్దెలకు ఎలాంటి ముట్టడి ఉండకూడదు. పూజారుల కోరిక మేరకు ఆలయ ప్రాంగణ విస్తరణకు సీఎం గ్రీన్‌ సిగ్నల్‌ ఇచ్చారు. ఆలయ ప్రాంతంలో స్థానిక వృక్షాల నాటకం వంటి చర్యలు సాంప్రదాయ పరిరక్షణకు తోడ్పడతాయని ఆయన తెలిపారు. అభివృద్ధి పనులను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ఒక టెక్నికల్‌ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కమిటీ, అభివృద్ధి పనుల ప్రణాళికల అమలుపై సమగ్ర పర్యవేక్షణ చేపడుతుంది.

# ఆల్మట్టీ ఎత్తుపెంచనివ్వం

దీని ప్రకారం తెలంగాణకు 70 శాతం జలాలు కేటాయించాలని పోరాడుతున్నామని,ఇప్పటికే ఒకసారి ట్రిబ్యునల్‌ ముందు వాదనలు వినిపించామని,తిరిగి సోమవారం రాత్రి మరోసారి ఢిల్లీ వెళ్లి తెలంగాణకు న్యాయం జరిగేలా వాదనలు వినిపిస్తామని మంత్రి తెలిపారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్ట్‌ ను నిర్మించేందుకు దృఢ సంకల్పం తో ఉన్నామని,త్వరలో కార్యాచరణ మొదలు పెడతామని,గత పాలకులు లక్ష కోట్లతో కాళేశ్వరం పేరుతో 3 బ్యారేజ్‌ లు నిర్మిస్తే మూడేళ్లకే కూలిపోయాయని,ఎన్‌ డిఎస్‌ ఏ నివేదిక ప్రకారం బ్యారేజ్‌ పునరుద్ధరణ పనులు చేసేందుకు ముందుకు వెళ్తామని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాంతం నుండి 6 సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా, 7 సంవత్సరాలు పార్టీ అధ్యక్షుడిగా ఉన్నానని ,ఈ ప్రాంత ప్రజలు చూయించే ప్రేమానురాగాలకు కృతజ్ఞతగా ఉంటానని, బడుగు, బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ,మహిళల జీవితాలను మెరుగుపరిచేందుకు 24 గంటలు కృషి చేస్తున్నానని చెప్పారు.తను ఎక్కడ ఉన్నా కోదాడ, హుజూర్‌ నగర్‌ నియోజకవర్గాల్లో అభివృద్ధిపై ప్రతిరోజు ఒక గంట సమీక్ష నిర్వహించే దినచర్య ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. జవహర్‌ జాన్‌ పహాడ్‌ లిఫ్ట్‌ ఇరిగేషన్‌ పనులు యుద్ధ ప్రాతిపదికన వేగవంతంగా,నాణ్యత పాటిస్తూ పూర్తి చేయాలని మంత్రి కాంట్రాక్టర్‌ ను ఆదేశించారు. ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు జాన్‌ పహాడ్‌ లిఫ్ట్‌ ఇరిగేషన్‌ స్కీం ను 302 కోట్ల రూపాయలతో నిర్మించటం జరుగుతున్నదని, దీని ద్వారా అలింగాపురం,రాఘవపురం, బొత్తలపాలెం,కోమటికుంట,మీగడం పాడు తండా,చెరువుతండా,హనుమయ్యగూడెం, పాలకీడు,సజ్జాపురం, నాగిరెడ్డి గూడెం



గ్రామాలలోని 10,000 ఎకరాలకి సాగునీరు ,అలాగే జాన్‌ పహాడ్‌ చెరువుకి నీరు అందించటం జరుగుతుందని,లిఫ్ట్‌ ఇరిగేషన్‌ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణలో రైతులకు న్యాయం జరిగేలా పూర్తి చేయాలని ఆర్డీఓ ను ఆదేశించారు.డిసెంబర్‌ చివరి నాటికి జవహర్‌ జాన్‌ పహాడ్‌ లిఫ్ట్‌ ఇరిగేషన్‌ పూర్తి చేసే పదివేల ఎకరాలకు పుష్కలంగా సాగునీరు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మంత్రి కాంట్రాక్టర్‌ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్‌ ఈ యన్‌ సి రమేష్‌ బాబు, జిల్లా ఎస్పీ నరసింహ, ఆర్డీవో శ్రీనివాసులు,ఇరిగేషన్‌ ఎస్‌ ఈ నాగ భూషణం,డీఈ సత్యనారాయణ, హరి కిషోర్‌,ఏఈ సతీష్‌,కాంట్రాక్టర్‌ శ్రీనివాస్‌, మండల కాంగ్రెస్‌ నాయకులు మోతిలాల్‌, గోపాల్‌ నాయక్‌, సుబ్బారావు, జీతేందర్‌ రెడ్డి. పాల్గొన్నారు.

## వాహనాలపై రిఫ్లెక్టివ్‌ టేపులు, రియర్‌ మార్కింగ్‌ ప్లేట్లు తప్పనిసరి

**రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వ కీలక నిర్ణయం**

**హైదరాబాద్‌(జనంసాక్షి):**రోడ్లపై ఆగి ఉన్న, నెమ్మదిగా వెళ్తున్న వాహనాలను గుర్తించలేక వెనక నుంచి ఢీకొట్టి ప్రమాదాల బారిన పడి పలువురు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. రాత్రి వేళల్లో వాహనాల సమీపానికొచ్చే వరకు కంటికి కనిపించకపోవడంతోనే చోదకులు ఢీకొడుతున్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. త్రిచక్ర వాహనాలు, బస్సులు, ట్రక్కులు, ఆటోలు, గూడ్స్‌ సహా అన్ని రకాల వాహనాలపై రిఫ్లెక్టివ్‌ టేపులు, రియర్‌ మార్కింగ్‌ ప్లేట్లు తప్పనిసరిగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది.పక్కాగా అమలు : ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను రవాణా శాఖ అధికారులు పక్కాగా అమలు చేస్తున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రవాణా కార్యాలయానికి వచ్చే వాహనాలను నిశితంగా పరిశీలించి, రిఫ్లెక్టివ్‌ టేపులు ఉంటేనే ఫిట్‌నెస్‌ సర్టిఫికెట్లు, రెన్యూవల్‌, రిజిస్ట్రేషన్‌ ప్రక్రియ పూర్తి చేస్తున్నారు. నకిలీ, నాణ్యత లేని రిఫ్లెక్టివ్‌ టేపులను అరికట్టి ఏఐఎస్‌ 057, 089, 090 వంటి అంతర్జాతీయ ప్రమాణాలు కలిగినవి నాణ్యమైనవే అతికించాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

కొన్ని ఘటనలు :

ఈ నెల 2న నాగర్‌కర్నూల్‌ జిల్లా కొల్లాపూర్‌ మండలం అంకిరావుపల్లి రోడ్డుపై ఆగి ఉన్న బస్సును ఓ ద్విచక్ర వాహనదారుడు వెనుక నుంచి ఢీకొట్టి తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చేరాడు.గత నెల 15న మహబూబ్‌నగర్‌ జిల్లా జడ్చర్ల మండలం మాచారం వద్ద 44వ నేషనల్‌ హైవేపై ప్రైవేటు బస్సు ముందున్న లారీని ఢీకొట్టింది. ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. అంతేకాకుండా 14 మంది తీవ్రంగా గాయపడ్డారు.నాగర్‌కర్నూల్‌ జిల్లా ఊర్కొండ మండలం రేవల్లి శివారులో 167 జాతీయ రహదారిపై ఆగిన లారీని ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. గత నెల 26న అచ్చంపేటలో నిలిపి ఉన్న లారీని ఓ ఆటో వెనుక నుంచి వేగంగా ఢీకొట్టడంతో నలుగురు గాయపడి ఆసుపత్రిలో చేరారు.

పండుగ దృష్ట్యా జాగ్రత్తలు అవసరం : ప్రస్తుతం బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో వాహనదారులు జాగ్రత్తగా నడపాలని పోలీసులు సూచిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంటుందని హెచ్చరిస్తున్నారు. రవాణా శాఖ నియమ నిబంధనలు పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలని చెబుతున్నారు.

## బగ్రామ్‌ ఎయిర్‌బేస్‌ ఇవ్వకపోతే కఠిన చర్యలు

**అఫ్గానిస్థాన్‌కు ట్రంప్‌ హెచ్చరికలు**

చర్యలు తీసుకుంటానని బెదిరింపులకు పాల్పడ్డారు.ఈ మేరకు ట్రూత్‌ సోషల్‌లో ఆయన పోస్టు పెట్టారు. అఫ్గానిస్థాన్‌ లోని బగ్రామ్‌ ఎయిర్‌బేస్‌ను నిర్మించిన వారికి అంటే.. అమెరికాకు తిరిగి ఇచ్చేయాలని ట్రంప్‌ డిమాండ్‌ చేశారు. అలా చేయకపోతే.. తాను తీసుకునే నిర్ణయం చాలా కఠినంగా ఉంటుందని హెచ్చరించారు. ఇదే విషయంపై ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బగ్రామ్‌ ఎయిర్‌బేస్‌ను తిరిగి స్వాధీనం చేసుకునే అంశంపై అఫ్గాన్‌తో చర్చలు జరుపుతున్నామన్నారు. దాన్ని తిరిగి తీసుకుంటామని వారు అలా చేయకపోతే తాను ఏం చేస్తానో ఎవరూ ఊహించలేరని వ్యాఖ్యానించారు. ఎయిర్‌బేస్‌ను స్వాధీనం చేసుకునేందుకు అమెరికా దళాలను అక్కడికి పంపుతారా అని ఈ సందర్భంగా ఓ విలేకరి ప్రశ్నించగా.. బదులిచ్చేందుకు ట్రంప్‌ నిరాకరించారు. చైనా అణు క్షిపణులు తయారు చేసే ప్రదేశానికి సమీపంలో ఉన్న అత్యంత వ్యూహాత్మకమైన బగ్రామ్‌ ఎయిర్‌బేస్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అనుకుంటున్నట్లు ఇటీవల ట్రంప్‌ ప్రకటించారు. చైనా అణ్వాయుధ ఉత్పత్తి కేంద్రాలకు ఇది అతి దగ్గరగా ఉంటుందని, కేవలం గంట వ్యవధిలో వెళ్లొచ్చని వ్యాఖ్యానించారు. ట్రంప్‌ నిర్ణయంపై బీజింగ్‌ స్పందిస్తూ.. అఫ్గాన్‌ భవిష్యత్తు అక్కడి ప్రజల చేతుల్లోనే ఉందని అభిప్రాయపడింది. ప్రాంతీయ ఉద్రిక్తతలను పెంచడం వల్ల మద్దతు లభించదని ఆ దేశ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి లిన్‌ జియాన్‌ పేర్కొన్నారు. యూఎస్‌ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు అఫ్గాన్‌ అధికారులు ఇప్పటికే పేర్కొన్నారు.



## మహిళలు సంపదతో ఆర్థికంగా ఎదగాలి

కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో మహిళలంతా ఆర్థికంగా ఎదగడంతో పాటు శక్తివంతులుగా ఎదగాలని అన్నారు. అంతకుముందు కాకతీయ నృత్య నాటకోత్సవం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పై రూపొందించిన నృత్య నాటకాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు. కాగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఊరూరా బతుకమ్మ వేడుకలు మొదలయ్యాయి. అన్ని వాడల్లో బతుకమ్మలు పేర్చి ఆడపడుచులు బతుకమ్మ పాటలతో బతుకమ్మ ఆడారు. మొదటి రోజైన ఎంగిలి పూల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు.

# దేశీయ వస్తువులే కొనండి

గతంలో బెంగళూరులో వస్తువులు హైదరాబాద్‌కు వచ్చి అమ్ముకోవాలంటే ఎంతో కష్టంగా ఉండేది. గతంలో టోల్‌,ట్యాక్స్‌లతో కంపెనీలు ఇబ్బంది పడేవి. ఆ ప్రభావం వినియోగదారులపై పడేది. 2024లో గెలిచిన తర్వాత జీఎస్టీలపై ప్రాధాన్యం ఇచ్చాం. జీఎస్టీ సంస్కరణలతో అన్నీ వర్గాలతో మాట్లాడాం. వన్‌ నేషన్‌ - వన్‌ ట్యాక్స్‌ కలలను సాకారం చేశాం. జీఎస్టీ సంస్కరణలతో దేశం మరింత బలపడుతుంది. రూ.12లక్షల వరకు ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇచ్చాం.ఈ చర్యలతో మధ్య తరగతి జీవితాల్లో ఎంతో మార్పు వచ్చింది. అన్నీ రంగాల్లో సంస్కరణలు వస్తుంటాయి. కొత్త జీఎస్టీతో వస్తువుల ధరలు మరింత తగ్గుతాయి. కొన్నింటిపై పూర్తి మినహాయింపు ఉంటుంది. కొత్తజీఎస్టీతో పేద మధ్య తరగతి ప్రజలకు డబుల్‌ బోనంజా. నాగరిక దేవోభవన అనే నినాదంతో ముందుకు వెళ్తున్నా. ఆత్మ నిర్భర్‌ భారత్‌ దిశగా అడుగులు వేస్తున్నాం. టీవీ,ఫ్రిజ్‌,ఇంటి నిర్మాణంపై ఖర్చు తగ్గుతుంద'ని తెలిపారు.

**జీఎస్టీ సంస్కరణలతో దేశాభివృద్ధి వేగవంతం**

"నాగరిక్‌ దేవోభవ..నినాదంతో ముందుకెళ్తున్నాం. రోజువారీ జీవితంలో మనం అనేక విదేశీ వస్తువులు వాడుతున్నాం. వీటి వాడకం తగ్గించాలి. భారత్‌లో తయారైన వస్తువులే మనం వాడాలి. దేశ ప్రజలంతా స్వదేశీ మంత్రం పాటించాల్సిన అవసరం ఉంది. ప్రతి పౌరుడు స్వదేశీ ప్రతిజ్ఞ తీసుకోవాలి" అని దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. సెప్టెంబర్‌ 22 నుంచి జీఎస్టీలో మార్పులు అమల్లోకి రానున్న నేపథ్యంలో జాతినుద్దేశించి ప్రసంగించిన ఆయన.. దేవీ నవరాత్రుల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం నుంచి జీఎస్టీ ఉత్సవ్‌ ప్రారంభం కాబోతోందని, కొత్త చరిత్ర మొదలవ్వబోతోందని పేర్కొన్నారు. తదుపరి తరం జీఎస్టీసంస్కరణలు అమల్లోకి వస్తున్నాయని, ఇవి అన్ని రంగాలకు ఎంతో ప్రయోజనకరమన్నారు. "రేపటి (సోమవారం) నుంచి జీఎస్టీ ఉత్సవ్‌ ప్రారంభం కానుంది. జీఎస్టీ తగ్గింపు వల్ల పేదలు, మధ్యతరగతికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ మార్పులు రాష్ట్రాల అభివృద్ధికి దోహదం చేస్తాయి. ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుంది. ఆత్మనిర్భర్‌ భారత్‌కు మరింత ఊతమిస్తాయి. సరికొత్త చరిత్ర సృష్టించేందుకు దోహదం చేస్తాయి" "గతంలో అనేక పన్నులతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. 2017లో తీసుకొచ్చిన జీఎస్టీ ద్వారా కొత్త అధ్యాయం మొదలైంది. దేశంలోని అన్ని వర్గాలతోనూ చర్చించి ఈ సంస్కరణలు తెచ్చాం. రేపటి నుంచి కేవలం రెండు శ్లాబులు మాత్రమే ఉంటాయి. తాజా మార్పులతో వస్తు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుంది. ప్రజల పొదుపు పెరుగుతుంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**డబుల్‌ బొనాంజా..**

"పేదలు, మధ్యతరగతి ప్రజలు ఉపయోగించే అనేక వస్తువులపై సున్నా జీఎస్టీ ఉంటుంది. ఇది వారికి డబుల్‌ బొనాంజా. ఇప్పటికే రూ.12లక్షల వరకు ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇచ్చాం. జీఎస్టీ సవరణలతో ఇప్పటివరకు 12శాతం పరిధిలో ఉన్న 99శాతం వస్తువులు 5శాతం పరిధిలోకి వచ్చాయి. రేపటి నుంచి నిత్యావసర వస్తువుల ధరలు తగ్గనున్నాయి. ఆరోగ్య బీమా, ఔషధాల ధరలు తగ్గుతాయి. హోటల్స్‌ సేవలపై పన్నులు తగ్గించాం. జీఎస్టీతో వన్‌ నేషన్‌-వన్‌ ట్యాక్స్‌ స్వప్నం సాకారమైంది" అని ప్రధాని తన ప్రసంగంలో వివరించారు.

## గాజులరామారం ఆక్రమణల్లో పెద్దతలకాయలు

కుమ్మక్కై పేదలకు స్థలాలు విక్రయించారని పేర్కొన్నారు. 6 నెలల్లో ఐదుసార్లు స్థానికులతో హైడ్రా, రెవెన్యూ అధికారులు మాట్లాడారన్నారు. కబ్జాలను తొలగించి ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకుంటున్నట్లు వివరించారు. "పేదలు నివసిస్తున్న ప్రాంతాలను హైడ్రా తొలగించట్లేదు. వాణిజ్య షెడ్లు, కాంపౌండ్‌ గోడలు, గదులు నిర్మించిన వాటిని తొలగిస్తాం. కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని వెనక్కి తీసుకుని కంచె ఏర్పాటు చేస్తాం. రూ.13 వేల కోట్ల విలువైన 275 ఎకరాలను హైడ్రా భూమిని స్వాధీనం చేసుకుంటాం" అని రంగనాథ్‌ తెలిపారు. 100 ఎకరాలకుపైగా కబ్జా.. నగరంలోని గాజుల రామారంలో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. ఇక్కడ 100 ఎకరాలకుపైగా ప్రభుత్వ స్థలాన్ని కబ్జాదారులు ఆక్రమించారు. 60 నుంచి 70 గజాల్లో ఇళ్లను నిర్మించి రూ.10 లక్షల చొప్పున విక్రయిస్తున్నారు.దీనిపై ఫిర్యాదు అందడంతో హైడ్రా రంగంలోకి దిగింది. ఆక్రమణదారుల చేతుల్లో రూ.4,500 కోట్ల విలువైన ప్రభుత్వ భూములు ఉన్నట్లు గుర్తించింది. సర్వే నంబర్‌ 397లో నిర్మించిన అక్రమ ఇళ్లను కూల్చివేసింది. మరోవైపు కూల్చివేతలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. తామంతా డబ్బులకు ఇళ్లను కొనుక్కున్నామని.. వాటిని అమ్మిన వాళ్లపై చర్యలు తీసుకోవాలంటూ చిన్న పిల్లలతో కలిసి జేసీబీ వాహనాలకు అడ్డుగా నిల్చొని నిరసన తెలిపారు. ఇక్కడ మొత్తం 300 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా.. 100 ఎకరాలు కబ్జాకు గురైంది. అక్రమ కట్టడాల కూల్చివేత అనంతరం రూ.15 వేల కోట్ల విలువైన 300 ఎకరాల భూమికి హైడ్రా కంచె వేయనుంది.హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌కు 10 కి.మీ. దూరంలో ఉన్న గాజులరామారంలోని వందల ఎకరాల ప్రభుత్వ భూముల్లో పక్కా నిర్మాణాలు వెలిశాయి. స్టేట్‌ ఫైనాన్స్‌ కార్పొరేషన్‌, టీజీఐఐసీ, హెచ్‌ఎండీఏ, హౌసింగ్‌బోర్డు విభాగాలకు దశాబ్దాల క్రితం అప్పటి ప్రభుత్వాలు భూములిచ్చాయి. ఆయా విభాగాలు



తమ కార్యకలాపాలు ప్రారంభించకపోవడంతో కొందరు అక్రమార్కుల గద్దలు, నాలుగేళ్లుగా పథకం ప్రకారం భూములను కబ్జా చేస్తున్నారు.గాజులరామారంలోని ప్రభుత్వ స్థలాలను అక్కడున్న కొందరు చోటామోటా నేతలు క్రమంగా సొంతం చేసుకుంటున్నారు. మూడున్నరేళ్లలో ఏకంగా 103 ఎకరాల భూములు ఆక్రమించేశారు. ఈ ప్రాంతంలో ఎకరా మార్కెట్‌ విలువ రూ.40-50 కోట్ల వరకు ఉంటుంది. ఆ లెక్కన రూ.4500 కోట్ల విలువైన భూములు అన్యాక్రాంతమయ్యాయి. కుత్బుల్లాపూర్‌, గాజులరామారం, చింతల్‌ పరిసర ప్రాంతాల్లో పనులు చేసుకుంటున్న వారికి సింగిల్‌ బెడ్‌రూమ్‌ ఇళ్లు నిర్మించి అమ్మేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు పర్యవేక్షించాల్సిన రెవెన్యూ, విద్యుత్‌ అధికారుల్లో కొందరు వీరికి సహకరిస్తుండడంతో కరెంటు మీటర్లొస్తున్నాయి. నల్లా కనెక్షన్లూ ఇస్తున్నారు. దీంతో కొందరు అప్పులు చేసి మరీ సొంత ఇళ్లు కొంటున్నారు. వీటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్న కబ్జాదారులు బహుళ అంతస్తుల భవనాలు కట్టుకుని, ఖరీదైన కార్లలో తిరుగుతున్నారు.

## భారత్‌-పాక్‌లు కలిసిఉండాలి

### తీరు మారని పాక్‌

**- మళ్లీ దయాది కవ్వింపులు..**

**- నియంత్రణ రేఖ వెంబడి కాల్పులు**



సమస్యకు పరిష్కారం లభించనంత వరకు సంబంధాలు సాధారణ స్థితికి చేరుకోలేవు. కశ్మీరీ ప్రజల త్యాగాలను వృథా కానివ్వం. భారత సహకారం అందించే బదులు.. పోరాట ధోరణిని అవలంబిస్తోంది. పహల్గాం ఘటనపై దర్యాప్తు చేయడానికి ఒక అంతర్జాతీయ కమిటీని ఏర్పాటు చేయాలని కోరాం. శాంతియుతంగా జీవించాలా? లేదా పోరాటం కొనసాగించాలా అనేది మన చేతుల్లోనే ఉంది" అని షరీఫ్‌ నొరుపారేసుకున్నారు. "భారత్‌తో నాలుగు యుద్ధాలు చేశాం. దీనికి బిలియన్ల డాలర్లు ఖర్చయ్యాయి. ఈ నిధులను పాక్‌ ప్రజల అభివృద్ధికి ఉపయోగించాల్సింది" అని వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్‌- హమాస్‌ యుద్ధాన్ని ప్రస్తావిస్తూ.. గాజాలో 65 వేల మందికిపైగా ప్రజలు ప్రాణాల్ని కోల్పోయారన్నారు. ఇజ్రాయెల్‌ దురాగతాలకు పాల్పడుతోందని విమర్శించారు. ఇదిలా ఉండగా.. ఉగ్రవాదంపై చర్యలు తీసుకునేవరకు పాకిస్థాన్‌తో చర్చల ప్రసక్తే లేదని భారత్‌ పలు సందర్భాల్లో స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

**శ్రీనగర్‌(జనంసాక్షి):**ఆపరేషన్‌ సిందూర్‌ తర్వాత నియంత్రణ రేఖ వద్ద పాకిస్థాన్‌ మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడింది. కుప్వారాలోని నౌగామ్‌ సెక్టార్‌ వద్ద భారత్‌- పాక్‌ బలగాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి.శనివారం సాయంత్రం ఎల్‌వోసీ వెంబడి పాక్‌ బలగాలు నాలుగు రౌండ్ల కాల్పులు జరిపాయని అధికార వర్గాలు తెలిపాయి. వీటిని భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టినట్టు వెల్లడించాయి. దాదాపు గంటపాటు సాగిన ఈ కాల్పుల్లో ఎవరికీ గాయాలు కాలేదని పేర్కొన్నాయి. తాజా ఘటనకు సంబంధించి భారత సైన్యం ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.



## 'ఎల్లంపల్లి'కి పోటెత్తిన వరద

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం శ్రీపాద ఎల్లంపల్లి జలాశయం వద్ద వరద ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. భారీ వర్షాల నేపథ్యంలో శ్రీరామ్‌ సాగర్‌ నుంచి 1.5 లక్షల క్యూసెక్కులు, నది పరివాహక ప్రాంతాల నుంచి 1,41,020 క్యూసెక్కుల వరద నీరు జలాశయంలోకి వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నీటిమట్టం పెరగడంతో అధికారులు 35 గేట్లను పైకి ఎత్తి 3,91,353 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 20.175 టీఎంసీలు. కాగా ప్రస్తుతం నీటి నిల్వ సామర్థ్యం 18.36 టీఎంసీలుగా, పూర్తి స్థాయి నీటిమట్టం 148 మీటర్లు కాగా.. ప్రస్తుతం 147.35 మీటర్లుగా నమోదైంది. జలాశయ సమీప ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.



# తప్పుడు ప్రచారం చేస్తే తాట తీస్తాం

- టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి

హైదరాబాద్ (జనంసాక్షి) : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ఎలాంటి సర్వేలు నిర్వహించలేదని, జూబ్లీ హిల్స్ తో సహా పలు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ సర్వేలు చేయించిందని, పార్టీ పరిస్థితి బాగా లేదని సర్వేలో తేలిందని, సెఫలజిస్టులుగా చెప్పుకునే కొంత మంది కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు కాంగ్రెస్ కార్యకర్తలు గుర్తించారని టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి తెలిపారు. తనతో కాంగ్రెస్ పార్టీ నిత్యం సర్వేలు చేపిస్తోందని సైదులు అనే ఒక వ్యక్తి మీడియాలో చెప్పుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ అధికారికంగా సెఫాలజిస్ట్‌లుగా ఎవరినీ నియమించలేదని తెలిపారు. సర్వేలు చేయడం కోసం ఏఐసీసీలో గానీ పీసీసీలోగానీ ఎలాంటి వ్యవస్థ ఉండదని, తమ కార్యకర్తలే మా స్ట్రాటజిస్టులని తెలిపారు. సైదులు అనే వ్యక్తికి కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని, అతనికి పార్టీలో ఎలాంటి పదవి లేదని, కనీసం ఆయనకి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం కూడా లేదని తెలిపారు. ఆయన సొంతగా సర్వేలు చేస్తున్నానని కాంగ్రెస్ నాయకులకు దగ్గరయ్యే ప్రయత్నం గతంలో చేశాడని, ఆయా సందర్భాల్లో దిగిన ఫోటోలను ఇప్పుడు ఆ సందర్భంగా వాడుతూ తప్పుడు ప్రచారం చేసుకుంటున్నాడని తెలిపారు. బీఆర్ఎస్ నేతల నుండి డబ్బులు తీసుకొని కాంగ్రెస్ కు వ్యతిరేక ప్రచారం చేస్తున్న వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు , మీడియా మిత్రులకు విజ్ఞప్తి చేశారు.

# గాజులరామారంలో 'హైడ్రా' ఆపరేషన్

- 15 వేల కోట్ల విలువైన భూమికి కంచె వేసే పనిలో హైడ్రా
- కబ్జాల చెర నుంచి 300 ఎకరాలకు పైగా భూమికి విముక్తి
- కబ్జాలు నిర్ధారించుకుని ఆదివారం ఉదయం నుంచి తొలగింపు పనులు
- నివాసాల జోలికి వెళ్లకుండా ఆక్రమణల తొలగింపు



హైదరాబాద్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) : బడా బాబుల కబ్జాలపై హైడ్రా ఆదివారం ఉక్కుపాదం మోపింది. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారంలో పెద్ద మొత్తంలో ప్రభుత్వ భూమిని కాపాడింది. సర్వే నంబరు 307తో పాటు పలు సర్వే నంబర్లలో ఉన్న 317 ఎకరాలకు పైగా ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాల చెర నుంచి విముక్తి కల్పించింది. ప్రభుత్వ భూమిలో వెలిసిన వెంచర్లను, లే ఔట్లను తొలగించింది. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ప్రభుత్వం ఇచ్చిన భూమిలో తిష్ట వేసిన కబ్జాదారుల భరతం పట్టింది. ఇదే సర్వే నంబరు చుట్టూ కబ్జాలు జరగగా.. ప్రగతినగర్ వైపు ఏకంగా లేఔట్‌లు, వెంచర్లు వేశారు. 12 ఎకరాలలో వెలిసిన వెంచర్‌తో పాటు.. 20 ఎకరాల మేర ఉన్న లే ఔట్‌ను తొలగించింది. అందులో తాత్కాలికంగా బడాబాబులు వేసిన షెడ్డులను, ప్రహరీలను కూల్చివేసింది. ఆక్రమణలను తొలగించిన తర్వాత చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తోంది.

**పేదల పేరిట కబ్జాలు మరోవైపు..**

ప్రగతినగర్‌వైపు బడాబాబులు ఏకంగా వెంచర్లు, లే ఔట్లు వేస్తే.. గాజులరామారం సర్వే నంబర్లు 329/1, 342 లో ఉన్న ప్రభుత్వ భూమిని 60 గజాలు, 120 గజాల ప్లాట్లచొప్పున పేదలే లక్ష్యంగా పెట్టుకుని అమ్మేసుకున్న రౌడీషీటర్లు, స్థానిక చోటమోటా నాయకులు, గుండాగిరి, దాదాగిరితో బతుకుతున్న మరికొందరికి కూడా హైడ్రా చెక్ పెట్టింది. జగద్గిరిగుట్ట పోలీసు స్టేషన్‌లో రౌడీషీట్ ఉన్న షేక్ అబిద్ ఏకంగా లక్ష్మి మురళి హుస్సేన్ పేరుమీద ప్లాట్ల విక్రయాలు జరిపారు. బోడాసు శ్రీనివాస్(డాన్ సీను), ఏసుబాబు, సయ్యద్ గౌస్ బాబు, మనీష్, దేవా ఇలా ఎవరికి వారు ఆక్రమించేసి ప్లాట్లుగా అమ్మేసుకున్న వారికి హైడ్రా ఆదివారం చెక్ పెట్టింది. స్థానిక రెవెన్యూ అధికారులు కూడా వీరికి సహకరించినట్టు సమాచారం. దీనిపై పూర్తి స్థాయిలో హైడ్రా విచారణ చేపట్టింది. 60, 120 గజాల చొప్పున ప్రహరీ నిర్మించి.. అందులో ఒక గదిని కట్టి.. కిరాయి లేకుండా ఒక కుటుంబానికి అద్దెకు ఇవ్వడం.. కొనుగోలుదారుడు దొరికిన తర్వాత ఆ ప్లాట్‌ను అమ్మేయడం.. తర్వాత మరో ప్లాట్ ఇలా సాగిపోయిన కబ్జాలకు హైడ్రా చెక్‌పెట్టి... ఆక్రమణల దందాకు బ్రేకులు వేసింది. ఇప్పటికే నివాసం ఉంటున్న వారి ఇళ్ల జోలికి హైడ్రా వెళ్లలేదని మరోసారి స్పష్టంచేసింది.

**పూర్తి స్థాయిలో పరిశీలించాకే చర్యలు..**

గాజుల రామారంలోని సర్వేనంబరు 307 తో పాటు.. ఆ పక్కనే ఉన్న సర్వే నంబర్లలో 444 ఎకరాలకు పైగా ప్రభుత్వభూమి ఉంది. ఇందులో సర్వే నంబరు 307లోనే 317 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు అప్పటి ప్రభుత్వం ఈ భూమిని అప్పగించింది. ఆ తర్వాత రాష్ట్రం విడిపోవడం.. ఫైనాన్స్ కార్పొరేషన్‌కు చెందిన ఆస్తుల పంపకాల్లో జరిగిన జాప్యాన్ని ఆసరాగా తీసుకుని ఎవరికి వారు ఆక్రమణలకు పాల్పడ్డారు. ఈ విషయమై హైడ్రాకు స్థానికుల నుంచి పెద్ద మొత్తంలో ప్రజావాణిలో ఫిర్యాదులందాయి. ఆ ఫిర్యాదుల మేరకు సర్వే నంబర్ల వారీ.. విచారణను హైడ్రా చేపట్టింది. రెవెన్యూ అధికారులు, జీహెచ్ ఎంసీ, ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులతో 5 - 6 సార్లు సమావేశం ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో విచారణ జరిపింది. 6 నెలలకు పైగా పూర్తి స్థాయిలో విచారించి చర్యలు తీసుకుంది.

# నేడు కాదు.. రేపు హైడ్రా ప్రజావాణి

- 22వ తేదీకి బదులు 23న హైడ్రా ప్రజావాణి

హైదరాబాద్, సెప్టెంబరు 21 (జనంసాక్షి) : హైడ్రా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ఈ సారికి మాత్రమే మంగళవారానికి వాయిదా వేసింది. ఈ నెల 22వ తేదీన ఉండాల్సిన ప్రజావాణిని 23వ తేదీ మంగళవారం నాడు నిర్వహిస్తున్నట్టు ప్రకటించింది. ఈ మార్పును గమనించి.. మంగళవారం నిర్వహించే ప్రజావాణికి వచ్చి ఫిర్యాదు చేయాలని హైడ్రా కోరింది. నాలాలు, చెరువులు, రహదారులు, పార్కులు, ప్రభుత్వ భూములు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కబ్జా అయితే.. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారంతో రావాలని విజ్ఞప్తి చేసింది. ఈ మార్పు కేవలం ఈ వారానికే పరిమితమని పేర్కొంది. తర్వాత నుంచి ప్రతి సోమవారం మాత్రమే ప్రజావాణి ఉంటుందని హైడ్రా స్పష్టం చేసింది.

# జీఎస్టీ సంస్కరణల వల్ల జరిగిన నష్టమేంది?

- దమ్ముంటే మీడియా ముందు చెప్పండి
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్



కరీంనగర్ (జనంసాక్షి) : జీఎస్టీ సంస్కరణలవల్ల ప్రజలకు జరిగిన నష్టమేమిటో చెప్పకుండా ఇడ్లీ, దోశ, వడ అంటూ పనికిమాలిన మాటలు మాట్లాడటం సరికాదంటూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దక్షిణాది వ్యక్తేనని, నిజంగా జీఎస్టీ సంస్కరణలవల్ల ఏదైనా సమస్య ఉంటే ఆమె దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా బండి సంజయ్ కరీంనగర్ లో జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావుసహా స్థానిక బీజేపీ నేతలతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన త్యాగాలను, నిజాయితీని నేటి తరానికే కాదు, భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని, అందుకే కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి, వర్ధంతిని ఊరూవాడా అధికారికంగా జరుపుకునేలా కార్యక్రమాలు నిర్వహించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని, తద్వారా కొండా లక్ష్మణ్ బాపూజీ కలలు కన్న తెలంగాణ గ్రామ స్వరాజ్యాన్ని సాధించుకుందామన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సౌత్ వ్యక్తి. ఏమైనా ఇబ్బందులుంటే ఆమెతో మాట్లాడి సమస్య ఉంటే పరిష్కరించుకోవచ్చని, లేకుంటే నష్టం జరిగితే మీడియా ద్వారా ప్రజలకు చెప్పవచ్చు. అట్లాకాకుండా ఇడ్లీ దోశ వడ అంటూ అడ్డగోలుగా మాట్లాడితే ఎట్లా? అట్లొండోళ్లకు ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు.

# ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్‌పై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



హైదరాబాద్ (జనంసాక్షి) : రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) అలైన్‌మెంట్ మార్పు, తదితర సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. రైతులతో మాట్లాడకుండా, గ్రామ సభలు నిర్వహించకుండా, భూమి సేకరణలో స్పష్టతనివ్వకుండా బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రయత్నం చేస్తే రైతుల నుండి తీవ్రమైన ప్రతిఘటన వస్తుందని, అలాంటి పరిస్థితి రాకుండా రాష్ట్ర ప్రభుత్వం తన స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. మొత్తం 8 జిల్లాలు, 33 మండలాలు, 163 గ్రామాల పరిధిలో ఈ రోడ్డుకు 100 మీటర్ల వెడల్పుతో నిర్మించాలని హెచ్ఎండిఏ నోటిఫికేషన్‌ను ఇచ్చిందని, దీనికోసం భూములు తీసుకుంటామని ప్రకటించారని, అట్లాగే రైల్వే ట్రాక్ కొరకు మరొక 40 అడుగులవెడల్పుతో రోడ్డును పెంచుతామని ప్రభుత్వం చెబుతున్నదని, ఇంతకు ముందు మొదటి అలైన్‌మెంట్ తయారు చేశారని గుర్తు చేశారు. తర్వాత దాన్ని మార్చి రెండోసారి అలైన్‌మెంట్ చేశారని, ఇప్పుడు మూడో అలైన్‌మెంట్‌ను తయారుచేసి విడుదల చేశారని, ఇందులో రాజకీయ అండదండలు, డబ్బు, పలుకుబడి వున్న వారి భూముల్లోకి రోడ్డు మార్గం లేకుండా ఎకరం, రెండెకరాలు, మూడెకరాలున్న చిన్న సన్నకారు రైతులకు సంబంధించిన భూములున్న ప్రాంతాన్నే రింగ్ రోడ్డుకోసం తీసుకుంటున్నట్లుగా పెద్దఎత్తున ఆరోపణలొస్తున్నాయని, ఈ భూములను నమ్ముకునే బతుకుతున్నామని, మరో అవకాశం లేదని, భూములు ఇవ్వడానికి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రింగ్‌రోడ్డు అల్కైన్‌మెంటును ఎందుకు మార్చుతున్నదో స్పష్టత నివ్వాలని, కేవలం కొద్దిమంది పెద్దల ప్రయోజనాల కోసం సామాన్యమైన చిన్నరైతుల జీవితాలను దెబ్బతీసేటువంటి వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఆర్ఆర్ఆర్ భూబాధితుల సమస్యలపై సెప్టెంబర్ 23న హైదరాబాద్‌లో ఆయా జిల్లాల, మండలాల బాధ్యులతో సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు.

# బాలికపై సామూహిక లైంగికదాడి

**నలుగురు అరెస్ట్**

రాంచీ (జనంసాక్షి) : నలుగురు వ్యక్తులు బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధిత యువతి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. జార?ండ్‌లోని గొడ్డా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 17 ఏళ్ల బాలిక బోరిజోర్‌లోని బంధువుల ఇంటికి చేరుకున్నది. శుక్రవారం స్థానిక సంతకు ఆమె వెళ్లింది. ఈ సందర్భంగా ఆ యువతికి ఒక వ్యక్తి పరిచయమయ్యాడు.

కాగా, బాలికను మభ్యపెట్టిన ఆ వ్యక్తి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ అతడి ముగ్గురు స్నేహితులు కలిశారు. నలుగురు కలిసి ఆ యువతిపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధిత బాలిక ఈ విషయాన్ని తన కుటుంబానికి చెప్పింది. దీంతో వారి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులైన నలుగురు వ్యక్తులను గుర్తించి వారిని అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు.

# దత్తత తీసుకున్న దేశీ కుక్కపిల్లలను కుటుంబ సభ్యుల్లా ఆదరించాలి

- జీహెచ్ఎంసీ చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ వకీల్
- మేళాలో 16 కుక్క పిల్లల దత్తత




హైదరాబాద్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) : దేశీ కుక్కపిల్లలను దత్తత తీసుకున్నవారు వాటిని కుటుంబ సభ్యుల్లా ఆదరించాలని జీహెచ్ఎంసీ చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ వకీల్ పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం కేబీఆర్ పార్కులో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ఇండీ పప్పీ దత్తత మేళా'లో 27 కుక్క పిల్లలను ప్రదర్శనకు ఉంచగా, జీహెచ్ఎంసీ చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ వకీల్ దత్తతకు ముందుకు వచ్చిన 16 మందికి కుక్క పిల్లలను అందించారు. ఆరోగ్యంగా ఉన్న అందమైన దేశీ కుక్కపిల్లలను ఈ మేళాలో ప్రదర్శించారు. కుక్కలంటే ఇష్టపడే ప్రజలు ఈ మేళాకు హాజరై ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ వకీల్ మాట్లాడుతూ దేశీ కుక్కపిల్లలను దత్తత తీసుకున్నవారు వాటిపై చూపుతున్న ప్రేమాభిమానాలు ప్రశంసనీయమని కమిషనర్ అన్నారు. కుటుంబ బంధాలను మరింత బలపరచే ఈ ప్రయత్నాన్ని అందరూ ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చక్రపాణి రెడ్డి, ఖైరతాబాద్ వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వివేకానంద్ , వెటర్నరీ అధికారులు డాక్టర్ ప్రసన్న, భీక్యా, సంజయ్ రెడ్డిలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అసాధారణ రుసుం విధించడం అభ్యంతరకరం

- నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి



హైదరాబాద్ (జనంసాక్షి) : అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హెచ్1 బీ వీసాపై అసాధారణమైన రుసుం విధించడం చాలా అభ్యంతరకరమని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి పేర్కొన్నారు. ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఇది భారతీయ ఆర్థిక వ్యవస్థపై మరణ దెబ్బ అని పేర్కొన్నారు. యూఎస్‌కు వెళ్ళడానికి ప్రయత్నిస్తున్న భారతీయ నిరుద్యోగ యువతకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఇప్పటికే యూఎస్ఏలో పనిచేస్తున్న భారతీయులకు అన్యాయం జరుగుతుందని తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ట్రంప్‌కు తగిన సమాధానం ఇవ్వాలని, హెచ్1బీ వీసా పైన విధించిన రుసుంను ఆపాలని, పార్లమెంటులో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని తెలిపారు.

# రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్




వరంగల్ (జనంసాక్షి) : రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతున్నదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ అన్నారు. వరంగల్ నగరంలోని పల్లం కన్వెన్షన్ హాల్‌లో చివరి రోజు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులలో సంఘ నిర్మాణంపై తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ మాట్లాడారు. అనంతరం సాగర్ మాట్లాడుతూ.. వానాకాలం సీజన్ లో రైతులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు పూర్తిగా వెనకబడ్డారని అన్నారు. రైతులు ప్రవేటులో అధిక వడ్డీకి అప్పులు చేసి పంటలు సాగు చేయాల్సి వస్తుందని అన్నారు. వానాకాలం సీజన్లో బ్యాంకుల ద్వారా రూ. 54,480 కోట్ల పంట రుణాలు పంపిణీ చేస్తామని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ ప్రకటించిందని, కానీ రూ. 44,438 కోట్లు రుణాలను మాత్రమే రైతులకు అందజేశారని అన్నారు. రుణమాఫీ పథకం వర్తించిన రైతులకు మాత్రమే పంట రుణాలు అందజేసి, రుణమాఫీ పొందని రైతులకు మంజూరు చేయలేదని అన్నారు. రిజర్వుబ్యాంకు ఆదేశాల ప్రకారం మార్చి 31 నాటికి బ్యాంకుల్లో ఉన్న డిపాజిట్లలో 18 శాతం పంట రుణాలు ఇవ్వాల్సి వుండగా 10 శాతం మాత్రమే ఇస్తున్నారు. రుణ ప్రణాళికను ప్రకటించి బ్యాంకులు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 2లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు చేయకపోవడం వలన రైతాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆగస్టు 25, 28 తేదీలలో కురిసిన భారీ వర్షాలు, వరదలతో 2.50 లక్షల ఎకరాల్లో పంట నష్టాలను ప్రభుత్వం అంచనా వేసి పరిహారం చెల్లించకపోవడం విడ్డూరమని అన్నారు. చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవర్గంలోని దసలి రైతులపై ఫారెస్ట్ శాఖ దౌర్జన్యాలు ఆపాలని కోరారు. ధరణిలోని లోపాలను ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్నప్పటికీ పరిష్కారం కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, కాలయాపనను నివారించి భూభారతి చట్టంలో సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. రాజ్యాంగం రాష్ట్రాల హక్కుగా ఇచ్చిన సహకార రంగాన్ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకుంటున్నదని అన్నారు. ఎఫ్ పి ఓ ల ద్వారా మొత్తం రైతాంగాన్ని కంపెనీలకు, బడా వ్యాపారులకు అప్పగించే విధంగా సహకార విధానాన్ని రూపొందించారని అన్నారు. సహకార రంగాన్ని కాపాడుకొని రైతుల ప్రయోజనాలు కాపాడుకునే విధంగా అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలు కేంద్ర ప్రభుత్వ విధానాల వలన భవిష్యత్తులో ఉండవని, వ్యాపారులకే రైతులు పత్తిని అమ్మాలని, కనీస మద్దతు ధర కంటే వ్యాపారులు తక్కువ ధర చెల్లిస్తే ఆ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పూడ్చడానికి ఎంఎస్పీలో గరిష్టంగా 15 శాతాన్ని కేంద్రం చెల్లిస్తుందని, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోలు నుండి తప్పుకుంటుందని అన్నారు. పత్తి ధరల వ్యత్యాస చెల్లింపుల పథకం (పీడీపీఎస్) రైతులకు నష్టదాయకమని అన్నారు. పత్తి దిగుమతులపై 11 శాతం సుంకాలను రద్దు చేయాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశీయ మార్కెట్లో పత్తి ధర పతనం అవుతుందని అన్నారు. రైతులు మరిన్ని కష్టాలు, అప్పుల పాలవుతారని తెలిపారు. సి2ం50 శాతం కన్నా రూ. 2,365 తక్కువగా కనీస మద్దతు ధర రూ. 7,710 ఉందని అన్నారు. రైతుల ఆత్మహత్యల్లో పత్తి రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. రైతులు పండించిన పత్తి గిట్టుబాటు ధర లేక అప్పుల పాలు అవుతున్నారని అన్నారు. ఆత్మహత్యలు చేసుకోవడం నిత్యం చూస్తున్నామని అన్నారు. దిగుమతి సుంకం ఎత్తివేస్తూ కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం ప్రమాదకరమని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శులు మూడ్ శోభన్, అన్నవరపు సత్యనారాయణ, మాటూరి బాల్‌రాజ్ గౌడ్, రాపర్తి సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదినేని రమేష్, బుర్రి శ్రీరాములు, వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పుచ్చకాయల కృష్ణారెడ్డి, ఈసంపల్లి బాబు, రాష్ట్ర కమిటి సభ్యులు కోరబోయిన కుమార స్వామి, ఎం చుక్కయ్య, భూక్యా చందు నాయక్, వెంకట్ రెడ్డి, గునిగంటి రాజన్న, వెంకట్ మావో, బోడెంకి చందు, బూరుగు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలకు దసరా సెలవులు పెంచాలి

- తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ ఆధ్యాపక సంఘం అధ్యక్షులు సయ్యద్ జబి

హైదరాబాద్ (జనంసాక్షి) : జూనియర్ కళాశాలలకు దసరా సెలవులు పెంచాలని తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ ఆధ్యాపక సంఘం అధ్యక్షులు సయ్యద్ జబి తెలిపారు. ఈనెల 22 నుండి అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాల లకు దసరా సెలవులు ఇచ్చారని, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలకు 25వ తేది నుండి సెలవులు ఇచ్చారని, మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాలయాలకు సైతం 22వ తేది నుండే దసరా సెలవులున్నాయని, కేవలం జూనియర్ కళాశాలలకు అందరికన్నా చివరగా 28వ తేది నుండి సెలవులు ఉండడంతో విద్యార్థులు, వారి కుటుంబాలు నిరాశలో ఉన్నారని, పండగ అందరికీ సమానమే అయినప్పటికీ ఇలా వేరు వేరుగా సెలవుల తేదీలు ఉండడంతో అయోమయం నెలకొందని తెలిపారు. అందులో ఇంటర్ విద్యలో ఉన్న జూనియర్ కాలేజ్ లలో చదివే విద్యార్థులు ప్రభుత్వ ప్రయివేట్ కలిపి మొత్తంగా దాదాపు 8 నుండి 10 లక్షల వరకు ఉండవచ్చు, వీరందరి కుటుంబాలు సెలవుల కోసం ఎదురు చూస్తున్నాయని, సూదుర ప్రాంతాలలో చదివే విద్యార్థులు, హాస్టల్ లలో ఉండే విద్యార్థుల ప్రయాణం పండగ చివర్లో రద్దీ సమయంలో కష్టతరంగా మారుతుందని, తెలంగాణలో దసరా పెద్ద పండగ అని, ముఖ్యంగా మహిళలు 10 రోజుల ముందే బతుకమ్మ పండగను ప్రారంభిస్తారని, దూర ప్రాంతాలకు వెళ్ళి పండగ చేసుకొనే వారు కూడా ఉంటారని, సెలవులను ఈనెల 25వ తేది నుండే ఉండేలా చూడాలని విద్యార్థులు, వారి కుటుంబాలు, అధ్యాపకులు మరియు వివిధ సంఘాలు కోరుతున్న విషయాన్నీ ముఖ్యమంత్రి దృష్టికి, అలాగే ఇంటర్ విద్య కమిషనర్ దృష్టికి ఈమెయిల్ ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలంగాణ మైనారిటీ అధ్యాపక సంఘ రాష్ట్ర అధ్యక్షులు సంఘ నాయకులు సయ్యద్ జబి తెలిపారు. వెంటనే ఈనెల 25 నుండి జూనియర్ కళాశాలలకు సెలవులు ప్రకటించాలని కోరారు.

# ఫోర్త్ సిటీలో ఉప్పల్ తరహా స్టేడియం ఏర్పాటుకు కృషి

- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్




ఉప్పల్ (జనంసాక్షి) : ఫోర్త్ సిటీలో ఉప్పల్ తరహా స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తామని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఉప్పల్ స్టేడియంలో నిర్వహించిన రాజీవ్ గాంధీ డిసెబిలిటీ టి20 ఛాంపియన్షిప్ 2025 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేష్ కుమార్ గౌడ్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ క్రీడలపై ఎంతో ప్రేమ కలిగిన నాయకుడని స్మరించుకున్నారు. ఫోర్త్ సిటీలో కూడా ఉప్పల్ తరహా అంతర్జాతీయ స్థాయి స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి ంవంత్ రెడ్డి క్రీడలపై అపారమైన మక్కువ కలిగిన నాయకుడని, ఆయన నాయకత్వంలో ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తోందని చెప్పారు. వచ్చే ఒలింపిక్స్ నాటికి తెలంగాణను క్రీడా హబ్గా తీర్చిదిద్దే దిశగా చర్యలు జరుగుతున్నాయని అన్నారు. తాను క్రికెట్ అభిమానినని, గతంలో నిజామాబాద్ క్రికెట్ బ్లూ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన అనుభవం ఉందని గుర్తుచేసుకున్నారు. పిల్లలు క్రీడలపై దృష్టి సారించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలంటూ పిలుపునిచ్చారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
22 సెప్టెంబర్ 2025

# ప్రజాస్వామ్య-పౌరహక్కులను హరించే (ఊపా) చట్టం

ఫిబ్రవరి 2020లో ఢిల్లీ అల్లర్ల కేసులో ఉమర్ ఖాలిద్, గుల్ఫిషా ఫాతిమా, శర్జీల్ ఇమామ్ వంటి పలువురిని (ఊపా) చట్టం కింద పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పటికి వారు చేసిన నేరం ఏమిటో, పోలీసులు పెట్టిన ఆ అభియోగం నిజమా?కాదా!? అనే విచారణ జరగానే లేదు. గత ఐదేళ్లకు పైగా విచారణ జరగకుండానే, న్యాయస్థానం తీర్పు ద్వారా "శిక్ష " విధించకుండానే " జైల్‌లో నిర్బంధంలో ఉన్నారు. అయినప్పటికీ వారిపై విచారణ ఒక్క అడుగు కూడా ముందుకి పడటం లేదు. వివిధ కారణాలతో కేసులు వాయిదాలు పడుతున్నాయి. వారికి బేయిల్ కోసం న్యాయ స్థానం లో విజ్ఞప్తి చేసినా,వారికి బేయిల్ దొరకటం లేదు. అనేక సార్లు యాంత్రికంగా వారి బేయిల్ పిటీషన్లు తిరస్కరించబడు తున్నాయి.

ప్రభుత్వం చెప్పిన కథనాలను యధాతథంగా స్వీకరించే కోర్టులు, విచారణ ప్రారంభం కాకముందే జైలు "శిక్ష"లా మారిన నిర్బంధం. ఇది కేవలం వ్యక్తిగత విషాదం మాత్రమే కాదు. ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలకే, రాజ్యాంగం ప్రసాదించిన పౌర హక్కులకు, మానవ హక్కుల కే పరీక్షా సమయం. న్యాయవ్యవస్థ రాజ్యాంగ స్వేచ్ఛలకు కాపలాదారిగా నిలవాలా, లేక కేంద్ర ప్రభుత్వ కార్యనిర్వాహణా అధికారానికి తలొగ్గాలా అన్న ప్రశ్నే...శేష ప్రశ్నలుగా చరిత్ర లో మిగిలి పోయాయి. "ఆలస్యమైన "న్యాయం" అనేది ... "న్యాయం" కాదన్న" సత్యం ఇక్కడ మళ్లీ మళ్లీ ఢంకా మోగిస్తోంది. "జాతీయ భద్రత" పేరుతో వ్యక్తి స్వేచ్ఛను కరిగించడం ఎంత సులభమో ఈ కేసులు రుజువు చేస్తున్నాయి.

ఈ చీకటి పరిస్థితికి కేంద్ర పార్లమెంట్ రూపొందించిన (అన్ లా ఫుల్ ఎక్టివిటీస్ ప్రివెన్ష్ ఆక్ట్ ) ఊపా. దీనికి విస్తారమైన నిర్వచనాలు, కఠినమైన బెయిల్ నిబంధనలు ఉన్నాయి . రాజ్యాంగపు "నేరం నిరూపించేవరకు నిర్దోషి" అనే సూత్రాన్ని ఈ (ఊపా చట్టం ) తలకిందులు చేసింది. సెక్షన్ 43డీ(5) ప్రకారం ఆరోపణలు నిజం కావని నిరూపించాల్సింది అభియోగం మోపిన పక్షం బాధ్యత వహించదు. ఆరోపణలకు గురైన నిందితుడే... "నేను ఏ నేరం చేయలేదు. నేను ఆ చట్ట పరిధిలోకి రాను" అని తనకుతానే నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఇది నిర్బంధం లో ఉండగా సాధ్యం కాదు. ఫలితంగా అంతవరకు బెయిల్ రావడం దాదాపు అసాధ్యం అవుతుంది. కనుక నిర్బంధం నిరవధికంగా కొనసాగుతుంది.



కోర్టుల్లో UAPA (ఊపా) చట్టం కింద జరిగే బెయిల్ విచారణలకు రక్షణ చర్యలు కావాలి గాని, చిన్న ట్రయల్స్‌లా అవి మారిపోయాయి. వాట్సాప్ చాట్స్, రాజకీయ ప్రసంగాలు, ప్రభుత్వం పై విమర్శలు, అధికారంలో ఉన్న నేతలపై విమర్శలు వీటన్నింటి ఆధారంగా నిర్ధారణ లేకుండానే న్యాయస్థానాలు ప్రభుత్వం చెప్పిన కథనాలను యధాతథంగా అంగీకరిస్తున్నాయి. దాంతో ప్రభుత్వం తో "విభేదమే" "నేరం" గా ముద్రవేయబడుతోంది.

ఇలాంటి చట్టాలు, సాధారణ పాలనా సాధనాలు కావు. అవి అసాధారణ ముప్పులను ఎదుర్కొనేందుకు మాత్రమే ఉద్దేశించబడ్డాయి. కానీ వాటిని రాజకీయ కార్యకర్తలు, విద్యార్థులు, పాత్రికేయులపై ఇలా ఎవరిపై నైనా కానీ, ప్రయోగించ వచ్చు. అది చట్టంపై విశ్వసనీయతను, గౌరవాన్ని పాడు చేస్తుంది. అంతకన్నా ప్రమాదకరంగా, పౌరులు న్యాయవ్యవస్థపై ఉన్న నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉంది. ఒకసారి "ఫెయిర్ ట్రయల్" సూత్రం దెబ్బతింటే దాని పునరుద్ధరణ అసాధ్యం అవుతుంది.

సుప్రీంకోర్టు యూనియన్ ఆఫ్ ఇండియా vs కే.ఏ. నజీబ్ (2021) కేసులో, వేగవంతమైన విచారణ హక్కు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో భాగమని, విచారణకు ముందే దీర్ఘకాల నిర్బంధం ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తుందని స్పష్టంచేసింది. అయినప్పటికీ ఢిల్లీ హైకోర్టు ఇటీవల ఈ తీర్పును పక్కన పెట్టి బెయిల్ తిరస్కరించింది. తమపై ఆరోపణలు నిరూపించకుండానే, కోర్టుల వాయిదాలా వల్ల, ప్రభుత్వం పట్టుదల కారణంగా నిందితులు జైల్లోనే ఏళ్ళ తరబడి కూర్చుంటున్నారు. ఇది "శిక్ష " లేకుండా శిక్షించే విధానం. ప్రజాస్వామ్యం "రూల్ ఆఫ్ లా"పై గర్వపడితే, ఇలాంటి పరిణామం ప్రమాదకరమైన దిగజారుడు తనానికి. కోర్టులు ప్రభుత్వ అధికారానికి అడ్డుకట్ట వేయాలి. కానీ జాతీయ భద్రత పేరుతో కోర్టులు కూడా ప్రభుత్వం ముందు తల వంచితే, వ్యక్తిగత స్వేచ్ఛల సమతుల్యత గాలిలో కలిసిపోతుంది. ఈ కేసు కేవలం కొద్దిమంది వ్యక్కుల "బెయిల్" హకతకుల గురించి మాత్రమే కాదు. అసలు "న్యాయం" అంటే ఏమిటి ? అన్న ప్రశ్న గురించీ. ప్రభుత్వానికి అసౌకర్యంగా ఉన్న వారిని విచారణ లేకుండా జైలులో ఉంచితే, ప్రజాస్వామ్యంలో విభేదించే స్వరం ఎవరికైనా మిగులుతుందా? ప్రతి తిరస్కరించబడిన బెయిల్ పిటిషన్, ప్రతి నిరర్థకంగా గడిచిన సంవత్సరం... ఇవి నిందితుల వ్యక్తిగత దురదృష్టమే కాదు, మన అందరి స్వేచ్ఛ కరిగిపోతున్న సంకేతాలు కూడా.

**పౌరులకు ఇది ప్రభుత్వం తరపున స్పష్టమైన హెచ్చరిక:**

అధికారాన్ని ప్రశ్నిస్తే, అది "అనధికార కార్యకలాపం"గా పరిగణించబడవచ్చు. దాని మూల్యం నిరవధిక జైలుశిక్ష. "ప్రజాస్వామ్యం బలం మాటలలో కాదు," "సంస్థల స్థైర్యంలో" ఉంటుంది. ఇప్పుడు పరీక్ష న్యాయవ్యవస్థ ముందు ఉంది. అది స్వేచ్ఛకు కవచమవుతుందా, లేక శక్తివంతమైన కార్యనిర్వాహక అధికారానికి తలొగ్గుతుందా? అన్నదే ప్రశ్న. "న్యాయం" అంతులేని వాయిదా కాదు. స్వేచ్ఛ ప్రభుత్వ సౌకర్యంపై ఆధారపడదు. ప్రభుత్వం తన బాధ్యతలను తప్పించు కోవాలని చూసే చోట న్యాయస్థానాలు తమ న్యాయ సమీక్షా అధికార పరిధిలో వెలుగు ప్రసరించడం. (ఊపా) కేసులు కేవలం బెయిల్ సమస్య కాదు. ఇవి మన రాజ్యాంగం తన పౌరులకు ఇచ్చిన న్యాయం, స్వేచ్ఛ, గౌరవం నిలుస్తాయా!? లేదా !? అన్నదే ప్రశ్న. ఆ ప్రశ్నలను మనలో ఎవ్వరూ నిర్లక్ష్యం చేయలేం.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

# స్ఫూర్తినిచ్చే పండుగ బతుకమ్మ!



బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధన, స్త్రీశక్తిని, భూమిని, నీటిని గౌరవించే ఒక సాంస్కృతిక సంబరం. మహిళలు వివిధ రకాల పువ్వులను పేర్చి బతుకమ్మను (గౌరీ దేవి రూపాన్ని) తయారు చేసి, తొమ్మిది రోజుల పాటు పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ, నైవేద్యాలు సమర్పిస్తూ, చివరి రోజున పువ్వుల బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేస్తారు. తెలంగాణకే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ. ఇది పూల పండుగ. అడవిలో సహజ సిద్ధంగా లభించే పూలను తీసుకొచ్చి అందంగా పేర్చిన బతుకమ్మలను మధ్యలో పెట్టి వాటి చుట్టూ మహిళలు పాటలు పాడుతూ లయబద్ధంగా కాళ్లు కదుపుతారు. దసరా నవరాత్రుల వేళ తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూవులతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడుతారు. పండుగలు అంటే నలుగురు కలిసి చేసుకునేవి,నాలుగు కొత్త విషయాలు తెలుసుకునేవి నాలుగు సంతోషకరమైన సందర్భాలను హృదయ పేటికలో నిలుపుకునేవి. బతుకమ్మ పండుగ జీవ వైవిధ్యం ప్రస్ఫుటించేది. ఎన్నో విశిష్టతలను తనలో దాచుకున్న బతుకమ్మ ఆడపడుచుల మనోభావాలను పూల అందాలలా,పూల కింద ముళ్ళలా ఎన్నో అంశాలను వెలికితీస్తుంది, బోధిస్తుంది. బతుకమ్మ పండుగలో కళాత్మకత,శ్రమ సౌందర్యం,ఆధ్యాత్మికం అనే మూడు విషయాలు ఉంటాయి. పూలతో చేసే అలంకరణ నైపుణ్యం కళాత్మక దృష్టితో చూస్తే ఒకవిధంగా ను శ్రమ దృష్టితో చూస్తే ఒక విధంగానూ ఆధ్యాత్మిక దృష్టితో చూస్తే మరో విధంగాను కనిపిస్తుంది బతుకమ్మ. ఆడబిడ్డలందరూ అత్తవారింటి నుంచి పుట్టింటికి చేరి తీరొక్క పూలను సేకరించి ఆనందంగా అంగరంగ వైభవంగా బతుకమ్మ పండగను జరుపుకుంటారు. ప్రతి ఏడాది ఈ బతుకమ్మ పండుగ మహాలయ అమావాస్య రోజు నుంచి ప్రారంభమై 9 రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. ఈ క్రమంలో ఈ ఏడాది కూడా సెప్టెంబర్ 21 నుంచి 30వ తేదీ వరకు జరపుకోనున్నారు. ఈ 9 రోజులు ఆడపడుచులు రోజూ ఓ రూపంలో బతుకమ్మను ఆరాధిస్తారు. తొలి రోజు మహాలయ అమావాస్య రోజు నుంచి మొదలవుతుంది. తెలంగాణలో దీనినే పెత్రామస అని కూడా అంటారు. ఈరోజున బతుకమ్మను పేర్చడానికి వినియోగించే పూలను ముందు రోజే తెంపుకొచ్చి వాడిపోకుండా నీళ్లలో వేసి మరుసటి రోజు బతుకమ్మగా పేరుస్తారు. అందుకే ఎంగిలిపువ్వు అంటారని చెబుతారు. అలాగే.. భక్తులు మొదటి రోజు తమ పూర్వీకులకు అన్నదానం చేసి ఆ తర్వాత బతుకమ్మను పేరుస్తారు కాబట్టి ఎంగిలి పువ్వుల బతుకమ్మ అని అంటారని కూడా కొందరు చెబుతారు. ఆరోజున వాయనంగా తమలపాకులు, తులసి ఆకులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఈ ఎంగిలి పూల బతుకమ్మ రోజు బియ్యంతో కలిపి నువ్వులు, బియ్యం పిండి నైవేద్యంగా బతుకమ్మకు నివేదిస్తారు. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి రోజు ఈ అటుకుల బతుకమ్మ వేడుక జరుగుతుంది. తో రెండు ఎత్తుల్లో బతుకమ్మను పేరుస్తారు. ఈ అటుకుల బతుకమ్మ పండుగ శిఖరంపైన గౌరమ్మను ఉంచి ఉదయం పూజలు చేసి సాయంత్రం గుడి దగ్గర లేదా 4 రోడ్ల కూడలిలో ఆడవారందరూ కలిసి ఆడుకొని చెరువులో వేసి వస్తారు. ఈ ముద్దపప్పు బతుకమ్మ రోజున ముద్దపప్పు, పాలు, బెల్లంతో కలిపి బతుకమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు. 4వ రోజు బతుకమ్మను పేరుస్తారు. ఈరోజు తంగేడు పూలు, గునుగు పూలతో నాలుగంతరాలుగా బతుకమ్మను పేర్చి శిఖరంపైన గౌరమ్మను పెడతారు. ఈరోజున నాన బెట్టిన బియ్యం, పాలు, బెల్లం కలిపి బతుకమ్మకు నైవేద్యంగా నివేదిస్తారు. 5వ రోజు అట్ల బతుకమ్మను చేస్తారు. తంగేడు పూలు, గునుగు పూలు, చామంతి పూలు, మందార పూలు, గుమ్మడి పూలను అయిదంతరాలుగా పేర్చి ఈ బతుకమ్మను తయారు చేస్తారు. ఈ బతుకమ్మకు గోధుమ అట్లు లేదా బియ్యం పిండెతో చేసిన దోశలు నైవేద్యంగా సమర్పిస్తారు. ఆరో రోజైన ఆశ్వయుజ పంచమి నాడు బతుకమ్మను అలిగిన బతుకమ్మగా ఆరాధిస్తారు. 7వ రోజున వేపకాయల బతుకమ్మను పేరుస్తారు. ఈ బతుకమ్మను తంగేడు పూలు, గునుగు పూలు, చామంతి పూలు, గులాబి పూలతో ఏడంతారాలుగా పేర్చి ఆడుకొని చెరువులో వేస్తారు. ఈ రోజున బతుకమ్మకు బియ్యం పిండిని బాగా వేయించి వేప పండ్ల ఆకారంలో తయారు చేసి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. 8వ రోజున తంగేడు పూలు, గునుగు పూలు, చామంతి పూలు, గులాబీ పూలు, గడ్డి పూలు, మొదలైన పువ్వులతో బతుకమ్మను పేరుస్తారు. ఈ బతుకమ్మకు నువ్వులు, వెన్న, నెయ్యి బెల్లం కలిపి నైవేద్యంగా తయారు చేసి బతుకమ్మకు నివేదిస్తారు. బతుకమ్మ పండుగలో చివరిరోజు. ఈ రోజున పెద్ద బతుకమ్మ పక్కన చిన్న గౌరమ్మను కూడా తయారు చేసి జాగ్రత్తగా ఎత్తుకొని బతుకమ్మను, గౌరమ్మను పూజించి ఆడవారు చెంపలకు రాసుకుంటారు. ఇది చివరి రోజు కాబట్టి ఆడపిల్లలు అందరూ కలసి చీకటి పడే వరకు బతుకమ్మ ఆడతారు. ఇది ఆశ్వయుజ మాసంలో అష్టమి రోజు అలాగే దుర్గాష్టమి మహా పర్వదినం నాడు వస్తుంది. ఈ రోజున బతుకమ్మకు 5 రకాల నైవేద్యాలు నివేదిస్తారు. పండుగ రోజుల్లో మహిళలు బతుకమ్మ చుట్టూ చేరి, పాటలు పాడుతూ, చేతులు చరుస్తూ, ఆటలు ఆడుతారు. బతుకమ్మ పండుగ చివరిరోజున బతుకమ్మలను నదులు,చెరువుల్లోని నీటిలో నిమజ్జనం చేస్తారు. ఇది ప్రకృతికి కృతజ్ఞతలు చెప్పడమే కాకుండా, నీటి వనరులను శుభ్రం చేయడానికి కూడా సహాయపడుతుంది. బతుకమ్మలో ఆడవాళ్లు అంతా వలయాకారంలో తిరుగుతూ చప్పట్లు కొడుతూ ఒక పెద్ద గాథను కూడా ఒకే పాటగా కట్టి పాడతారు. అందులో మహిళల భావాలు,స్వభావాలు,రామాయణ, మహాభారత గాథలు,స్థానిక చరిత్ర,ఇంట, బయట వారికి ఎదురయ్యే ఒడుదొడుకులను,వాటిని ఎదుర్కొనే ఉపాయాలు, ఉయ్యాల పాటలు,ఇలా బోలెడు ఇతివృత్తాల మీద క్లిష్టమైన పదాలతో కూడిన కొన్ని వందల పాటలను గుక్క తిప్పుకోకుండా పాడతారు. ప్రతి పాటలో భాషా విలువలు,పాండిత్యం తొణికిసలాడతాయి. బతుకమ్మ అంటే "బతుకు దెరువును మెరుగుపరిచే అమ్మ" అని అర్థం. ఇది ప్రకృతితో అనుబంధాన్ని, జీవన పోరాటంలో స్ఫూర్తినిచ్చే పండుగ. జీవన స్థితిని మెరుగుపరిచే అమ్మగా,జీవితాన్ని నేర్పే గురువుగా బతుకమ్మను భావిస్తారు. ఈ పండుగ ద్వారా జీవితానికి సంబంధించిన విలువలను, ప్రకృతితో మమేకమై జీవించడాన్ని నేర్చుకుంటారని ఈ పదం సూచిస్తుంది. పండుగలో బతుకమ్మ మధ్యలో పెట్టే దీపం ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగును నింపాలని సూచిస్తుంది. బతుకమ్మ పండుగ ద్వారా లభించే జీవన సారాంశాన్ని, ప్రకృతితో మమేకమై జీవించే సంస్కృతిని తెలియజేస్తుంది.



డాక్టర్ మోటె చిరంజీవి
సామాజికవేత్త, విశ్లేషకులు
సెల్ : 9949194327

# అదానీ అక్రమాలకు సెబీ రక్షణాకవచాలు



భారతీయ ఆర్థిక మార్కెట్‌లో అదానీ గ్రూపు చుట్టూ ముట్టిన వివాదాలు ఎప్పటికీ ముగియకుండా పోతున్నాయి. 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ విడుదల చేసిన నివేదిక ఒక భూకంపంలా పనిచేసింది. ఆ ఆరోపణలు షాక్ మార్కెట్‌లో అదానీ కంపెనీల మార్కెట్ విలువను సుమారు 8.5 లక్షల కోట్ల రూపాయలు (సుమారు 100 బిలియన్ డాలర్లు)ను హరించాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ వంటి కంపెనీలు 70 శాతం వరకు, మరికొన్ని 83 శాతం వరకు ధరలు పడిపోయాయి. ఈ దెబ్బ తాత్కాలికమే కాదు, పెట్టుబడిదారుల మధ్య అనిశ్చితిని పెంచింది. ఇప్పుడు, 2025 సెప్టెంబర్ 19న సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) హిండెన్‌బర్గ్ ఆరోపణలపై అదానీ గ్రూప్‌కు క్లీన్ చిట్ ఇవ్వడం మరోసారి ప్రశ్నలను రేకెత్తిస్తోంది. ఈ నిర్ణయం అదానీ స్టాక్స్‌ను 4 నుంచి 13 శాతం వరకు ఊపందుకునేలా చేసి, ఒకే రోజు మార్కెట్ విలువను 46 వేల నుంచి 69 వేల కోట్లు పెంచింది. కానీ, ఇది నిజమైన న్యాయమా? కాదా?, లేక రాజకీయ-కార్పొరేట్ బంధాల ఫలితమా? అనే విషయాన్ని విశ్లేషిస్తే, సెబీ యొక్క చర్యలు దేశ ఆర్థిక వ్యవస్థలోని లోపాలను మరింత బహిర్గతం చేస్తున్నాయి. హిండెన్‌బర్గ్ నివేదిక ఆరోపణలు సాధారణమైనవి కావు. అదానీ గ్రూపు కంపెనీలు షేర్ ధరలను కృత్రిమంగా పెంచడానికి, ఆదాయాన్ని ఊపందుకోవడానికి విదేశీ బినామీలు, షెల్ కంపెనీలను ఉపయోగించాయని, ఇది తీవ్రమైన ఆర్థిక మోసాలకు దారితీసిందని 100 పేజీలకు పైగా సాక్ష్యాలతో చెప్పింది. ఈ ఆరోపణలు అదానీ పోర్ట్స్, అదానీ పవర్ వంటి కీలక కంపెనీలపై, మరియు గౌతం అదానీ, రాజేష్ అదానీలపై కూడా ఉన్నాయి. సెబీ మాజీ హోల్‌టైమ్ మెంబర్ కమలేష్ చంద్ర వర్ష్‌నేరు ఆర్డర్‌లో "ఆరోపణలు నిరూపణ కాలేదు, ఎలాంటి ఉల్లంఘనలు లేవు" అని పేర్కొనడం ఇక్కడ ముఖ్యం. ఇది దాదాపు 32 నెలల విచారణ తర్వాత వచ్చిన నిర్ణయం. కానీ, సెబీ ఇంకా 22 కేసులను పరిశీలిస్తోంది. ఇన్‌సైడర్ ట్రేడింగ్, పబ్లిక్ షేర్‌హోల్డింగ్ ఉల్లంఘనలు, మార్కెట్ మానిప్యులేషన్ వంటివి. ఇవి పెండింగ్‌లో ఉండటం సెబీ క్లీన్ చిట్‌ను పాక్షికమే చేస్తుంది. ఉదాహరణకు, 2024 జనవరిలో సుప్రీం కోర్టు సెబీ విచారణలను ముగించాలని ఆదేశించినప్పటికీ, ఇప్పటికీ పూర్తి స్పష్టతను ఇవ్వ లేదు. ఇది పెట్టుబడిదారులకు మరింత అనిశ్చితిని కల్పిస్తుంది. ఎందుకంటే ? మార్కెట్ విలువ పెరగడం తాత్కాలికమే కావచ్చు. సెబీ చైర్మన్ మాధాబి పురీ బుచ్ పాత్ర ఇక్కడ కీలకం. 2024 ఆగస్టులో హిండెన్‌బర్గ్ మరోసారి ఆరోపించింది. బుచ్ మరియు ఆమె భర్త ఆఫ్‌షోర్ ఫండ్స్‌లో - బెర్ముడా, మారిషస్‌లోని - స్టేక్స్ కలిగి ఉన్నారని, ఇవి అదానీ గ్రూపు ఉపయోగించినవే. ఇది విరుద్ధ ప్రయోజనాల సమస్యను లేవనెత్తింది. బుచ్ భర్త బాల్య స్నేహితుడు నిర్వహించే ఫండ్‌లో పెట్టుబడులు ఉన్నాయని ఆమె అంగీకరించారు. సెబీ చైర్మన్‌గా అదానీ ప్రోబ్‌లో రిక్యూజ్ కాలేదని 2024 ఆగస్టు 30న సెబీ పేర్కొంది. ఇది ఆర్థిక రెగ్యులేటర్‌లోని నమ్మకాన్ని దెబ్బతీస్తుంది. గత పదేళ్లలో సెబీ అధినేతలు కార్పొరేట్ ఆసక్తులతో ముడిపడి ఉండటం సాధారణం. ఉదాహరణకు, బుచ్ పదవి తీసుకున్న తర్వాత అదానీ గ్రూపు మార్కెట్ విలువ 235 బిలియన్ డాలర్ల నుండి 156 బిలియన్‌కు పడిపోయింది, కానీ ఇప్పుడు మళ్లీ పునరుద్ధరణ జరుగుతోంది. ఇది సంస్థాగతంగా సెబీలో రాజకీయ ప్రభావం ఉందని సూచిస్తుంది. విమర్శకులు ఇది "మోడానీ" కుట్రగా చూస్తున్నారు - ప్రధాని మోడీ మరియు గౌతం అదానీ మధ్య సన్నిహిత సంబంధాలు. మోడీ పాలనలో అదానీ గ్రూపు పెట్టుబడులు, ప్రాజెక్టులు (విమానాశ్రయాలు, ఓడారేవలు) ఎక్కువగా పొందాయి. ఇది కార్పొరేట్-రాజకీయ బంధాలను ప్రశ్నిస్తుంది.

ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌లోని అదానీ-సెకీ కుంభకోణం మరింత ఆలోచింపజేస్తుంది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో విద్యుత్ రంగంలో అదానీ గ్రూపు, సెకీ వంటి సంస్థలు, రాష్ట్ర అధికారులు మధ్య వేల కోట్ల రూపాయల మోసాలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ అవినీతి పై చర్యలు తీసుకోకపోవడం విచారకరం. రెండు పార్టీల మధ్య శత్రుత్వం ఉన్నప్పటికీ, ఇద్దరి సాధారణ స్నేహితుడు మోదీ ,అదానీని కాపాడుతున్నారని లోకానికి తెలిసింది. 2025లో ఈ కేసులు మరింత బయటపడితే, దక్షిణ భారత రాజకీయాలు మరింత ఉద్రిక్తమవుతాయి. సెబీ క్లీన్ చిట్ ఇవ్వడం ద్వారా ఈ రకాల అక్రమాలకు మద్దతుగా మారిందా? ఇది దేశంలోని రెగ్యులేటరీ సంస్థలపై నమ్మకాన్ని కోల్పోయేలా చేస్తోంది.

విశ్లేషణాత్మకంగా చూస్తే, సెబీ నిర్ణయం ఆర్థిక వ్యవస్థకు హాని చేస్తోంది. పెట్టుబడిదారులు మార్కెట్‌లో అనిశ్చితిని భయపడతారు, ముఖ్యంగా చిన్న పెట్టుబడిదారులు. హిండెన్‌బర్గ్ రిపోర్ట్ తర్వాత అదానీ గ్రూపు విలువ 235 బిలియన్ డాలర్ల నుండి 156 బిలియన్‌కు పడిపోయింది, ఇది లక్షలాది మంది పెట్టుబడిదారులకు నష్టాన్ని కలిగించింది. ఇప్పుడు క్లీన్ చిట్‌తో పునరుద్ధరణ జరుగుతున్నప్పటికీ, పెండింగ్ కేసులు మరింత రిస్క్‌ను సూచిస్తున్నాయి. ఉదాహరణకు, అదానీ గ్రీన్, అదానీ ఎనర్జీ వంటి కంపెనీలు 20-80 శాతం డౌన్ లో ఉన్నాయి. ఇది దేశ ఆర్థిక వ్యవస్థలో కార్పొరేట్ ఆధిపత్యాన్ని పెంచుతోంది. మోదీ పాలనలో అదానీ, అంబానీ వంటి గ్రూపులు జీడీపీ లో పెద్ద భాగాన్ని కలిగి ఉన్నాయి. ఇది ఒక్కోసారి ఆర్థిక అసమానతలను పెంచుతోంది. కాంగ్రెస్ వంటి పార్టీలు "మోడానీ స్కామ్"గా విమర్శిస్తున్నాయి, మరింత విచారణ కావాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇది రాజకీయంగా కూడా ప్రభావం చూపుతుంది. ఎందుకంటే 2024 ఎన్నికల్లో అదానీ వివాదాలు కాంగ్రెస్‌కు ఆయుధంగా మారాయి. విమర్శనాత్మకంగా పరిశీలించి చూస్తే చూస్తే, సెబీలోని ఈ పక్షపాతం దేశ ఆర్థిక స్థిరత్వానికి ముప్పు. రెగ్యులేటర్లు కార్పొరేట్ ఆసక్తులకు బానిసలుగా మారితే, చిన్న పెట్టుబడిదారులను ఎవరు కాపాడతారు? హిండెన్‌బర్గ్ వంటి అంతర్జాతీయ సంస్థలు భారత మార్కెట్‌పై ప్రశ్నలు లేవనెత్తడం దేశ ఇమేజ్‌కు దెబ్బ తీసింది. గౌతం అదానీ తన పోస్ట్‌లో "సత్యమేవ జయతే" అని చెప్పుకున్నారు, కానీ పెండింగ్ కేసులు ఈ మాటలను ప్రశ్నిస్తున్నాయి. దేశంలో ఉదారవాద విధానాలు అమలులో రాజకీయ-కార్పొరేట్ బంధాలు బలపడటం వల్ల ఇలాంటి సమస్యలు పెరుగుతున్నాయి. ప్రజలు ఈ అపవిత్ర కూటమిని అర్థం చేసుకోవాలి. ఐక్య ప్రజా ఉద్యమాలు, స్వతంత్ర విచారణలు లేకుండా ఈ అక్రమాలు కొనసాగుతాయి. దేశ సంపదను కాపాడటానికి సెబీ వంటి సంస్థలు నిజాయితీగా పనిచేయాలి. లేకపోతే, మరో హిండెన్‌బర్గ్ రిపోర్ట్ లతో మరింత భారీ దెబ్బ తగిలే అవకాశం ఉంది. భారతీయ ఆర్థిక వ్యవస్థ ఈ పరీక్షలను ఎదుర్కొని ముందుకు సాగాలంటే, పారదర్శకత మరియు జవాబుదారీతనం తప్పనిసరులు.

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

## అభ్యుదయానికి సాహిత్యాలంకరణ చేసిన ప్రబోధకుడు,

తెలుగు భాష నూతనోదయ కవిత్వపు మార్గదర్శకుడు,
మన సాహిత్యపు వెలుగు జాడ - గురజాడ.
కన్యాశుల్కం కృతితో మూఢకట్టుబాట్లను కదిలించినవాడు,
బాల్యవివాహ బాధిత వితంతువుల మేలుకోరినవాడు,
మన నాటకరంగ వెలుగు జాడ - గురజాడ.
"దేశమును ప్రేమించుమన్నా" అని దేశభక్తి జ్వాలలు రేపినవాడు,
ప్రతి గుండెలో దేశ సమైక్యత స్ఫూర్తిని వెలిగించినవాడు,
మన దేశభక్తి వెలుగు జాడ - గురజాడ.
సామాజిక అకృత్యాల సత్యవెలుగు చూపినవాడు,
స్త్రీల హక్కుల తొలి గీతమై గళమెత్తినవాడు,
మన మహిళా సాధికారత వెలుగు జాడ - గురజాడ.
జ్ఞానబీజాలను ప్రతి హృదయంలో నాటినవాడు,
ఆధునిక సాహిత్యానికి ఆది శిల్పిగా నిలిచినవాడు,
మన జ్ఞానపు వెలుగు జాడ - గురజాడ.
అహంకారపు గోడలను నాటకాస్త్రంతో పగలగొట్టినవాడు,
పేదవాడి గుండె చప్పుడులో పద్యమై నిలిచినవాడు,
మన పౌరుషపు వెలుగు జాడ - గురజాడ.
రచనలతో వాస్తవికతలను సజీవంగా నిలిపినవాడు,
ప్రతి మనసును మేల్కొల్పిన మనసున్నవాడు,
మన మానవత్వపు వెలుగు జాడ - గురజాడ.
భవిష్యత్ తరాలకు జ్ఞాన వారసత్వాన్ని అందించినవాడు,
తెలుగు తల్లే కాదు, భరతమాత గర్వించదగిన సమాజ సేవకుడు,
మన సంస్కరణల వెలుగు జాడ - మహాకవి గురజాడ అప్పారావు!

నునుబోలు రాజశేఖర్,
హెచ్.ఓ.డి, అసోసియేట్ ప్రొఫెసర్,
ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్,
శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల,
తాడేపల్లిగూడెం మండలం,పశ్చిమగోదావరి జిల్లా,
ఆంధ్రప్రదేశ్,పిన్ నెంబర్:534101,


## వర్షాకాలం..!

కోకిల పాటకు చిగురమ్మ
పులకించి పోయింది
రుతు రాగాల పల్లకిలో
కార్తి ముస్తాబవుతుంది
ముంగారు సేద్యం
సింగారమై మెరుస్తుంది
పాడి పశువుల హృదయం
పాల పొంగులా పొంగుతుంది
ప్రకృతి ఇంద్రధనస్సును
తనలోకి కలుపుకుంటుంది
రుతు రాగము లోగిలిలో
ముగ్గులుగా పూస్తుంది
పసిమొగ్గల నునుసిగ్గులై
చిగురింతలవుతుంది
వృక్ష సమూహాల ఆహ్లాదం
చిటారు కొమ్మై
ఊగిసలాడుతుంది
చిరు నగవుల వర్ష రుతువు
చిటపట చినుకై
నేలను తాకుతుంది
విరబూసిన పూల చెట్ల వలే
మట్టి పరిమళం వ్యాపిస్తుంది
పిల్ల గాలుల సవ్వడులకు
పంట చేలు నాట్యమాడుతుంది
రుతు రాగం అనురాగం
మమకారపు మమతానురాగం

- నరెద్దుల రాజారెడ్డి
సెల్ : 9666016636

# తెలంగాణ సాహిత్య విమర్శ చరిత్ర

ఒకరు వేసిన బాటలో నడుచుకుంటూ ముందుకు వెళ్లడం సులభం. కానీ తనే బాట వేసి ఆ బాటలో పదిమంది నడిచేలా చేయడం కష్టమైన పని. అది ఏ కొద్ది మందికో మాత్రమే సాధ్యం అవుతుంది. అలా తెలుగు సాహిత్య విమర్శకు సంబంధించి అపూర్వమైన పరిశోధన ప్రారంభించి ఆ మార్గంలో వందలాదిమంది కృషి చేసేలా ప్రేరణ ఇచ్చిన పరిశోధకులు పండితులు ఆచార్య ఎస్.వి.రామారావు. నిరంతర సాహిత్య చరిత్ర, విమర్శ, పరిశోధనలను కేంద్రంగా చేసుకొని తెలుగు సాహిత్య విమర్శను తెలంగాణ సాహిత్య చరిత్రను దాని వైశిష్ట్యాన్ని గురించి ప్రపంచానికి చాటి చెప్పిన సాహితీవేత్త ఆచార్య ఎస్వీ రామారావు. ఆయన నేటి వనపర్తి జిల్లాలోని శ్రీరంగాపురం అనే గ్రామంలో శ్రీ సూగూరు వాసుదేవరావు శ్రీమతి రామచూడమ్మ దంపతులకు తేదీ 5.6.1941న జన్మించారు. పాఠశాల విద్యను అక్కడే పూర్తి చేసుకుని పియుసి ,డిగ్రీ చదువులను హైదరాబాదులోని నిజాం కళాశాలలోనూ ఆ తరువాత ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎం. ఏ తెలుగును పూర్తిచేసుకుని లెక్చరర్ గా ఉద్యోగిస్తూనే 1973లో ఆచార్య సి.నారాయణ రెడ్డి గారి పర్యవేక్షణలో "తెలుగు సాహిత్య విమర్శ బిఅవతరణ వికాసాలు"అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ డిగ్రీ ని పొందారు. సుమారు మూడున్నర దశాబ్దాలకు పైగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో ఆచార్యులుగా అధ్యక్షులుగా ఆర్ట్స్ ఫ్యాకల్టీ డీన్ గా పలు బాధ్యతలను నిర్వహించారు. పాలమూరుపై ప్రత్యేక అభిమానంతో జ్యోతిర్మయి అనే పేరుతో సంస్థను స్థాపించి అనేక సాహిత్య కార్యక్రమాలను నిర్వహించారు. సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు, గడియారం రామకృష్ణ శర్మ ప్రభృతులపై ప్రత్యేక సంచికలు వెలువరించారు. వారి మార్గదర్శకత్వంలో అనేకమంది ఎం.ఫిల్, పిహెచ్.డి డిగ్రీలను పొందారు. వారి పూర్తి పేరు సూగూరువెంకట రామారావు కాగా వ్యవహారంలో ఎస్.వి. రామారావు అన్న పేరే బాగా ప్రచారం పొందింది. శ్రీ రామారావు ఇప్పటివరకు అన్వీక్షణం, సమవీక్షణం, అభివీక్షణం, మనోవీక్షణం, శతజయంతి సాహితీమూర్తులు మొదలైన రచనలతో పాటు తెలంగాణ ప్రత్యేక అస్తిత్వాన్ని చాటుతూ తెలంగాణ సాహిత్య వైశిష్ట్యం,తెలంగాణ సాహిత్య చరిత్ర, తెలంగాణ సాంస్కృతిక వైభవం, తెలంగాణ సాహిత్య విమర్శ చరిత్ర మొదలైన గ్రంథాలను వెలువరించారు.




తెలంగాణ ప్రాంతీయ అస్తిత్వ చైతన్యం వెల్లువెత్తుతున్న తరుణంలో భాషా సాహిత్య విమర్శలకు సంబంధించి దానికి ఒక సైద్ధాంతిక పునాదిని పునర్నిర్మించే క్రమంలో వెలువరించిన గ్రంథమే తెలంగాణ సాహిత్య విమర్శ చరిత్ర. 70 పుటలు గల ఈ పుస్తకాన్ని నవచేతన పబ్లిషింగ్ హౌస్ వారు ప్రచురించారు. విషయ విశ్లేషణకు సంబంధించి రామారావు ప్రవేశిక, విమర్శ-విమర్శకుడు, ప్రాచీన యుగంలో విమర్శ, ఆధునిక యుగంలో విమర్శ అని వివిధ విభాగాలుగా వింగడించారు. ముఖ్యంగా విమర్శ అంటే ఏమిటో వివరిస్తూ"ఒక గ్రంథం, ఒక సాహిత్య ప్రక్రియలోని గుణదోషాలను లోతుగా పరిశీలించి దాని తత్వాన్ని సహృదయ పాఠకులకు పరిచయం చేయటం"అన్నారు. కవిత్వం హృదయ వ్యాపారమైతే విమర్శ బుద్ధి ప్రధానం అన్నారు. ముఖ్యంగా గుణదోషాలను సమదృష్టితో వివేచించేవాడే ఉత్తమ విమర్శకుడని చెబుతూ విమర్శ అనేది సాహిత్య అధ్యయనానికి దాని వ్యాప్తికి తోడ్పడడమే కాకుండా సాహిత్య ప్రగతికి మార్గ దర్శనం చేస్తుందని ,పాఠకులకు గోచరించని రమణియార్థాలను వ్యాఖ్యానించి అతనిలో రసానందానికి కారణమవుతుందని వివరించారు. మల్లియరేచన కవీజనాశ్రయంలో "వస్తుకవి జనాశ్రయా"అని పేర్కొనడం వలన నన్నే చోడునీ కంటే ముందే వస్తుకవి అన్న ప్రయోగం ఉందని తెలిపారు. కాగా తెలుగు లక్షణ గ్రంథాలలో అప్పకవీయం, అలంకార శాస్త్రాలలో విద్యానాథుని ప్రతాపరుద్ర యశోభూషణం ప్రసిద్ధమైన వన్నారు. ముఖ్యంగా భట్టుమూర్తి దీనిని అనుసరించే నరసభూపాలియమ్ము రచించాడని తెలిపారు. అలాగే వెల్లటూరు కు చెందిన చిత్రకవి పెద్దన రచించిన లక్షణసారంలో తెలుగులో తొలిసారిగా నాటక లక్షణాలను ప్రస్తావించడం జరిగిందన్నారు. ఇతని కుమారుడైన అనంతయ్య ఆముక్తమాల్యద, హరిచంద్ర నలోపాఖ్యానములకు టీకలు రాసి తొలి టీకాకారుడుగా పేరు పొందాడని వివరించారు. అలాగే ప్రాచీన సాహిత్య విమర్శకు సంబంధించి రామాయణ భారత భాగవతాలపై ఉస్మానియా కాకతీయ విశ్వవిద్యాలయాలలో జరిగిన పరిశోధనలను తెలిపారు."తాళపత్ర ప్రతులు, వ్రాతప్రతులు, పూర్వం ముద్రిత ప్రతులు సేకరించి సాధు పాఠ నిర్ణయం చేసి , శుద్ధ ప్రతిని రూపొందించి విమర్శనాత్మక పీఠికతో కావ్య ప్రచురణ గావించడం గ్రంథ పరిష్కరణ విమర్శగా భావింపబడుతుందని విశ్లేషించారు. 19వ శతాబ్ది చివరలోనే వనపర్తి, గద్వాల సంస్థానాలలో ముద్రణ సంస్థలు నెలకొని ఉండటం ఇక్కడి సాహిత్య వికాసానికి నిదర్శనం అని చెప్పారు. ఆచార్య బి.రామరాజు, వల్లపు రెడ్డి భూచ్చా రెడ్డి, నాగలింగ శివయోగి, కపిలవాయి లింగమూర్తి వాళ్ల రచనలను వెలుగులోకి తెచ్చారని చెప్పారు. జానపద సాహిత్య సేకరణ, వర్గీకరణ, విశ్లేషణలకు మార్గదర్శకమైన బి. రామరాజు గారి తెలుగు జానపద గేయ సాహిత్యం ఆ ప్రక్రియకు చెందిన విజ్ఞాన సర్వస్వమని అభివర్ణించారు. ఆధనిక సాహిత్య విమర్శ అనే అధ్యాయంలో ఇక్కడి కవులు రచయితలపై జరిగిన పరిశోధన గ్రంథాలను పేర్కొంటూనే నవల, కథ , నాటక ప్రక్రియల్లో జరిగిన కృషిని సంస్థానాల సాహిత్య సేవను వివిధ జిల్లాల నుండి వెలువడిన సాహిత్య చరిత్రను, వివిధ విమర్శకులు ఇప్పటివరకు వెలువరించిన వ్యాస సంపుటాలను పేర్కొంటూ భావి పరిశోధనలకు ఇవి కరదీపికగా ఉపయోగపడతాయని వివరించారు. కొండ అద్దమందు కొంచమై ఉండదా అన్నట్లుగా ఎస్.వి.రామారావు గారు ఈ గ్రంథంలో తెలుగు సాహిత్య విమర్శ చరిత్రను అక్షరబద్ధం చేశారు. వారి రచనలు మరెందరినో పరిశోధనకు పురికొల్పుతాయి.

ఆచార్య సి. నారాయణ రెడ్డి గారు అన్నట్లు"సమీక్షణ, సంయమన శక్తులు తుల్యయోగంలో సమన్వయించుకున్న సద్విమర్శకుడు" రామారావు అన్న మాటలు అక్షర వాస్తవం. తెలుగు సాహిత్య విమర్శ, తెలంగాణ సాహిత్య చరిత్ర, ఇక్కడి సాంస్కృతిక వైశిష్ట్యానికి విశేష కృషి చేసిన ఆచార్య ఎస్వీ రామారావు గారు ఈ మధ్యనే తేదీ 17.9.2025 న స్వర్గస్తులయ్యారు. ఈ సందర్భంగా వారి దివ్య స్మృతికి నా అక్షర నివాళులు అర్పిస్తున్నాను.



డాక్టర్ శంకరమంచి
శ్యాంప్రసాద్
99 891 48 305

# అనుమతి 150 గజాలకు..అక్రమ కట్టడం 8 వందల గజాలకు..?

- ఆరంతస్తుల భవనం... 36 పోర్షన్ల భారీ నిర్మాణం
- నిబంధనల విషయంలో అధికారుల ఆదేశాలను సైతం బేఖాతరు...
- ఓ ప్రముఖ దినపత్రిక అండతో రెచ్చిపోతున్న బిల్డర్...?
- ఆక్రమణను తక్షణమే కూల్చివేయాలని స్థానికుల డిమాండ్...!

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** గతంలో ప్రభుత్వ అధికారులన్నా... నియమ నిబంధనలన్నా... సామాజిక కట్టుబాట్లు అన్నా ప్రతి ఒక్కరికి ఒకింత గౌరవం, మరికొంత భయం ఉండేవి. అందువల్లనే అప్పటి పరిస్థితులు, జీవనస్థితిగతులు పద్ధతిగా, భద్రంగా జరిగిపోయేవి. అయితే ప్రస్తుతం వ్యవస్థలో అనేక లోటుపాట్లకు తోడు అధికారుల బాధ్యతారాహిత్యం, వ్యక్తులు, ముఠాల దౌర్జన్యం పెరిగిపోయి సామాన్యుడు ఇబ్బందులు పడే గడ్డుకాలం కొనసాగుతోంది. ఒకప్పుడు ఏదైనా తప్పు చేయాలంటే భయపడేవారు... కానీ నేడు తప్పులు ఎంచుకొని మరి వాటిని పూర్తి చేయడానికి పరిస్థితులను, వ్యవస్థలోని లొసుగులను వాడుకోవడం పరికిపాటిగా మారిందంటే అతిశయోక్తి కాదు. ఇదే కోవలోకి శేరిలింగంపల్లి నియోజక వర్గం హాఫీజ్ పేట్ డివిజన్ పరిధి గంగారం ప్రాంతంలో ఓ భవన నిర్మాణ ఘటన వస్తుంది.

### అనుమతి 150 గజాలకు... నిర్మాణం 8 వందల గజాలకు...?

చందానగర్ సర్కిల్ పరిధి హాఫీజ్పేట్ డివిజన్ గంగారం ప్రాంతంలో అక్రమాలను, ఆక్రమణలను పెంచి పోషిస్తున్న ఓ బిల్డర్ తాజాగా మరో భారీ ఆక్రమణకు పథక రచనచేసి అనుకున్న ప్రకారం దానిని నిర్విఘ్నంగా పూర్తి చేయడానికి ముందుకు సాగుతున్నాడు. ఈ క్రమంలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల నుండి కేవలం 150 గజాలకు దొడ్డి దారిన అనుమతులను పొంది దానిని ఓ ఆయుధంలా వాడుతూ ప్రస్తుతం ఏకంగా 800 గజాల స్థలంలో భారీ నిర్మాణానికి శ్రీకారం చుట్టాడు. గతంలో సైతం ఈయన చేపట్టిన పలు నిర్మాణాలు వివాదాస్పదంగా ప్రారంభమై నిర్మాణాలకు రూపుదిద్దుకోవడంతో దానినే రివాజుగా మార్చుకున్న సదరు బిల్డర్ భవన నిర్మాణానికి వినియోగించాల్సిన నియమ నిబంధనలను, అధికారుల ఆదేశాలను సైతం పూర్తిగా తుంగలో తొక్కి తనకు నచ్చిన పద్ధతిలో 800 గజాల అక్రమ నిర్మాణాన్ని చక చకా పూర్తి చేసుకుంటున్నాడు. అయితే ఈ విషయంలో అధికారులు వ్యవహరిస్తున్న తీరు సైతం అనేక అనుమానాలకు తావిస్తోంది. రూల్స్ ను పూర్తిగా పక్కన పెట్టి ఓ భారీ భవనాన్ని అడ్డంగా నిర్మిస్తున్నా కనీసం అటువైపు వెళ్లి పర్యవేక్షించిన దాఖలాలు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టపగలే గంగారం నడిబొట్టున ఓ భారీ భవనం యదేచ్ఛగా నిర్మాణాన్ని కొనసాగిస్తుంటే అధికారులకు సమాచారం ఉండదనేది నమ్మలేని విషయమని, ఇదే సమయంలో నెలల తరబడి భారీ భవనం నిర్మితమవుతుంటే ఫిర్యాదు అందలేదు అనడం సరికాదని పలువురు అభిప్రాయపడుతున్నారు.



### భవనానికి ప్రధాన దారి 7 ఫీట్లే... మరోవైపు 6 ఫీట్లు..!

సాధారణంగా ఓ భవనానికి అనుమతులు లభించాలంటే కనీస నిబంధనల ప్రకారం సెట్ బాక్స్, 30 ఫీట్ల ప్రధాన రహదారి, స్థలం సైజు తప్పనిసరిగా భవన నిర్మాణ దారుని వద్ద ఉండాల్సిందేనని, అతను అందించే వివరాలను బట్టే భవనానికి అనుమతులు లభిస్తుంటాయని, గంగారం ప్రాంతంలో ప్రస్తుతం తీవ్ర వివాదాస్పదమవుతున్న సదరు భవనానికి ప్రధాన దారిగా కేవలం ఓవైపు ఏడు ఫీట్లు మరోవైపు 6 ఫీట్లు మాత్రమే ఉందని, ఈ పరిస్థితులలో అసలు అనుమతి లభించడమే గగనమని, అయినప్పటికీ 150 గజాల ఇంటి నిర్మాణానికి కేవలం స్టీల్ ప్లస్ 2 వరకు అధికారులు అనుమతులను మంజూరు చేయగలుగుతారని... కానీ 150 గజాల ఇంటి నెంబర్ పై అనుమతి పొందిన ఆ అక్రమ నిర్మాణదారుడు ప్రస్తుతం అన్నీ పక్కన పెట్టి, అధికారుల ఆదేశాలను సైతం తోసి రాజని ప్రస్తుతం దర్జాగా 800 గజాల స్టిల్ ప్లస్ 5 అంతస్తులలో 36 ఫ్లాట్లుగా ఓ భారీ భవనాన్ని నిర్మిస్తుండడం స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలను సైతం విస్మయానికి గురిచేస్తుంది. శేరిలింగంపల్లి ప్రాంత పట్టణ ప్రణాళిక విభాగం అధికారులపై ఎంత అవినీతి ఆరోపణలు ఉన్నప్పటికీ మరి ఇంతలా బరితెగింపు నిర్మాణాన్ని కొనసాగిస్తున్నా చూసి చూడనట్టు వ్యవహరిస్తుండడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఇందులో బిల్డరు దౌర్జన్యం ఎంత మేరకు ఉందో... అధికారుల పరోక్ష మద్దతు సైతం అంతే స్థాయిలో ఉన్నందునే ఆ బిల్డర్ యదేచ్ఛగా భవనాన్ని నిర్మిస్తున్నాడని పలువురు సామాజికవేత్తలు స్పష్టం చేస్తున్నారు.

### ఓ తెలుగు ప్రముఖ దినపత్రిక అండదండలతోనే రెచ్చిపోతున్న బిల్డర్...?

అనుమతి దొరకడమే గగనమైన చోట ఒక భారీ ఆకాశ హార్మ్యాన్ని ఓ బిల్డర్ నిర్మించగలుగుతున్నాడు అంటే దాని వెనకాల పెద్ద తలకాయల మద్దతు తప్పకుండా ఉండి ఉంటుందనేది జగమెరిగిన సత్యం. ఈ తరుణంలో కేవలం 150 గజాల ఇంటి స్థలం పేరుతో అనుమతి పొందిన సదరు బిల్డర్ ఏకంగా 800 గజాల స్థలంలో స్టిల్ ప్లస్ సిక్స్ అంతస్తులలో 36 ఖరీదైన ఫ్లాట్ లను నిర్మించగలుగుతున్నాడు అంటే దాని వెనుక తప్పకుండా భారీ తిమింగలాలే అండదండలు అందిస్తుంటాయని, విశ్వసనీయ సమాచారం ప్రకారం ఆంధ్రా ప్రాంతానికి చెందిన ఓ ప్రముఖ దినపత్రిక మద్దతు పుష్కలంగా ఉందనేది స్థానికుల అభిప్రాయం. పత్రిక మద్దతుతోనే ఆ వివాదాస్పద బిల్డర్ కనీసం అధికారులను సైతం లెక్కచేయడని, ఆయన నిర్మించిందే భవనమని, ఆయన అనుకున్న ప్రకారమే అధికారులు అనుమతినివ్వాల్సి ఉంటుందని, భవనం విషయంలో ఎవరైనా తమకు కలిగిన ఇబ్బందిని లేవనెత్తిన ఒకింత బెదిరింపు ధోరణికి పాల్పడుతుంటాడని ఆయనపై అనేక ఆరోపణలు ఉన్నాయి. దీనికి బలాన్ని చేకూర్చే విధంగా కేవలం 150 గజాల ఇంటి స్థలానికి అనుమతిని తీసుకున్న బిల్డర్ నిబంధనలకు నీళ్లు వదిలి స్టిల్ ప్లస్ 5, 36 ఫ్లాట్ల భారీ నిర్మాణాన్ని చేపడుతుండడమేనని స్థానికులు దుయ్యబడుతున్నారు. ఇరుగుపొరుగు సహకారంతో భవన నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాల్సిన బిల్డర్ దౌర్జన్యంగా వ్యవహరిస్తూ భవిష్యత్తులో 36 కుటుంబాల జీవితాలతో చలగాటమాడడానికి సిద్ధపడుతున్నా అధికారులు మెతక వైఖరి కనబరచడం ఆమోదయోగ్యం కాదని, తక్షణమే సదరు భవనాన్ని నేలమట్టం చేసి జరుగుతున్న దారుణానికి ముగింపు పలకాలని గంగారం ప్రాంతవాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) :** పూలను పూజించి ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగ స్త్రీ శక్తిని ప్రతిబింబించే పండుగగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. బతుకమ్మలు నిమ్మజ్జనంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లాలో ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో, సోదరభావంతో బతుకమ్మ పండుగను దిగ్విజయంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# దసరా సెలవుల్లో పాఠశాలల తరగతులు నిర్వహిస్తే దాడులు తప్పవు

- ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల సమితి హెచ్చరిక




**చేర్యాల, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక బతుకమ్మ-దసరా పండగల సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు ప్రకటించగా కొన్ని ప్రైవేటు పాఠశాలలు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తూ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తే పాఠశాలలపై దాడులు చేయక తప్పదని అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల కార్యదర్శి ఎస్.కే యాసిన్ హెచ్చరించారు. ఆదివారం చేర్యాలలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలను సందర్శించిన అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి సాంస్కృతికి సాంప్రదాయానికి ప్రతీకైన బతకమ్మ దసరా సెలవులను ప్రభుత్వం ప్రకటించిందని కానీ కొన్ని పాఠశాలలు ప్రత్యేక తరగతుల పేరుతో విద్యార్థులను పాఠశాలకు రప్పించి తరగతులు నిర్వహించడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు తరగతులు నిర్వహిస్తే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలపై దాడులు నిర్వహిస్తామని హెచ్చరించారు. వెంటనే విద్యాశాఖ అధికారులు వివిధ ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలలకు హెచ్చరికలు జారీ చేయాలని వారు విద్యాశాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల సహాయ కార్యదర్శి పోతుగంటి ప్రశాంత్, చేర్యాల మండల ఉపాధ్యక్షులు గిరిక అభినవ్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు నైపుణ్య శిక్షణ కేంద్రాలు అవసరం



**అల్వాల్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** పేదలకు పక్కా ఇండ్లతోపాటు యువతకు నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా తగిన ఉద్యోగావకాశాలు లభిస్తాయని, స్వయం సహాయక కేంద్రాలు నెలకొల్పితే నిరుద్యోగం, పేదరికం నిర్మూలన సాధ్యమవుతుందని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అభిప్రాయపడ్డారు. ఆదివారం అల్వాల్, టెలికం కాలనీలో బీజేపీ నాయకుడు జగదీష్ ఆహ్వానం మేరకు ఆయన నివాసానికి విచ్చేసిన దత్తాత్రేయ తన రచన "ప్రజలకథే నా ఆత్మకథ" పుస్తక ప్రతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు కృష్ణారెడ్డి, మాధవ్, శ్రీధర్ రెడ్డి, భాస్కర్, దేవేందర్, రవికిరణ్, సుజాత తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్కారు వైద్యంపై ప్రజల్లో విశ్వాసం కల్పించాలి

- ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుంది
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) :** సర్కారు దవాఖానాల్లో అందించే వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. జిల్లాలోని రామాయంపేట మండల పరిధిలో డి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని రక్త పరీక్షల గది, ఎక్స్ రే, ల్యాబ్ గదులను పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎవరెవరు ఏ రుగ్మతతో వచ్చారని వాకబు చేశారు. ఆస్పత్రిలో జరిగిన ప్రసవాలు, ఇప్పటి వరకు జరిగిన ప్రసవాల వివరాలను చూశారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధుల నమోదు, సాధారణ ప్రసవాలు, సిజరిన్‌లు ఎన్ని జరిగాయని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి సౌకర్యాలతో పాటు, వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరినట్లు అవుతుందన్నారు. ప్రజారోగ్యం కాపాడటంలో వైద్యులు చిత్త శుద్ధితో వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తుందని తెలిపారు. ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే తెలపాలన్నారు.

# రైతులు సహజ పద్ధతుల వైపు అడుగులు వేయాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి



**మొయినాబాద్, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) :** గ్రామీణ భారతాన్ని జీఎస్ టీ సంస్కరణలు మార్చేస్తున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీరామ్ నగర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. మన గ్రామాలలో ఒక నిశబ్ధత విప్లవం రూపొంది ఉంటుందని దానికి కేంద్ర బింధువు సమీప కాలంలో అమలు చేసిన జీఎస్టీ సంస్కరణలు అని కొనియాడారు. ఇవి కేవలం పన్నుల మార్పుల మాత్రమే కావు అని రైతుల జీవన శైలి పశుపోషణ, మత్స్యకార వృత్తి, మహిళా పారిశ్రామికవేత్తలు, గ్రామీణ కుటుంబాలు జీవనోపాధిపై నేరుగా ప్రభావం చూపుతున్న నిర్ణయాలు అని అన్నారు. ఇప్పటి వరకు రైతులు ఉపయోగిస్తున్న పనిముట్లపై 18 శాతం జీఎస్టి చెల్లించాల్సి వచ్చిందని నరేంద్రమోదీ తీసుకువచ్చిన కొత్త సంస్కరణల ద్వారా 18 శాతం నుంచి ఐదు శాతానికి తగ్గిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న సెంద్రీయ ఆహార దోరణి దృష్ట్యా బయో పెస్టిసైడ్స్ మైక్రో న్యూట్రియేషన్పై జీఎస్టీ తగ్గింపు కీలకమలుపు జరిగిందన్నారు. రైతులు సహజ పద్దతుల వైపు అడుగులు వేయగలరని సూచించారు. పాలు, జున్నులపై ఏపన్ను లేకుండా వెన్న, నెయ్యి పాలు అమ్మే వారిపై తక్కువ జీఎస్టి విధించడం జరిగిందన్నారు. పెరిగిన డిమాండ్ తో పాల ఉత్పత్తి రంగం కొత్త అవకాశాలు సృష్టించుకుంటుందన్నారు. సోలార్ పరికరాలు డ్రిప్ ఇరిగేషన్ సిస్టర్మ్పై కేవలం ఐదు శాతం జీఎస్టి ఉందని దీనిని రైతులు పరిగణలోకి తీసుకోని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసకున్న జీఎస్టి నిర్ణయం అందరికి ఆదర్శంగా ఉందన్నారు.

# ఘట్‌కేసర్ రైతుల నిరసన సెగలో కాంగ్రెస్ మసి




**ఘట్‌కేసర్, సెప్టెంబర్, 21 (జనం సాక్షి) :** ఘట్కేసర్ ఉమ్మడి మండల రైతుల రుణమాఫీ కొరకు రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో కొనసాగుతున్ననిరసనల్లో భాగంగా ఆదివారం అర్థనగ్న ప్రదర్శన ద్వారా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎద్దేడిసిన రాజ్యం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు. రాష్ట్రంలో అసమర్థ కాంగ్రెస్ నేతల అడ్డాగా మేడ్చల్ నియోజకవర్గం చరిత్రలో నిలిచిపోతుంది. ఘట్కేసర్ ఉమ్మడి మండల రైతుల రుణమాఫీ సొమ్ము రాదు అంటూ చెప్తున్న అసమర్థ కాంగ్రెస్ నేతలకు ప్రజలు రైతులు సరైన సమయంలో బుద్ధి చెప్తారు. తమ గోడును వినిపించడం కొరకు అర్థ నగ్నంగా మారిన రైతుల ఉసురు తాకి కాంగ్రెస్ ప్రభుత్వం నగ్నంగా గద్దె దిగే రోజులు తప్పక వస్తాయన్నారు.

# మహిళ ఆర్థిక స్వావలంబనే హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ లక్ష్యం




**శివ్వంపేట, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** మహిళా సాధికారతపై 9ఏళ్లుగా హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ పలు రంగాల్లో సేవలు అందిస్తోందనీ ఆ ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ హిమజ పేర్కొన్నారు. హెచ్ఐవి బాధితులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో వారికి జీవితంపై ఆసక్తి పెంపొందించడంతో పాటు స్వయం ఉపాధి కల్పించే ప్రయత్నంలో భాగంగానే మండల శివ్వంపేట పరిధిలోని ముగ్దుంపూర్ బేతని సంరక్షణ నిలయంలో హెచ్ఐవీ బాధితులకు ఉచిత టైలరింగ్, జూట్ బ్యాగ్ మేకింగ్ పై 3నెలల పాటు శిక్షణ హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టుపై పట్టు సాధించి కుటుంబ ప్రగతిలో ఓ మెట్టు ఎదిగేలా కుట్టు శిక్షణ ఇప్పించింది. ఇప్పుడు ట్రైనింగ్ పూర్తి కావడంతో "ఎపిక్ సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ సాయంతో దాదాపు 20మందికి కుట్టుమిషన్లను ఆదివారం అందజేశారు.

# బహుజన వర్గాలకు రాజ్యాధికారం సాధించడమే బాపూజీకి నిజమైన నివాళి



**హయత్‌నగర్, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) :** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి ని పురస్కరించుకొని ట్యాంక్ బండ్ వద్ద వారి విగ్రహానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్ ... విశారదన్ మహరాజ్, నారగోని, జాజుల శ్రీనివాస్ గౌడ్ లు కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తాను ఎంపీగా పనిచేసినప్పుడు తెలంగాణ ఏర్పాటు, తదితర విషయాలపై పలుమార్లు వారితో మాట్లాడిన జ్ఞాపకాలను మర్చిపోలేనని వారు పేర్కొన్నారు. విలువ లతో కూడిన రాజకీయాలను కొనసాగించిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని వారు అన్నారు. తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని వారు పేర్కొన్నారు. మనం సాధించినది సగం తెలంగాణ మాత్రమే, సాధించాల్సింది సామాజిక తెలంగాణ అని అన్నారు. బహుజన వర్గాలకు రాజ్యాధికారం సాధించడమే కొండా లక్ష్మణ్ బాపూజీ కి నిజమైన నివాళి అని వారు పేర్కొన్నారు. ఇందుకు బహుజన వర్గాలు ఐక్యంగా పని చేయాలన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు తీవ్ర అన్యాయం గురయ్యాయని వారు తెలియజేశారు. తమ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత లభిస్తుందని.. ఎవరి డిమాండ్లనైనా విని పరిష్కరించే ప్రభుత్వం ఉందని వారు తెలిపారు.

# కేసీఆర్, హరీశ్ రావు కృషితోనే ఆయిల్‌పామ్ కర్మాగారం నిర్మాణం

- మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు




**నంగునూరు, సెప్టెంబరు 21 (జనం సాక్షి) :** సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట గ్రామంలో అన్ని హంగులతో దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆయిల్ పామ్ కర్మాగారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి హరీశ్ రావు కృషితోనే మంజూరు అయ్యిందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం నంగునూరులోని బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత రెడ్డి, మాజీ జెడ్పీటీసీ దువ్వల మల్లయ్య, ఆయిల్ పామ్ రైతుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, పీఏసీ ఎస్ ఛైర్మన్లు కోల రమేశ్ గౌడ్, ఎల్లెంకి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాటలను ఖండించారు. నర్మెట గ్రామంలో పామ్ ఆయిల్ కర్మాగారం ఏర్పాటుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు పూర్తి చర్యలు తీసుకున్నారని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు కర్మాగారాన్ని తామే ఏర్పాటు చేశామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీ ఆర్ ఎస్ హయాంలో చేసిన పనిని తామే చేశామని చెప్పడం కాంగ్రెస్ పార్టీ నాయకుల అవివేకానికి నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ప్రాంత రైతులు అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో తెలంగాణ ప్రాంతంలో పామాయిల్ తోటలను పెంచే విధంగా రైతులను ప్రోత్సహించిన ఘనత హరీశ్ రావుకు దక్కుతుందన్నారు. ఆయిల్ పామ్ తోటలను పెంచిన రైతులకు మార్కెట్ సౌకర్యంతో పాటు, నిరంతర ఆదాయం స్థానికంగా ఉండే విధంగా కర్మాగారాన్ని మంజూరు చేశారని, నిర్మాణ పనులు బీ ఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మొదలయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ నాయకులు తామే కర్మాగారం ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆరెపల్లి రాజయ్య, అల్లిబిల్లి నర్సింగరావు, కోల మహేందర్ గౌడ్, చింతల రాంరెడ్డి, కరెడ్ల లక్ష్మారెడ్డి, వర్దోలు వేణు చక్రవర్తి, నిమ్మ శ్రీనివాసరెడ్డి, రేకులపల్లి వెంకట్ రెడ్డి, అనగోని పర్శరాములు గౌడ్, మ్యాక కనకయ్య, దేవులపల్లి కనకయ్య, గోనెపల్లి సిద్దేశ్వర్ గౌడ్, ఉల్లి మల్లయ్య, బడే రాజయ్య, అరవింద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
22 సెప్టెంబర్ 2025

# క్రీడలకు నిలయంగా మారిన వనపర్తి

**• వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి**

**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లా విద్యతోపాటు క్రీడలకు నిలయంగా మారిందని, రాష్ట్రంలోని క్రీడాకారులను ప్రోత్సహించి అంతర్జాతీయ స్థాయిలో వారు అత్యుత్తమంగా రాణించేలా చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి అన్నారు.ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న 11వ అంతర్ జిల్లా సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్ సెపక్ తాక్రా చాంపియన్షిప్ క్రీడా పోటీలకు శివసేన రెడ్డి స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ క్రీడలకు వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస గౌడ్ అధ్యక్షత వహించారు. క్రీడలను ప్రారంభించడానికి ముందు ముఖ్య అతిథులు ప్రముఖ క్రీడాకారుడు, హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చాంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి, క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహబూబ్నగర్, ఆదిలాబాద్ జట్ల మధ్య ఆటల పోటీలను ప్రారంభించారు.ఈ టోర్నమెంట్లో తెలంగాణలోని 10 ఉమ్మడి జిల్లాల వారీగా ఒక్కో జిల్లా నుంచి మెన్స్ ఉమెన్స్ రెండు జట్లు చొప్పున మొత్తం 20 జట్లు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండేళ్లలో రూ.800 కోట్లు క్రీడలకు కేటాయించిందని చెప్పారు. రాష్ట్రంలో క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లేందుకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. సెపక్ తాక్రా క్రీడకు



సంబంధించి బాల్స్ కొనుగోలు చేసేందుకు కొంత ఇబ్బందులు ఉన్నట్లు తెలిసిందని ఇందుకు సంబంధించి అట్టి క్రీడకు సంబంధించిన అసోసియేషన్ వారు తమకు నివేదిక ఇస్తే మలేషియా నుంచి బంతుల్ని తెప్పించేందుకు తప్పనిసరిగా కృషి చేస్తామన్నారు. క్రీడాకారులకు కావాల్సిన అన్ని సదుపాయాలని కల్పిస్తామని, క్రీడాకారులు అత్యుత్తమంగా రాణించి మెడల్స్ తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీలో మైదానాలను ఏర్పాటు చేసే దిశగా కసరత్తు చేస్తోందని చెప్పారు. ఇక వనపర్తి జిల్లాకు రూపాయలు 57 కోట్లతో స్పోర్ట్స్ స్కూల్ శాంక్షన్ చేయడం జరిగిందని చెప్పారు. వచ్చే ఏడాదికి వనపర్తి లో ఇండోర్ స్టేడియం అందుబాటులోకి తెచ్చే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఇటీవల కాలంలో విద్యార్థులు క్రీడలు నుంచి దూరం కావడం వల్ల మానసికంగా, శారీరకంగా అనారోగ్యం పాలవుతున్నారని, కాబట్టి తల్లిదండ్రులు పిల్లల్ని క్రీడల వైపు దృష్టి సాధించేలా ప్రోత్సహించాలన్నారు. క్రీడలు ఎంత ఎక్కువగా ఆడితే అంతగా ఆరోగ్య తెలంగాణను నిర్మించగలమని, అంతేకాకుండా విద్యార్థులను ఇతర చెడు వ్యసనాల వైపు మళ్లకుండా కాపాడగలమన్నారు. ఒక లక్ష్యాన్ని పెట్టుకొని దాన్ని సాధించేవరకు కష్టపడాలని, గత ఏడాది తెలంగాణ నుంచి పారా ఒలంపిక్స్ లో మెడల్ సాధించిన దీప్తి జీవాంజిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ వనపర్తి విద్యాపర్తి మాత్రమే కాదని క్రీడలకు కూడా నిలయమని అన్నారు. క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి వనపర్తి వారే కావడం, రాష్ట్ర క్రీడా మంత్రి కూడా ఉమ్మడి పాలమూరు జిల్లా వారే కావడం ఎంతో గర్వించదగిన విషయం అన్నారు. సీఎం రేవంత్ కూడా క్రీడల పట్ల చాలా మక్కువ ఉంటుందని, ఇక్కడే చదువుకొని ఇక్కడే అనేక క్రీడల్లో పాల్గొన్నారన్నారు. క్రీడాకారులకు ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా హైదరాబాద్లోని క్రీడా ప్రాధికార సంస్థకు వెళ్లి కలిస్తే ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. వనపర్తి జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ మంజూరు చేసిందని, అదేవిధంగా పెద్దమందడి, ఘనపూర్ మండలాలకు మినీ స్టేడియంలో శాంక్షన్ చేసిన సీఎంకు, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్కు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కేంద్రానికి సమీపంలో 9 ఎకరాల్లో క్రికెట్ కోసం స్థలాన్ని కేటాయించినట్లు కూడా ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని విద్యార్థులు చక్కగా చదువుకోవడమే కాకుండా, కొత్తగా ఆడుకొని అన్ని రంగాల్లో రాణించి రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. సెపక్ తాక్రా క్రీడల్లో రాణించి ఇన్కమ్ టాక్స్ విభాగంలో ఉద్యోగాన్ని సంపాదించిన ఘనపురం అమ్మాయి నవతను ఎమ్మెల్యే అభినందించారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని అందరూ క్రీడల్లో రాణించాలని తెలిపారు.కార్యక్రమంలో సెపక్తక్రా క్రీడల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జిల్లా క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సెపక్ థాక్రా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సెక్రెటరీ పబ్బ భాస్కర్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు న్యాయం కోసం పోరాడేదే ఎర్రజెండా



**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** అణగారిన ప్రజలకు న్యాయం కోసం పోరాడేదే ఎర్రజెండా అని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ అన్నారు. ఆదివారం పంజాబ్ రాష్ట్రం చండీగర్లో ఈరోజుసిపిఐ 25వ జాతీయ మహాసభల ప్రారంభం సందర్భంగా వనపర్తి సిపిఐ ఆఫీస్ వద్ద సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావ సమావేశం నిర్వహించారు. సంఘీభావం తెలుపుతూ ఆఫీస్ వద్ద అరుణ పతాకాన్ని జిల్లా కార్యవర్గ సభ్యురాలు మాజీ సర్పంచ్ కళావతమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో సిపిఐ కి వందేళ్ళ పోరాట చరిత్ర ఉందని, మరే పార్టీకి లేదన్నారు. స్వాతంత్ర్య పోరాటం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, ప్రత్యేక తెలంగాణ సాధన పోరాటంలో సిపిఐ కీలకపాత్ర పోషించిందన్నారు. దున్నేవాడికి భూమి, పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రుణమాఫీ, న్యాయమైన కూలి రైతుకు గిట్టుబాటు ధర నిరుద్యోగులకు ఉద్యోగం ఉపాధి కోసం పోరాడుతూ పేదల గొంతుకగా పనిచేస్తోందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలోపేదల కోసం చేసిందేమి లేకపోగా వారి హక్కులను హరించిందన్నారు.లేబర్ కోడ్లు తెచ్చి కార్మికులను, నల్ల సాగు చట్టాలు తెచ్చి రైతులను ఇబ్బందులు పాలు చేసిందన్నారు. ఇప్పుడు రైతులకు యూరియా ఇవ్వకుండా వేధిస్తోందన్నారు. పేదరికం నిరుద్యోగంతో ప్రజలు అల్లాడుతుంటే గుడుల పేరుతో మతం పేరుతో రాజకీయం చేస్తోందని ప్రజలు సంఘటితమై తిప్పి కొట్టాలన్నారు.వందేళ్ళపోరాట చరిత్ర కలిగిన సిపిఐ బిజెపికి వ్యతిరేకంగా పోరాడుతోందని ప్రజలు కలిసి రావాలని కోరారు.సిపిఐ 25వ జాతీయ మహాసభల స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకులపై పోరాటానికి సిద్ధం కావాలని కోరారు.జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ,కృష్ణవేణి, గోపాలకృష్ణ,జయమ్మ,చిన్న కుర్మయ్య,లక్ష్మీనారాయణ, శివ,వంశీ,శిరీష,శ్రీదేవి,భూమిక, తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు

**• సేవా గుణాన్ని చాటుకున్న ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి**



**ఉర్కొండ, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) :** మండలంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన, ఏ గ్రామంలో సమస్య వచ్చిన తనవంతుగా సహాయం చేస్తూ మరోసారి తన సేవ గుణాన్ని చాటుతూ అందరి అభిమానాన్ని తన సొంతం చేసుకుంటున్నారు బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి. నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండలంలోని జకినాలపల్లి గ్రామ పంచాయతీలో ఉన్న ఠాగూర్ తండా - అమ్మ పల్లి తండా వాసులు రెండు తండాల మధ్య రోడ్డు సరిగా లేకపోవడంతో సమస్యను కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతుకు జెసిబి ని ఏర్పాటుచేసి రోడ్డుకు రవాణా సౌకర్యం అయ్యే విధంగా కృషి చేయడం జరిగింది. తండావాసులు మాట్లాడుతూ వర్షాకాలంలో రవాణాకు నోచుకోని రోడ్డును ఎలాంటి పదవులు లేకున్నా మండలంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన సహాయం చేస్తూ సొంత నిధులతో ఎన్నో సేవా అభివృద్ధి కార్యక్రమాలకు సొంత నిధులతో పనులు చేస్తున్న ముచ్చర్ల జనార్దన్ రెడ్డికి రుణపడి ఉంటామని తండావాసులు తెలియజేయడం జరిగింది.

# ఏఎన్ఎంల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

**• సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు**

అచ్చంపేట, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో ఆశ్రమ పాఠశాల వసతి గృహాలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంలు గత ఏడు నెలల నుంచి వేతనాలు లేక పస్తులు ఉంటున్నారని ఏడు నెలల వేతనాలు వెంటనే ప్రభుత్వం విడుదల చేసి వారి ఖాతాలో జమ చేయాలని సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అచ్చంపేట పట్టణంలోని టీఎన్జీవో భవనంలో ఆశ్రమ పాఠశాల వసతి గృహాలలో పనిచేస్తున్న ఏఎన్ఎంల సమావేశము లలిత అధ్యక్షతన టిఎన్జీవో భవనంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 650 మంది ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లోని హాస్టల్స్ వసతి గృహాలలో పనిచేస్తున్న అని వారికి ప్రభుత్వము గత ఎనిమిది ఏళ్ల క్రితం ఉద్యోగాల్లోకి తీసుకోవడం జరిగిందని వారికి సరైన సమయంలో వేతనాలు ఇవ్వకపోవడం తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ ప్రభుత్వ ఉద్యోగులకు ఒక తీరు కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ పని చేసే ఉద్యోగులకు ఒక తీరా ఇచ్చే వేతనాల్లో కూడా సమతుల్యత పాటించరా పోటీ ఉద్యోగులతో పాటు జీతాలు ఎందుకు ఇవ్వరని వారు ప్రశ్నించారు. ఈ దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు పనికి దగ్గర పారితోషికాలు ఇవ్వాలని చెప్పి చెబుతున్న రాష్ట్రంలో ఉండే రాజకీయ అధికార పక్షంలో ఉన్న రాజకీయ నాయకులు పాటించకపోవడం వారితో వెట్టిచాకిరి చేయించుకోవడం దుర్మార్గమని వారు అన్నారు ఇప్పటికైనా సెకండ్ హాస్టల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంల సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని వారి పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా సహాయ కార్యదర్శి ఎం. శంకర్ నాయక్ వాసన పాఠశాల




డైలీ వైస్ వర్కర్స్ యూనియన్ నాయకులు భరత్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మల్లేష్ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శివ ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంలు నాగమణి లలిత కవిత అనిత రుక్మిణి రాధిక తదితరులు పాల్గొన్నారు.

# దేశ హితమే ప్రధాని మోడీ అభిమతం

**• అందరం అండగా నిలుద్దాం**
**• ఎంపీ అరుణ**

**నారాయణపేట బ్యూరో, సెప్టెంబర్ 22 (జనం సాక్షి) :** దేశ హితమే ధ్యేయంగా ప్రధాని నరేంద్రమోడీ ముందుకు సాగుతున్నారని ప్రధానికి అందరం అండగా నిలవాలని పాలమూరు ఎంపి డి కే.అరుణ కోరారు. ఆదివారం సేవా పక్షోత్సవాలలో భాగంగా నారాయణపేట మండలం తిర్మలాపూర్ గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వచ్ఛ బారత్, సేవా పక్షోత్సవాలలో పాల్గొని పరిశుధ్య కార్మికులను శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వార్డులో మనవంతుగా పరిసరాల పరిశుభ్రత పాటించాలనీ అన్నారు. ప్రధాని మోడీ జన్మదినం నుంచి అక్టోబర్ 2 వరకు ఈ సేవా పక్షోత్సవాలు జరుగుతాయని తెలిపా రు.ఈనెల 25న దిన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి రోజున మేధావుల సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సేవా పక్వాడ ప్రోగ్రాంలో భాగంగా ప్రధాని మోడీ స్వస్త్ నారి శ్వాశక్త్ పరివార్ కార్యక్రమం తీసుకొచ్చార న్నారు.మహిళలు ఆరోగ్యాం గా ఉండాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్ర మం తీసుకొచ్చిందన్నారు.మహిళలు ఆరోగ్యాంగా ఉంటే నే కుటుంబం



ఆరోఘ్యంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమం మీ పక్క గ్రామము కోటకొండలో పరీక్షలు నిర్వహిస్తున్నారని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి, జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు పి.శ్రీనివాసులు, జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్,ఉపాధ్యక్షుడు కంచే శ్రీనివాసులు,జిల్లా ప్రధాన కార్యదర్శులు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్,డి.తిరుపతి రెడ్డి,మండల బిజెపి అద్యక్షులు జ్యోతి సాయి బన్న మండల,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పాలమూరు యూనివర్సిటీలో ఏబీవీపీ విజయోత్సవం




**మహబూబ్నగర్ బ్యూరో, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్సియు) విద్యార్థి సంఘాల ఎన్నికల్లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) ఘనవిజయం సాధించిన సందర్భంగా, నేడు పాలమూరు యూనివర్సిటీ ఏబివి పి, శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన పాలమూరు యూనివర్సిటీ ఏబివిపి కార్యదర్శి రవితేజ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ జరిగినా విద్యార్థి సంఘాల ఎన్నికల్లో చివరికి విజయం ఏ బి వి పి కే దక్కుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహా కార్యదర్శి భాను కార్యకర్తలు ఆదిత్య రిషి మహేందర్ ప్రణయ్ చరణ్ పాల్గొన్నారు.


## ప్రభుత్వ పతకాలను సద్వినియోగం చేసుకోవాలి

**• ఎంపీ డికె అరుణ**



**నారాయణపేట బ్యూరో, సెప్టెంబర్ 22 (జనం సాక్షి) :** ప్రభుత్వ పతకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాలమూరు ఎంపి డికె అరుణ అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ముగ్గురికి ఆమె సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. నారాయణపేట మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన భీంశప్ప కు 23 వేల 5వందలు, కొల్లంపల్లికి చెందిన అనంతమ్మకు 22 వేల 5వందలు, ఊట్కూర్ మండలం పెద్దపోర్లకు చెందిన సాయమ్మ కు9వేల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అరుణ మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ పతకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల మంజూరుకు సహకరించి అందజేసిన ఎంపికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి, జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు పి. శ్రీనివాసులు, జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్,ఉపాధ్యక్షుడు కెన్చే శ్రీనివాసులు,బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,సీనియర్ నాయకుడు రఘువీర్ యాదవ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శులు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్,డి.తిరుపతి రెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్య రఘుపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మరియంపూర్లో పడకేసిన పారిశుద్ధ్యం



**న్యాల్కల్, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) :** దాదాపు 600 పైచిలుకు జనాభా, 530 గురు ఓటర్లు, 8వార్డులు గల మండలంలోని మరియు పూర్ పల్లె గ్రామంలో పారిశుద్ధ్యం లోపించడంతో స్థానిక ప్రజానీకం దుర్వాసనతో అవస్థలు పడుతున్నారు. జనసంచార ప్రదేశాలు, ఆధ్యాత్మిక నిలయాలు, విద్యాసంస్థలు, పలు ప్రభుత్వ కార్యాలయాలు, తదితర ప్రదేశాల్లో పారిశుద్ధ్యం లోపించడంతో స్థానికులు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలు, విజయదశమి పర్వదినం సమీపిస్తున్న గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రతను మెరుగుపరిచేందుకు అధికారం యంత్రాంగం ఎంత మాత్రం దృష్టి సారించడం లేదని, త్రాగునీటి సమస్య సైతం ఇబ్బందిగా మారిందని వాపోయారు. అధికారులు దృష్టి సారించి గ్రామంలో నెలకొన్న అపరిశు భ్రతను మెరుగుపరచాలని, సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు.

# నేటి నుండి దేవి నవరాత్రి మహెూత్సవాలు

**• విద్యుత్ దీపాలతో అలంకరించిన ముమ్మాదేవి ఆలయం**
**• ప్రతిరోజు దేవాలయంలో వివిధ కళాకారులచే భజన కీర్తనలు**

**రాయికోడు, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) :** మండల కేంద్రమైన రాయికోడు లోని శ్రీ ముమ్మాదేవి ఆలయంలో ఈనెల 22 నుండి అక్టోబర్ 2 విజయదశమి దసరా పండుగ వరకు అమ్మవారి నవరాత్రి మహెూత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో అమ్మవారి దేవాలయం వద్ద అలంకరణ చేశారు.దేవాలయంలో ప్రతిరోజు ఉదయం 6:30 గంటలకు సుప్రభాత సేవతో అమ్మవారి మేలుకొలుపు,అభిషేకం, అలంకరణ సేవ,మహా నైవేద్యం,ఉదయం 11 గంటలకు మంగళహారతి తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమం జరుగుతుందని ఆలయ అర్చకులు సకరామ్ జోషి,సందీప్ జోసిలు తెలిపారు.ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటలకు అమ్మవారి స్వరూపం అగు శ్రీ చక్రమునకు కుంకుమార్చన,హారతి తీర్థ ప్రసాదాలు వితరణ జరుగుతాయన్నారు.

**వివిధ రూపాలలో భక్తులకు దర్శనం ఇవ్వనున్న అమ్మవారు..**

మండల కేంద్రమైన రాయికోడ్ లోని శ్రీ ముమ్మాదేవి ఆలయంలో నిర్వహించనున్న దేవి నవరాత్రి మహెూత్సవాలలో భాగంగా ప్రతిరోజు వివిధ రూపాలలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. మొదటిరోజు ఈనెల 22న శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. 23న శ్రీ రాజరాజేశ్వరి దేవిగా, 24న శ్రీ గాయత్రీ దేవిగా,25న శ్రీ అర్ధనారీశ్వర అవతారం గా,26న శ్రీ అన్నపూర్ణాదేవిగా,27న శ్రీ లలితా దేవిగా,28న శ్రీ మహాలక్ష్మి దేవిగా, 29న శ్రీ సరస్వతి దేవిగా, 30న శ్రీ మహంకాళి దేవిగా, అక్టోబర్ 1న శ్రీ దుర్గాదేవిగా, అక్టోబర్ 2 విజయదశమి రోజున శ్రీ ముమ్మాదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు అర్చకులు తెలిపారు.

**ప్రతిరోజు వివిధ కళాకారులచే భజన కీర్తనలు..**

దేవీ నవరాత్రి మహెూత్సవాలలో భాగంగా ముమ్మాదేవి ఆలయంలో ప్రతిరోజు వివిధ గ్రామాల కళాకారులఛే భజన కీర్తనలు,పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈనెల 30న రాత్రి పది గంటల నుండి



మహా కళాకారులచే సంగీత దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రతిరోజు దేవాలయంలో అన్నప్రసాద కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు.అక్టోబర్ 1న మహా అన్నప్రసాద కార్యక్రమం,అదేరోజు సాయంత్రం 6 గంటలకు నుండి రాయికోడు గ్రామ పురవీధుల గుండా అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు.వివిధ గ్రామాలలోని భక్తులు,భజన మండలి సభ్యులు, ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.



## యూరియా కొరత రాకుండా చూడాలి

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**పరకాల, సెప్టెంబర్ 21 (జనం సాక్షి):** రైతులకు అవసరమైన యూరియా సమయానికి అందుబాటులో ఉంచి, కొరత లేకుండా చూడాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఆదివారం రోజున వ్యవసాయ శాఖ అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని రైతులకు యూరియా కొరత తలెత్తకుండా చూడాలని, రైతులకు అవసరమైన యూరియా ఎరువు సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలాల వారీగా డిమాండ్ కు అనుగుణంగా సరఫరా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. టోకెన్ పద్ధతిలో స్టాక్ ను బట్టి రైతులకు యూరియా బస్తాలు అందించాలని, ఇప్పటికే మనకు రావాల్సిన కోట వచ్చిందని, రైతులకు అవసరమైన యూరియా సకాలంలో పంపిణీ చేయాలని అన్నారు. కొందరు నాయకులు రాజకీయ లబ్దికోసం యూరియా పై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.

# దారులు గిట్లున్నయ్.. మా పల్లెకు పోవుడెట్ల!

- యాడాది నుంచి గీ రోడ్లు ఓల్లు పట్టించుకుంటలేరు
- సర్పంచులైతే లేనే లేరు.. ఎలచ్చన్లు లేవు.
- ఊరి సమస్యలు ఓల్లకు చెప్పల్నేమో ఏమో!





**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** ఓ కాక ఏం చేస్తున్నవ్ అంత మంచిగున్నద, ఆ ఏం చేస్తున్న ఏం పని లేదు. పోనీ చేన్లకన్న పోదాం అంటే రోజు ఆనలే పడ్తున్నయ్ చేనంత ఆన లీళ్ళతోని బుర్ద బుర్ద అయ్యింది. పోనీ ఎటన్న ఊరికి పోదామంటే మన ఊర్ల్య రోడ్లన్ని మొన్న పడ్డ ఆనలకు మొత్తం కోస్క పోయి కొట్టుకు పోయినయ్ బండ్ల మీద పోతేనైతే ఆ లొందలల్ల పడితే మన బొక్క లు ఇరిగి పోవుడు పక్క. అందుకే యాడ్కి పోక గిట్ల ఈ చెట్టు సౌతరు కింద కూసున్న ఏం చెప్పినవ్ కాక నువ్వన్నది నిజమే ఏం సమజ్ పడతలేదు. మన పల్లెనే కాదు, అన్ని పల్లెలల్ల గిట్లనే ఉన్నది. అని ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం అన్ని పల్లెల్లో ప్రజలు అక్కడక్కడ కూసిండి గిప్పుడు మన పల్లెల పరిస్థితి ఎట్లా అని ముచ్చటించుకుంటున్న సందర్భాలు నెల కొంటున్నాయి. మొన్న పడ్డ ఆనలకు ఎటూ పోరాకుంట అనలకు రోడ్లన్ని సత్రోల్ ఐనయ్ పెద్ద పెద్ద లొందలు పడి యాడికి పోరాకుండ రారాకుంట ఐపోయింది. య్యాన్నార్థం నుంచి ఊర్ల రోడ్లన్ని ఖరాబ్ ఐన ఓల్లు పట్టించుకుంట లేరు. ఊర్ల సర్పంచ్లకైన చెప్దాం అంటే ఆళ్ళు దిగి పోయింద్రు. సర్కారేమో ఆ సర్పంచ్ ఎలచ్చన్లు గిప్పట్ల పెట్టేటట్టు లేదు. అటు సర్పంచులు లేక ఎలచ్చన్లు లేక అంత ఆగమాగం ఐతున్నది. రోడ్లన్ని కోసుకపోయి లొందలు, బుర్ధ తోటి నిండి పోయినయ్ దీంతోటి ఊర్లల్ల ఉండేటోల్లకు మస్తు పరేషాన్ పారేషాన్ ఔతున్నది యాడికైన ఎల్లం పోదామనుకుంటే రోడ్ల మీద ఉన్న లొందల్తోటి యాడన్న పడ్తే పరేషాన్ అని ఎటూ పోతలేరు . పోనీ బస్సులల్ల పోదామంటే ఆ బస్సులు ఆనాకాలం ల యాడికి అత్తయో యాడికి రావో ఏం చెప్ప రాకుంటున్నది. గిట్ల పల్లెలల్ల అవస్థలు ఉన్నయ్. మరి గిప్పుడైన జిల్లా పెద్ద ఆపీసర్లు జెర పట్టించుకుని ఖరాబ్ ఐన రోడ్లను మంచిగ చెయ్యాలని, గట్లనె సర్పంచ్ ఎలచ్చన్లను జల్దిన పెట్టి ఆళ్ళ



# సమస్యల వలలో కొప్పూరు

- తలనొప్పిగా మారిన అపరిశుభ్రత



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 21(జనం సాక్షి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొప్పూరు గ్రామం ప్రస్తుతం అనేక సమస్యలతో అల్లాడుతోంది. ముఖ్యంగా పరిశుభ్రత లోపం ప్రజలకు తలనొప్పిగా మారింది. గ్రామంలోని వాటర్ ట్యాంక్ చుట్టూ గడ్డి పెరిగి, నీళ్లు నిల్వ ఉండటం వల్ల దుర్వాసనతో పాటు దోమల బెడద పెరిగింది. రోజూ వందలాది మంది మహిళలు,వృద్ధులు ఇక్కడి నుంచే తాగునీరు తీసుకెళ్తున్నా,చెత్త పేరుకుపోవడం పందులు,కుక్కలు తిరగడం వల్ల ఆ ప్రదేశం పూర్తిగా అస్వచ్ఛంగా మారింది.నీళ్లు తెచ్చుకోవాలంటేనే భయం వేస్తోంది అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం మరో పెద్ద సమస్య రోడ్లపై చెత్త పేరుకుపోయి,దోమల బెడద రోజురోజుకీ పెరుగుతోందని వారు చెబుతున్నారు.అలాగే వీధి దీపాలు లేకపోవడం వల్ల రాత్రిళ్లు రహదారులపై నడవడం ప్రమాదకరంగా మారిందని,పైగా కుక్కల భయంతో పిల్లలు,మహిళలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.


గ్రామ సర్పంచ్ లేకపోవడం పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకపోవడం వల్ల మా సమస్యలు ఎవరికి చెప్పాలో తెలియడం లేదు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంచాయతీ కార్యదర్శి ఎప్పుడు వస్తాడదో,ఎప్పుడు పోతాడో మాకు తెలియదు మా విన్న పాలు వినే వారు లేర?అని గ్రామ ఎవరికి చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. అధికారులు నాయకులు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని చెబుతున్నా కొప్పూరు గ్రామంలో మాత్రం పరిస్థితి పూర్తిగా విరుద్ధంగా ఉందని వారు ఆరోపించారు. గ్రామ సమస్యలను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలి అని పై అధికారులను గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## స్వచ్ఛంద సంస్థకు బెస్ట్ సోషల్ యాక్టివిటీ అవార్డు

- అటవీ గ్రామాల్లో అరుదైన అవార్డు
- పై చదువులు పక్కనపెట్టి సమాజ సేవ మార్గం



**కాటారం సెప్టెంబర్ 21 (జనం సాక్షి ) :** మండల కేంద్రం చెందిన స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాకులు కొట్టే సతీష్ కరోనా కాలం నుండి ప్రజలకు ఆ సంస్థ సభ్యులు ప్రజలకు సేవలందిస్తూ నిత్యం ఏదో ఒక కార్యక్రమం చేస్తా ఉన్నారు. వీరి సేవల గుర్తిస్తూ అవార్డు ఇచ్చారు. మారుమూల ప్రాంతం ప్రజల సేవలను చేసేవారు ఉండరు, కానీ ఈ సంస్థ ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈ ప్రాంతంలో వెలుగుతుంది. కరోనా సమయంలో ప్రజలు ప్రాణ భయంతో ఇబ్బంది పడుతున్న సమయంలో ప్రజలకు వెన్నంటుండి కార్యక్రమాలు చేశారు. సహజంగా ప్రాణ భయంతో అవగాహన లేక భయపడుతున్న సమయంలో ఈ ప్రోగ్రాం చేయడం చాలా గొప్పతనం అందుకే గుర్తించారు. ఇలాంటి వారు మిగతావారు కూడా సమాజ సేవ ప్రజలకు అవగాహన కల్పించడం ప్రజల భయాన్ని తీసివేయడం గొప్ప కార్యక్రమం, సతీష్ విద్యావంతుడు అయినా కూడా ప్రజల కొరకు తాపత్రయపడుతూ ఈ ప్రోగ్రాం చేయడం ప్రజలు అభినందనలు తెలపాలి , యువత ఇలాంటి ప్రోగ్రాములు చేస్తే ప్రజల్లో ఒక అవేర్నెస్ వస్తుంటది, ఈ సంస్థలో ఈ ప్రాంతంలో చదువుకున్న బిడ్డలు అందరు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. స్వచ్ఛంద సంస్థ విషయాలు అందరికీ తెలిపి ఈ ప్రాంతంలో విద్యావంతులుగా ఉన్నత ఉద్యోగులు ఉన్నవారికి తెలియజేసి సహాయం అందించే విధంగా అందరి సహకారం ఉండాలని కోరుకుంటున్నారు.



## సీఎం సహాయనిధి పేదలకు వరం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**చిట్యాల/మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేద నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 69 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ 16 లక్షల 50 వేల విలువైన చెక్కులను మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేద నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# లబ్దిదారుల ఎంపికలో అక్రమాలు సిగ్గుచేటు

- ప్రజాపాలనని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- పార్టీలకతీతంగా నిరుపేదలకు న్యాయం చేయాలి
- ధర్మ సమాజ్ పార్టీ హన్మకొండ జిల్లా కన్వీనర్ మైదం రవి మహారాజ్
- అఖిలపక్షం ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరణ



**ఆత్మకూరు, సెప్టెంబర్ 21 (జనం సాక్షి):** ప్రజా పాలన అని చెప్పుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అన్యాయం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకే సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అర్హులకు అన్యాయం చేస్తుందని ధర్మ సమాజ్ పార్టీ హన్మకొండ జిల్లా కన్వీనర్ మైదం రవి అన్నారు.ఆదివారం నాగయ్య పల్లె గ్రామంలో అర్హులైన నిరుపేదల నుండి అఖిలపక్షం ఆధ్వర్యంలో వివిధ సంక్షేమ పథకాలకు దరఖాస్తులు స్వీకరించారు.నాగయ్య పల్లె గ్రామం తో పాటు అన్ని మండలంలోని అన్ని గ్రామాలలో అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరించి ఎంపీడీవో, జిల్లా కలెక్టర్,ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు.అఖిలపక్ష నాయకులతో కలిసి నిరుపేదలు నివసిస్తున్న గుడిసెలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం కాంగ్రెస్ పార్టీ వారికి పథకాలు దక్కుతున్నాయని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని ఇది భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యస్ఫూర్తి కి విరుద్ధమని ఇప్పటికైనా అనర్హుల పేర్లు తొలగించి అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు పాడి గేదెల పథకంతో పాటు వివిధ పథకాలను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్, గ్రామ అధ్యక్షుడు మాదాసి సుధాకర్, బిజెపి గ్రామ అధ్యక్షుడు పోగుల యాదగిరి, మాజీ సర్పంచ్ మాదాసి సాంబయ్య, డీఎస్పీ మండల నాయకుడు మాదాసి రాజులతో పాటు బాధితులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు చేస్తే ఖబర్దార్

- కాంగ్రెస్ పార్టీ నాయకులు రమణ రెడ్డి, క్రాంతికి ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్ హెచ్చరిక
- దమ్ముంటే అంబేద్కర్ సెంటర్లోనే తేల్చుకుందాం రండి....
- పార్టీలకతీతంగా ప్రజల కోసం పోరాడుతా!



**ఆత్మకూరు, సెప్టెంబర్ 21 (జనం సాక్షి):** సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలకు దక్కాలని పోరాడుతున్న తనపై కాంగ్రెస్ పార్టీ నాగయ్యపల్లి గ్రామ అధ్యక్షుడు నేరెళ్ల రమణారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకుడు గుండాల క్రాంతి అసత్య ఆరోపణలు చేస్తున్నారని వాటిని నిరూపించ కపోతే చెప్పుతో కొడతానని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ హెచ్చరించారు.ఆదివారం మండలంలోని నాగయ్య పల్లి గ్రామంలో ఆయన మాట్లాడు తూ ఇందిరమ్మ ఇండ్లు,ఎస్సీ కార్పొరేషన్ రుణాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దక్కించుకుంటూ అర్హులైన పేదలకు అన్యాయం చేస్తున్నారని బాధితులతో కలిసి ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తే జీర్ణించుకోలేక అంబేద్కర్ విగ్రహం పేరిట డబ్బులు వసూలు చేశానని,అసైన్డ్ భూముల కోసం పేదల వద్ద డబ్బులు తీసుకున్నట్లు అసత్య ఆరోపణలు చేస్తున్నారని దమ్ముంటే అంబేద్కర్ సెంటర్లో బహిరంగ చర్చకు వచ్చి ఆరోపణలు రుజువు చేయాలని సవాల్ విసిరారు.మీలా మనువాద పార్టీలో పనిచేసే బానిసను కాదని కమిట్మెంట్తో లాభాపేక్ష లేని ప్రజాసంఘాల నాయకుడిగా నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్నానని, నేనంటే ఏంటో జిల్లా ప్రజలకు తెలుసునని ఆయన వారినుద్దేశించి స్పష్టం చేశారు.మీలా గతంలో గ్యాస్లు ఇప్పిస్తానని, సంక్షేమ పథకాలు ఇప్పిస్తానని తాను ఎవరి వద్ద డబ్బులు తీసుకోలేదని ఒకవేళ తాను ఎవరి వద్దనైన డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధంగా ఉన్నానని హెచ్చరించారు. మీరు ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లను గుంట జాగలేని నిరుపేదలను, వితంతు,ఒంటరి మహిళలను అత్యంత నిరుపేదలను ఎంపిక చేయాల్సి ఉండగా గుండాల క్రాంతి తో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు దక్కించుకున్నారని, అదేవిధంగా పాడి గేదెల రుణాలు ఐదుగురు కాంగ్రెస్ పార్టీ నాయకులకే దక్కాయని ఇది నిజం కాదా? అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్,గ్రామ అధ్యక్షుడు మాదాసి సుధాకర్, మాజీ సర్పంచ్ మాదాసి సాంబయ్య, మాజీ వార్డ్ మెంబర్ బోడోల సాంబయ్య మహిళా నాయకులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 21(జనంసాక్షి) :** జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో జిల్లాస్థాయి అధికారులందరూ ఎస్ఎస్ తాడ్వాయి మండలం లోని మేడారం లో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లలలో నియమించబడి క్షేత్రస్థాయిలో ఉండటం వలన ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. వచ్చే సోమవారం యథావిధిగా జిల్లా కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో వెల్లడించారు.

# ఐహెచ్ఎంలో యువ ప్రతిభకు సత్కారం

**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ హైదరాబాద్ (ఐహెచ్ఎం) 4వ సీజన్ బడ్డింగ్ ఈవెంట్స్ నిర్వహించింది. ఇందులో నేషనల్ బడ్డింగ్ ప్రొఫెషనల్ కాంపిటీషన్ (మేనేజర్), నేషనల్ బడ్డింగ్ చెఫ్ పోటీలు ఉన్నాయి. పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ ఇనిస్టిట్యూట్ దేశంలో మూడో అత్యుత్తమ విద్యా సంస్థగా గుర్తింపు పొందింది. నాలుగు రోజులు సాగిన ఈ కార్యక్రమం ఈ రోజు ముగిసింది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఐహెచ్ఎం, ఎస్హెచ్ఎం, ప్రైవేట్ హాస్పిటాలిటీ ఇనిస్టిట్యూట్స్ నుంచి వచ్చిన 8 జట్లు బడ్డింగ్ ప్రొఫెషనల్ కాంపిటీషన్లో, 13 జట్లు బడ్డింగ్ చెఫ్ కాంపిటీషన్లో పాల్గొన్నాయి. ఈ ఉత్సవంలో ఐహెచ్ఎం హైదరాబాద్ మాజీ విద్యార్థి, కలినరీ అకాడమీ ఆఫ్ ఇండియా డైరెక్టర్, ప్రిన్సిపాల్ చెఫ్ సుధాకర్ ఎన్ రావు, తాజ్ డెక్కన్ ఫుడ్, బేవరేజ్ మేనేజర్ అనిర్బన్ కుందు, ఐహెచ్ఎం హైదరాబాదు ప్రిన్సిపాల్, మెంబర్ సెక్రటరీ సంజయ్ ఠాకూర్, ఐహెచ్ఎం హైదరాబాదు హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ రచనా అగాశే, పునీత్ రజ్దాన్ పాల్గొన్నారు. నేషనల్ బడ్డింగ్ ప్రొఫెషనల్ (మేనేజర్) 2025 విభాగంలో వివిధ పరిశ్రమలకు చెందిన విద్యార్థులు ప్రాధాన్యత కలిగిన ఈవెంట్లలో సృజనాత్మకత, ఆపరేషనల్ నైపుణ్యాలను పరీక్షించుకున్నారు. ఈ ఈవెంట్లలో ఆన్లైన్ టెస్ట్, పిచ్అరెస్ట్ ఎఫ్,బీ బిజినెస్ ప్లాన్, ఎస్ఓపీవో డిటెక్టివ్ లోపాలను గుర్తించడం, సరిచేయడం, ఫ్లోరెస్క్ – ఇకెబానా పోటీ, ఫ్రంట్ డెస్క్ షోడౌన్ – సర్వీస్ రికవరీ స్కిల్స్, టేకఆఫ్ – ప్రొడక్ట్ లాంచ్ పోటీ, హోటల్ ఎకోథాన్ – డిజిటల్ జూనియర్ సూట్ డిజైనింగ్, సెల్ మీ థిస్ పెన్ – సేలింగ్ టాక్టిక్స్, హసిల్ – కాక్టెయిల్ తయారీ పోటీలు ఉన్నాయి. ఈ ఈవెంట్లలో స్కోర్ల ఆధారంగా అత్యుత్తమ అభ్యర్థులకు మిస్టర్ బడ్డింగ్ ప్రొఫెషనల్ (మేనేజర్), మిస్ బడ్డింగ్ ప్రొఫెషనల్ (మేనేజర్) గౌరవ టైటిల్స్ ఇవ్వబడ్డాయి. బడ్డింగ్ చెఫ్ పోటీలో వివిధ వంటశైలులు, థీమ్లలో రౌండ్లు నిర్వహించారు. ఇవి భారతీయ వంట కళలో ఉన్న విద్యార్థుల ప్రతిభను వెలికితీశాయి. ముఖ్యంగా ప్రాంతీయ భారతీయ ఆథెంటిక్ వంటకాలు, ఇంటర్నేషనల్ సర్ప్రైజ్ బాస్కెట్, కేక్ డెకరేషన్ పోటీలు జరిగాయి. ఈ కఠినమైన పోటీలు వంటకాలో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం, ఒత్తిడిలో పని చేయగల సామర్థ్యాన్ని పరీక్షించాయి. చివరగా నేషనల్ బడ్డింగ్ చెఫ్ 2025 చాంపియన్ టీమ్ ను ప్రకటించారు.

# మహమ్మద్‌గౌస్‌పల్లిలో కారు బీభత్సం





**మల్లంపల్లి సెప్టెంబర్ 21 (జనం సాక్షి) :** మహ్మద్ గౌస్ పల్లి గ్రామంలో కారు అదుపు తప్పి మూడు బైకులను ఢీకొట్టడం జరిగింది. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు దీనికి గల కారణం వర్షం పడుతున్న సమయంలో రేలకుంట నందిగామ రోడ్ వైపు నుండి టూ ద్విచక్ర వాహనం పై వస్తున్న వ్యక్తి. ఎదురుగ వస్తున్నా కారుని గమనించకుండా సడన్గా రోడ్డు దాటడం తో ములుగు నుండి హన్మకొండ వైపు వెళ్తున్న నా కారు సడన్ బ్రేక్ వేయడం వల్ల వేగం నియంత్రణ లోకి రాకుండా 100 మీటర్ల దూరంలో పల్టీలు కొట్టింది.వర్షం కారణంగా రోడ్డు పక్కన పార్కింగ్ చేసి ఉన్న టూ వీలర్స్ ని డికొనడం జరిగింది.కారు కూడా పూర్తిగా ద్వాంసం అయి పల్టీ కొట్టింది. కారు నడుపుకున్న వ్యక్తి ఏటూరు నాగారం వాస్తవ్యుడు ప్రవీణ్ కుమార్ అని చెప్పినాడు. ఈరోడ్డు ప్రమాదంలో మూడు ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి.

జనంసాక్షి www.janamsakshi.org
సోమవారం
22 సెప్టెంబర్ 2025

## సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలో మొదటి స్థానం

- మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) : సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే ముందు ఉన్నదని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలో ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ , దివ్యాంగుల జీవన భృతి చెక్కులు, మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలోని 7 మండలాలకు చెందిన 425 మంది మహిళలకు 3 కోట్ల 98 లక్షల 95 వేల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. దివ్యాంగుల జీవనో వృత్తి క్రింద 4 గురికి ఒక్కొక్కరికి 50,000 చొప్పున 2 లక్షల రూపాయలు, సీఎం రిలీఫ్ ఫండ్ కింద 1 కోటి 22 లక్షల రూపాయలు పంపిణీ చేశారు. అలాగే హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఇప్పటివరకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 3 వేల మందికి 13 కోట్ల 31 లక్షల చెక్కులను పంపిణీ చేయటం జరిగిందని తెలిపారు. పిల్లలకు విద్య, వైద్యం, రోడ్లు, వంతెనలు, కరెంటు విషయంలో హుజూర్ నగర్ ను నెంబర్ వన్ స్థానంలో ఉంచుతానని, మహిళలకు సంబంధించిన అన్ని పథకాలలో వారిని భాగస్వామ్యం చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ లు, అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ కె.నరసింహ



సూర్యాపేట ప్రతినిధి, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) : శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల 30వ తేదీ వరకు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ కె.నరసింహ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహిస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు.సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, అసత్యాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు.చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ యాక్ట్ ప్రకారం చర్యలు తప్పవని అన్నారు.డీజెలు ఉపయోగించవద్దన్నారు.

## పాలమూరు ప్రజలను వణికిస్తున్న చిరుతలు

- వారం కిందటే ఒక చిరుత పట్టివేత
- నిన్న ఇంకోటి బయటికి..



మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) : మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో గత నెలన్నర రోజుల నుంచి చిరుత పులులు సంచరిస్తుండటంతో మహబూబ్ నగర్ పట్టన ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. గత ఐదు రోజుల కిందట వీరన్న పేట్ ప్రాంతంలో ఫారెస్ట్ అధికారులు ఎర్పాటు చేసిన బోనులో ఎట్టకేలకు ఆడ చిరుత చిక్కడంతో ను బంధించి జూ పార్క్ కు తరలించారు. దింతో పులి బాధ తప్పిందని మహబూబ్ నగర్ ప్రజలు అంతా ఓక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. అయితే నిన్న సాయంత్రం పులి మరోసారి జిల్లా కేంద్రం లోని తిరుమల దేవుని గుట్ట ప్రాంతంలో బండరాయి పై తచ్చడంతో మరోమారు పాలమూరు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు..మహబూబ్ నగర్ పారెస్ట్ అధికారులు బోనులో చిక్కిన చిరుతని పట్టుకుని ఇంకా చిరుతలు లేవు ఎలాంటి భయాందోళనకు చేందవద్దని చెప్పిన మరో చిరుత తచ్చాడటంపై అధికారుల తీరుపై విమర్శకులు వినిపిస్తున్నాయి.

## గెల్లి రవి కుటుంబానికి ప్రజా జీవితంలో మంచి భవిష్యత్

- గెల్లి అప్పారావు దంపతుల మరణం చాలా బాధాకరం
- వారి సేవలను ప్రశంసించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) : డిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి రవి అర్చన కుటుంబానికి ప్రజా జీవితంలో మంచి భవిష్యత్తు ఉందని రాష్ట్ర ఇరిగేషన్ సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణం లో అనారోగ్య కారణాల చేత రోజుల వ్యవధిలో మృతి చెందిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గెల్లి అప్పారావుఅరుణ దంపతుల చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులైన డిసిసి కార్యదర్శి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ గెల్లి అప్పారావుతో ఉన్న సన్నిహితం గుర్తు చేసుకున్నారు. వ్యాపార రంగంలో, సేవా రంగంలో గెల్లి అప్పారావు కుటుంబం చేసిన సేవలను కొనియాడారు. గెల్లి అప్పారావు కుటుంబానికి అన్ని విషయాలలో అండదండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గెల్లి రవి అర్చన కుటుంబ సభ్యులు, పలువురు కాంగ్రెస్ నాయకులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిది



వనపర్తి టౌన్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) : నైతిక విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిదని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో 11వ అంతర్ జిల్లా సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్ సెపక్ తాక్రా చాంపియన్షిప్ క్రీడా పోటీలకు శివసేన రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ క్రీడలకు వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస గౌడ్ అధ్యక్షత వహించారు. అనంతరం టియుడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ జిల్లా అధ్యక్షుడు మాధవరావు ను ఆప్యాయతగా ఆలింగనంతో పాటు కరచాలనం చేసి ఆయనతో ముచ్చటించారు. ఇటీవల నూతనంగా అధ్యక్షుడిగా బాధ్యతగా తీసుకున్న మాధవరావును ఆయన శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టులు నిరంతర శ్రామికులని, ప్రభుత్వాలు చేస్తున్న తప్పిదలను ఎత్తిచూపుతూ ప్రజలకు ప్రశ్నించే గొంతుకలుగా నిలబడుతుండడం చాలా గర్వకారణమని అన్నారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తో పాటు భాస్కర్ గౌడ్, భాస్కర్ రెడ్డి, గట్టు వెంకన్న, ఉప్పల భాస్కర్, జగదీశ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గొప్ప గాంధేయవాది కొండా లక్ష్మణ్ బాపూజీ

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్‌చెరు, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) : తొలి మలి దశ ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప గాంధేయవాది కొండా లక్ష్మణ్ బాపూజీ అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని బాపూజీ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మూడు తరాలపాటు అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. జాతికి వారు చేసిన సేవలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సమన్నత లక్ష్యంతో పటాన్చెరులో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన అదృష్టం తనకు దక్కిందన్నారు. బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాయ్ కాడి విజయ్ కుమార్, అశోక్, కంకర సీనయ్య, వెంకటేష్, రుద్రారం శంకర్, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి రఘురాములు, ధర్మచంధ్, పశుపతి, గీతా వెంకట్, మధు, లక్ష్మణ్, కృష్ణ, వర ప్రసాద్, రాములు, పట్టణ నాయకులు, కార్యకర్తలు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



శామీర్‌పేట, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) : ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. మండల కేంద్రం మూడు చింతలపల్లికి చెందిన గంగాపురం విద్య అనారోగ్యానికి గురై చికిత్స పొందారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ. 2 లక్షలు మంజూరైన ఎల్ వో సి పత్రాన్ని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి చేతుల మీదుగా విద్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిటి పెన్నిదని, లబ్ధిదారులు ముఖ్యమంత్రి సహాయ నిధిని సక్రమంగా సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, నాయకులు వంగ వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఎంచుకున్న రంగాల్లో తల్లిదండ్రులు ప్రోత్సహించాలి

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




రాజేంద్రనగర్, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) : విద్యార్థులు బాల్య దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని రాణించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎస్.కె.ఎస్. స్కేటింగ్ గ్రౌండ్‌లో జరిగిన మహబూబ్‌నగర్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారులు చేస్తున్న అద్భుతమైన రోలర్ స్కేటింగ్‌ను ఆసక్తిగా తిలకించారు. అనంతరం, పోటీలలో తమ ప్రతిభను కనబరిచి మొదటి, రెండు, మూడు స్థానాలను గెలుచుకున్న క్రీడాకారులకు ఆయన మెడల్స్, సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల పోటీలతో విద్యార్థులకు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, వారికి నచ్చిన ఏ రంగంలోనైనా తల్లిదండ్రులు తర్ఫీదు ఇప్పిస్తే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకొని రాణిస్తారని, తల్లిదండ్రులు వారి ఆసక్తిని కనపరచి ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ చైర్పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, సంజయ్ యాదవ్, నిర్వాహకులు, కోచ్‌లు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డిగ్రీ కాలేజీ శాశ్వత భవనం కోసం స్థలం పరిశీలన



మక్తల్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) : డిగ్రీ కాలేజీ శాశ్వత భవనం కోసం పట్టణ కేంద్రంలోని సంత బజారులోని ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ ఫిష్ మార్కెట్ ను మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు అధికారులు పరిశీలించారు. విద్యాశాఖ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన ఏఈ నాయక్ తోపాటు మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు, ఏఈ నాగ శివ, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డిగ్రీ కాలేజీ భవనం కోసం పూర్తి అంచనాలు రూపొందించి, నివేదిక సిద్ధం చేయాల్సిందిగా మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. నూతన హంగులతో పూర్తి సదుపాయాలతో డిగ్రీ కాలేజీ శాశ్వత భవనం అందరికీ అందుబాటులో ఉండే విధంగా రూపొందించాలని మంత్రి ఆదేశాల మేరకు సర్వే చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ స్థల పరిశీలనలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శాలంబిన్ ఉమర్, ఫయాజ్, నాయకులు బోయ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీతో ప్రజలకు మేలు



మొయినాబాద్, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) : గ్రామీణ భారతాన్ని జీఎస్ టీ సంస్కరణలు మార్చేస్తున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీరామ్ నగర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. మన గ్రామాలలో ఒక నిశబ్ధత విప్లవం రూపొంది ఉంటుందని దానికి కేంద్ర బింధువు సమీప కాలంలో అమలు చేసిన జీఎస్టీ సంస్కరణలు అని కొనియాడారు. ఇవి కేవలం పన్నుల మార్పుల మాత్రమే కావు అని రైతుల జీవన శైలి పశు పోషణ, మత్స్యకార వృత్తి, మహిళా పారిశ్రామికవేత్తలు, గ్రామీణ కుటుంబాలు జీవనోపాధిపై నేరుగా ప్రభావం చూవుతున్న నిర్ణయాలు అని అన్నారు. ఇప్పటి వరకు రైతులు ఉపయోగిస్తున్న పనిముట్లపై 18 శాతం జీఎస్టి చెల్లించాల్సి వచ్చిందని నరేంద్రమోదీ తీసుకువచ్చిన కొత్త సంస్కరణల ద్వారా 18 శాతం నుంచి ఐదు శాతానికి తగ్గిందన్నారు. సోలార్ పరికరాలు డ్రిప్ ఇరిగేషన్ సిస్టర్స్కి కేవలం ఐదు శాతం జీఎస్టి ఉందని దీనిని రైతులు పరిగణలోకి తీసుకోని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసకున్న జీఎస్టి నిర్ణయం అందరికి ఆదర్శంగా ఉందన్నారు.

## కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న లెంకలపల్లి గ్రామ కార్యదర్శి



మర్రిగూడ, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) : మర్రిగూడ మండలంలోని లెంకలపల్లి గ్రామ కార్యదర్శి రాజకీయ వివాదాలకు కేంద్ర బిందువుగా మారిందని మండల వ్యాప్తంగా చర్చించుకుంటున్నారు. ఒక వర్గానికి అనుకూలంగా మరో వర్గం పై కక్ష సాధింపు గా ఉందని ప్రతి విషయాన్ని వివాదాస్పదం చేయడం పరిపాటిగా మారిందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. అధికార పార్టీకి చెందిన నాయకులు రెండు వర్గాలుగా విడిపోవడంతో ఒక వర్గానికి పూర్తిస్థాయిలో సహకరిస్తూ మరో వర్గం పై కక్ష సాధిస్తుందని ఆరోపణలు వస్తున్నాయి. లెంకలపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ అక్బర్ గ్రామంలో తాను కొనుగోలు చేసిన 55 గజాలలో ఇంటి నిర్మాణం చేపట్టాడు నిర్మాణ సమయంలో ఇంటి నిర్మాణానికి పర్మిషన్ కోసం 6000 రూపాయలు తీసుకొని ఇల్లు కట్టుకోమని చెప్పి నల్ల కలెక్షన్ కు వెయ్యి రూపాయలు తీసుకొని పర్మిషన్ కూడా ఇచ్చారని ఇప్పుడు కరెంటు కలెక్షన్ కు పర్మిషన్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసిన లెంకలపల్లి గ్రామ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టాలంటే కచ్చితంగా పర్మిషన్ తీసుకోవాలని ఒకవేళ పర్మిషన్ తీసుకోకుండా అక్రమంగా నిర్మాణం చేపడితే హెచ్చరిక నోటీసులు పంపించి పనిని నిలుపుదల చేయాలి. కానీ నిర్మాణ సమయమును ఎలాంటి అభ్యంతరాలు తెలుపకుండా ఇంటి నిర్మాణానికి నల్ల కలెక్షన్ కూడా ఇచ్చి తీర నిర్మాణం పూర్తి అయినాక కరెంటు కలెక్షన్ కు పర్మిషన్ ఇవ్వకపోవడం ఏమిటి? ఇప్పుడు ఇంటి నిర్మాణానికి పర్మిషన్ తీసుకోమనడం ఎంతవరకు కరెక్ట్? అమాయక ప్రజలను ఇలా ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు కరెక్ట్? ఒక వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తూ వారు చెప్పిన వారికి అన్ని అనుమతులు ఇస్తూ అమాయక ప్రజలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

- బీఆర్ఎస్ పార్టీలో బారీగా చేరికలు



చందంపేట, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) : బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం నేరడుగొమ్ము మండలం ధర్మారేఖ్య తండాకు చెందిన 100మంది కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారి సమక్షంలో చేరారు. పార్టిలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......కాంగ్రెస్ 22నెలల పాలనలో సబ్బండవర్గాలు ఆందోళన బాట పట్టాయి అని ఆయన అన్నారు.స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ అని అన్నారు.నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది అని తెలిపారు. నిరుద్యోగులు, రైతులు, విద్యార్థులు రోడ్డెక్కారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.ప్రజాపాలన అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టిన హస్తం పార్టీ నేతలు తెలంగాణలో సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం లేకుండా చేశారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడో అటకెక్కించిన ప్రభుత్వ పెద్దలు బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకూ తిలోదకాలిచ్చారు అని అన్నారు.నమ్మించి నట్టేట ముంచిన సర్కారుపై ప్రజల్లో అడుగడుగునా ఆగ్రహావేశాలు పెల్లుబికాయి అని తెలిపారు.రాష్ట్రమంతా వివిధ వర్గాల ధర్నాలు, నిరసనలతో హోరెత్తింది. ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపడింది.పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని అన్నారు. స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి అని పిలుపునిచ్చారు.ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం అయింది అని తెలిపారు.22 నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిషేక్ నాయక్,మాజీ సర్పంచ్ చెన్న నాయక్, బషీర్,తదితరులు ఉన్నారు.




# జీఎస్‌టీ తగ్గింపును కస్టమర్లకు బదలాయించండి



**న్యూఢిల్లీ:** వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) తగ్గింపు ప్రయోజనాలను కస్టమర్లకు బదలాయించడంపై దృష్టి పెట్టాలని దేశీ పరిశ్రమకు కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ సూచించారు.దీని వల్ల పరిశ్రమకు కూడా లబ్ధి చేకూరుతుందన్నారు. మరోవైపు, పరిశ్రమకు లావాదేవీల వ్యయాలను తగ్గించే దిశగా సమగ్ర రాష్ట్ర, నగర లాజిస్టిక్స్ ప్రణాళికలను ఆయన ఆవిష్కరించారు.ఎనిమిది రాష్ట్రాలవ్యాప్తంగా ఇవి అమలవుతాయి. ప్రస్తుత లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలు, అంతరాలను గుర్తించడం, సామర్థ్యాలను మెరుగుపర్చుకోవడం, వ్యయాలను తగ్గించు కోవడానికి సంబంధించి మార్గ దర్శ ప్రణాళికను రూపొందించేందుకు ఈ ప్రణాళిక తోడ్పడుతుంది. అటు వాణిజ్య చర్చల కోసం సెప్టెంబర్ 22న భారత అధికారిక బృందాన్ని తీసుకుని గోయల్ అమెరికా వెళ్లనున్నట్లు కేంద్రం ఒక ప్రకటనలో వెల్లడించింది.


### ఏసీలు, డిష్‌వాషర్ల ధరలు తగ్గుతున్నాయ్..

గృహోపకరణాల దిగ్గజ సంస్థలు జీఎస్‌టీ తగ్గింపు ప్రయోజనాలను కస్టమర్లకు బదిలీ చేస్తున్నాయి. ఇందులో భాగంగా ఎయిర్ కండీషనర్ల (ఏసీలు) రేట్లను రూ.4,500 వరకు, డిష్‌వాషర్ల ధరలను రూ.8,000 వరకు తగ్గించాయి. కొత్త ధరలు సెప్టెంబర్ 22(సోమవారం) నుంచి అమల్లోకి రానున్నాయి. ఏసీల తయారీ కంపెనీలు రూమ్ ఎయిర్ కండీషనర్లతో పాటు వాణిజ్య సముదాయాల్లో వినియోగించే వీఆర్‌ఎఫ్ ఏసీలు, స్ప్లిట్ ఏసీలు, టవర్ ఏసీలపై కూడా ధరలు తగ్గించాయి.వోల్టాస్, డైకిన్, గోద్రెజ్ అప్లయెన్సెస్, పానసోనిక్, హైయర్ తదితర ప్రముఖ బ్రాండ్లు తగ్గింపు ధరలతోనే ముందస్తు బుకింగ్‌లు ప్రారంభించాయి. ప్రతిపాదిత జీఎస్‌టీ రేట్ల కోతతో పండుగ సీజన్ అమ్మకాల్లో రెండంకెల వృద్ధి నమోదవుతుందని కంపెనీలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. జీఎస్‌టీ సంస్కరణల్లో కేంద్రం ఏసీలు, డిష్‌వాషర్లపై జీఎస్‌టీ 28% నుంచి 18 శాతానికి తగ్గించిన సంగతి తెలిసిందే.గోద్రెజ్ అప్లయెన్సెస్ లైట్ కమర్షియల్, టవర్ ఏసీల ధరలను రూ.8,550 నుంచి రూ.12,450 వరకు తగ్గిస్తోంది. స్ప్లిట్ ఏసీ ఇన్వర్టర్ మోడళ్ల ధరలు రూ.3,200 – 5,900 మేర తగ్గుతాయి. హైయర్ కంపెనీ తన గ్రావిటీ (1.6 టన్నుల ఇన్వర్టర్)ఏసీలపై రూ.3,905, అలాగే కినొచీ ఏసీ మోడల్ (1.5 టన్నులు, 4 స్టార్ రేటింగ్)పై రూ.3,202 తగ్గిస్తోంది.వొల్టాస్ కంపెనీ ఫిక్స్‌డ్ స్పీడ్ విండో ఏసీ ధరలు రూ.42,990 నుంచి రూ.39,590కి, ఇన్వర్టర్ ఇండో ఏసీ ధరలు రూ.46,990 నుంచి రూ.43,290కి తగ్గించింది.జపాన్ చెందిన డైకిన్ సంస్థ 5 స్టార్ ఇన్వర్టర్ స్ప్లిట్ ఏసీ ధర (1 టన్ను) రూ.20,500 నుంచి రూ.18,890కు, అలాగే 1.5 టన్నుల సామర్థ్యం కలిగిన ఇన్వర్టర్ స్ప్లిట్ ఏసీ ధర రూ.73,800 నుంచి రూ.68,020కు, 1.8 సామర్థ్యం కలిగిన ఇన్వర్టర్ స్ప్లిట్ ఏసీ ధర రూ.92 ,200 నుంచి రూ.84,980కు దిగివచ్చాయి. ఎల్‌జీ ఎలక్ట్రానిక్ ఎంట్రీ లెవల్ 3 స్టార్ ఇన్వర్టర్ స్ప్లిట్ ఏసీ ధరలపై రూ.2,800 తగ్గించింది.

# ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్‌లో భారత్ టాప్

- అంతర్జాతీయ మెచ్యూరిటీ సూచీలో స్థానం
- కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ నివేదిక వెల్లడి

**ఎప్పటికప్పుడు మారుతున్న అధునాతన జీవనశైలికి అనుగుణంగా భాగ్యనగరం తన వైవిధ్యాన్ని మార్చు కుంటోంది. సహజత్వం మొదలు సాంకేతికత వరకు నిత్య జీవనశైలిలో తన గుర్తింపును సుస్థిరప రుచుకుంటోంది. ప్రధానంగా ఆధునిక కార్యాల యాలు, ఉత్పాదకత, శ్రేయస్సుకు ప్రాధాన్యం ఏర్పడుతోంది. ఇళ్లు, ప్రభుత్వ భవనాలు, కార్పొరేట్ కార్యాలయాలన్నీ నయాలుక్ సంతరించుకుం టున్నాయి. ఆఫీస్ అందంగా, అత్యాధునికంగా ఉండాలనే స్థాయి నుంచి ఉద్యోగుల పని సామర్థ్యం పెంచగలిగేలా ఆఫీస్ స్పేస్ డిజైన్ చేస్తున్నారు. పాతకాలపు క్యాబిన్ డెస్క్‌లు, క్లోస్డ్ క్యాబిన్ స్పేస్‌లు తీసేసి వాటి స్థానంలో ఉద్యోగుల శ్రేయస్సు, సృజనా త్మకత, జట్టు సహకారం పెరిగే విధంగా డిజైన్ చేయబడిన క్రియేటివ్ స్పేస్‌లు వచ్చాయి. ఇప్పుడు 2025లో మనం చూస్తున్న కార్యాలయాలు ఒకవైపు అధునా తన సౌకర్యాలతో పాటు మరోవైపు ప్రకృతి, సహజ త్వాన్ని సమ్మేళనంగా అందిస్తున్నాయి. ఈ కల్చర్ భవిష్యత్‌వర్క్ కల్చర్‌ను సరికొత్త దారిలోకి తీసుకెళ్లనుంది.**



**న్యూఢిల్లీ:** భారత కో–వర్కింగ్ స్పేస్ మార్కెట్ అంతర్జాతీయ మెచ్యూరిటీ సూచీలో మొదటి స్థానంలో నిలిచినట్టు కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ నివేదిక వెల్లడించింది.యూకే, ఫ్రాన్స్, యూఎస్, జపాన్, సింగపూర్ మార్కెట్లను భారత్ వెనక్కి నెట్టేయడం గమనార్హం. 'ఫ్లెక్సిబుల్ ఆఫీస్‌లో ప్రపంచ ధోరణలు, 2025' పేరుతో ఈ సంస్థ ఒక నివేదికను విడుదల చేసింది. "ప్రపంచ వ్యాప్తంగా వివిధ మార్కెట్లలోని మొత్తం ఆఫీస్ స్పేస్‌లో ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ భిన్నంగా ఉంది.కొన్ని అభివృద్ధి చెందిన మార్కెట్లలో ఫ్లెక్సిబుల్ ఆఫీస్ పెద్ద స్థాయిలో లేదు. అదే కొన్ని వర్ధమాన మార్కెట్లలో ఫ్లెక్సిబుల్ ఆఫీస్ ప్రొవైడర్లు బలమైన ప్రాతినిధ్యం కలిగి ఉన్నారు"అని తెలిపింది. కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ మెచ్యూరిటీ ఇండెక్స్‌లో భారత్ 100 స్కోరు సాధించింది. ప్రపంచంలో పేరొందిన ఆఫీస్ మార్కెట్లు అయిన యూకే 98, ఫ్రాన్స్ 97, యూఎస్ 81, జపా న్, సింగపూర్ 77% స్కోరుతో భారత్ కంటే వెనుకునే ఉన్నాయి. మొత్తం ఆఫీస్ స్పేస్ పరిమాణంలో ఫ్లెక్సిబుల్ స్పేస్ (అన్ని వసతులతో, కోరుకున్నన్ని రోజులకు అద్దెకు లభించేది) ఎంతుంది? ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ ప్రొవైడర్ల సంఖ్య ఆధారంగా కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ ఈ నివేదికను రూపొందించింది. భారత్‌లోని టాప్–8 నగరాల్లో ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ 79.7 మిలియన్ చదరపు అడుగులు (ఎస్‌ఎఫ్‌టీ) ఉన్నట్టు ఈ నివేదిక వెల్లడించింది. "భారత ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ రంగం ప్రపంచంలో పేస్‌సెట్టర్ (విస్తరణ వేగం పరంగా కొత్త ధోరణి)గా నిలిచింది. పరిపక్వత, కార్యాక లాపాల్లో వైవిధ్యం, డిమాండ్‌కు అనుగుణంగా సామర్థ్యం పెంచుకోవడం భారత మార్కెట్‌ను ప్రత్యేకంగా నిలిపింది"అని పేర్కొంది.

అధునాతన మార్పులతో ఆఫీస్‌లకు నయాలుక్ ఆఫీస్ లోపల గోడలు లేకుండా ఓపెన్‌గా ఉన్న సీటింగ్, క్యాబిన్లు ఉద్యోగుల మధ్య సంభాషణలు పెంచుతాయి. అడ్డంకులు లేకపోవడంతో అవసరమైన చర్చలు, ఆలోచనలు పంచుకోవడం, సాంకేతిక సమస్యలపై కలిసి పనిచేయడం మంచి ఫలితాలను అందిస్తోందని సరికొత్త కార్యాలయాలు నిరూపిస్తున్నాయి. ముఖ్యంగా ఇలాంటి వాతావరణం టీమ్ స్పిరిట్‌ను పెంచుతోంది.ఈ తరం గ్లోబల్ ట్రెండ్‌లో ఆఫీస్‌లు ఎప్పటికప్పుడు మారుతున్నాయి. వీటికి అనువైన ఫర్నీచర్ కూడా సౌకర్యవంతంగా ఉండాలి. ఎత్తు మార్చుకునే డెస్క్‌లు, మడతపెట్టే టేబుల్స్, ఎక్కడికైనా మార్చుకోగలిగే కుర్చీలు.. పైగా ఇవి సరికొత్త డిజైనింగ్‌తో ఆకర్షణీయంగా ఉండటంతో పాటు స్టోరేజ్ సదుపాయంతో ఉండే డెస్క్‌లు వంటి వినూత్న మార్పులు వస్తున్నాయి. ఇందులో భాగంగా వైట్ బోర్డ్‌లు, డిజిటల్ స్క్రీన్లు, మాడ్యులర్ ఫర్నిచర్‌తో మోడ్రన్ ఇంటీరియర్ స్పేస్ ఏర్పాటు చేస్తారు. ఇలా విభిన్న అవసరాలకు అనువైన ప్రదేశాలు ఉండటంతో ఉద్యోగులందరికీ సౌకర్యంగా ఉంటుంది.ప్రకృతి, సహజత్వం మన ఆరోగ్యం, మనసుకు హాయి, ఆహ్లాదం అందిస్తుంది. అందుకే ఇప్పుడు కార్యాలయాల్లో కూడా బయోఫిలిక్ డిజైన్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది. ఇందులో ముఖ్యంగా ఇండోర్ ప్లాంట్స్, వాటర్ ఫౌంటెయిన్లు, ఉడ్ డిజైనింగ్, పెద్ద పెద్ద కిటికీలు లేదా విశాలమైన ఓపెన్ గ్లాస్ విండోస్‌తో సహజ కాంతి రావడం వంటి అంశాలు ట్రెండ్‌గా మారాయి. గోడలపై గ్రీన్ ప్లాంట్ ఇన్‌స్టాలేషన్లు ఇతర సహజ పద్ధతులు ప్రశాంతమైన వాతావరణాన్ని అందిస్తాయి.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
| --- | --- |
| ₹ 5.37 | ₹ 5.39 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)
హైదరాబాద్


| ₹ 1,02,800 | ₹ 1,12,150 |
| --- | --- |
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 1,45,000

## 23 నుంచి ట్రూ కలర్స్ ఐపీఓ.. షేర్ల ధరలు ఎంతంటే..

**ముంబై:**డిజిటల్ టెక్స్‌టైల్ ప్రింటర్ల దిగుమతి, పంపిణీదారు ట్రూ కలర్స్ కంపెనీ ఐపీఓకి సిద్ధమైంది. మార్కెట్ నుంచి రూ.128 కోట్లు సమీకరించనుంది.ఇందుకు ధరల శ్రేణి రూ.181–191గా నిర్ణయించింది. సబ్‌స్క్రిప్షన్ మంగళవారం (సెప్టెంబర్ 23న) ప్రారంభమై... గురువారం ముగిస్తుంది. యాంకర్ ఇన్వె స్టర్లకు సెప్టెంబర్ 22నే బిడ్డింగ్ విండో తెరుచుకోనుంది.సమీకరించిన నిధుల్లో మూలధన అవసరాలకు రూ.48.90 కోట్లు, రుణ చెల్లింపులకు రూ.40.40 కోట్లు మిగిలిన ధనాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు కంపెనీ వినియోగించనుంది. జీవైఆర్ క్యాపిటల్ అడ్వైజర్స్ బుకింగ్ రన్నింగ్ మేనేజర్‌గా, బిగ్‌షేర్ సర్వీసెస్ రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తున్నాయి. 2021 అక్టోబర్‌లో ఏర్పాటైన ట్రూ కలర్స్ సంస్థ కోనికా మినోల్టా, హెూప్‌టెక్, ఐటెన్, పెంగ్వా, స్కైజెట్ వంటి బ్రాండ్ల నుండి డిజిటల్ టెక్స్‌టైల్ ప్రింటర్లను దిగుమతి చేసుకొని పంపిణీ చేస్తోంది.

## ఫ్లిప్‌కార్ట్ సరికొత్త ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్




**ముంబై:**దేశీయ ఈ–కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్.. మొబైల్స్, ఎలక్ట్రానిక్స్, లార్జ్ అప్లయన్సెస్‌తో సహా 26 ఉత్పత్తి విభాగాలలో ఒక వినూత్న ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌ను ఆవిష్కరించింది. వినియోగదారులకు తక్షణ విలువ, మెరుగైన అప్‌గ్రేడ్లను అందించడానికి దీన్ని రూపొందించారు. ఇందుకోసం సరికొత్త ఏఐ–ఆధారిత 10–దశల డయాగ్నొస్టిక్ టూల్ ఏర్పాటు చేస్తోంది. ఇది రియల్ టైమ్ , పారదర్శక ఉత్పత్తి విలువలను నిమిషాల్లో అందిస్తుంది.స్థిరమైన వినియోగాన్ని పెంచే తెలివైన, సాంకేతికతతో కూడిన రీకామర్స్ వ్యవస్థను నిర్మించడానికి ఫ్లిప్‌కార్ట్ నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుందని ఆ సంస్థ సీనియర్ డైరెక్టర్ రీ–కామర్స్ బిజినెస్ హెడ్ అశుతోష్ సింగ్ చందేల్ పేర్కొన్నారు.

జీఎస్టీ 2.0 ఎఫెక్ట్.

## భారీగా తగ్గనున్న టీవీ ధరలు

న్యూఢిల్లీ: రేపటి నుంచి కొత్త జీఎస్టీ రేట్లు అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో వినియోగదారులకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను బదిలీ చేసేందుకు టెలివిజన్ తయారీదారులు తమ ఉత్పత్తుల ధరలను తగ్గించారు.టీవీల మీద రూ.2,500 నుంచి రూ.85,000 వరకు తగ్గింపు ప్రకటించారు. దీంతో వినియోగదారులకు పండగ సీజన్ ఆఫర్లతో పాటు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనమూ కలిసి రానుంది. 32 అంగుళాల పైబడిన టీవీలపై జీఎస్టీ రేటు 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గింది. దీంతో తయారీదారులు స్క్రీన్ సైజులు, స్పెసిఫికేషన్ల ఆధారంగా ధరలు తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. సోనీ, ఎల్‌జీ, పానాసోనిక్ వంటి అగ్ర టీవీ బ్రాండ్లు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వచ్చే కొత్త ధరల జాబితాను విడుదల చేశాయి. టీవీలతో పాటు సౌండ్ బార్లు, పార్టీ స్పీకర్ల అమ్మకాలు కూడా గణనీయంగా పెరుగుతాయని అంచనా.

# భారతీయ టెకీలకు శరాఘాతమే..




**వాషింగ్టన్:**అమెరికా హెచ్–1బి వీసాలపై భారతీయ ఐటీ ఉద్యోగుల్లో ప్రకంపనలు మొదలయ్యాయి. ఈ వీసాలకు వార్షిక ఫీజును యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లక్ష డాలర్లు చేశారు.అంటే దాదాపు రూ.88 లక్షలపైనే. దీంతో ఈ హెచ్–1బి వీసాలపై ఇప్పటికే అక్కడ పనిచేస్తున్నవారు, కొత్తగా వెళ్లాలనువారి ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. ఈ నేపథ్యంలో హెచ్–1బి వీసాలపై అమెరికాలో పనిచేస్తున్న భారతీయ ఐటీ ఉద్యోగులు ఎంత సంపాదిస్తున్నారు.. వారి జీతాలు, వాస్తవ స్థితిగతుల గురించి ఈ కథనంలో చూద్దాం..అమెరికాలో పనిచేస్తున్న భారతీయ ఐటీ నిపుణులు, ముఖ్యంగా ఇన్ఫోసిస్, టీసీఎస్, విప్రో వంటి భారతీయ ఐటీ సంస్థలచే నియమితులైనవారు మరీ అంత ఎక్కువ జీతాలేమీ పొందడం లేదు. వారి జీతంలో అత్యధికం బేస్ పే (ప్రాథమిక జీతం)కు ఉండటం వల్ల మొత్తం ప్యాకేజీ చూడగానే ఆకర్షణీయంగా కనిపించినా, అమెరికన్ టెక్ కంపెనీలతో పోల్చితే గణనీయమైన తేడా స్పష్టమవుతుంది. అమెరికాలో ఈ ఉద్యోగుల బేస్ పే మొత్తం జీతంలో 70–90% వరకు ఉంటుంది. ఇది యూఎస్ కార్మిక విభాగం నిర్ణయించిన వేతన స్థాయిలపై ఆధారపడి ఉంటుంది. జాబ్ రోల్, అనుభవం, పని ప్రదేశాన్ని బట్టి మారుతుంది. సాధారణంగా, భారతీయ సంస్థలు తమ హెచ్–1బి ఉద్యోగులకు 65,000 నుండి 90,000 డాలర్ల మధ్య బేస్ పేని అందిస్తుంటాయి.అదే ఉద్యోగులు స్వదేశానికి తిరిగి వచ్చాక కొన్ని సంస్థలు ఆ జీతాన్ని భారీగా తగ్గించేస్తున్నాయి. ఇది మొత్తం ప్యాకేజీలో 10% కంటే తక్కువగా ఉండటం గమనార్హం. అయితే పీఎఫ్, గ్రాట్యుటీ వంటి లీగల్ బెనిఫిట్ల నిర్వహణకు ఇది ఉపయోగపడుతుంది. బేస్ పే పైన, కొన్ని ఆన్‌సైట్ అలవెన్సులు – హౌసింగ్, కాల్ అడ్జస్ట్మెంట్లు, రీలొకేషన్ సపోర్ట్ – జీతంలో 5–20% వరకు ఉంటాయి. అయితే, ఇవి ప్రాంతం, సంస్థ విధానంపై ఆధారపడి, యూఎస్ లోని స్థానిక ఉద్యోగుల అలవెన్సులతో పోలిస్తే తక్కువగా ఉంటాయి.బోనస్‌లు సాధారణంగా జీతంలో 10% లోపు ఉంటాయి. సీనియర్ ఉద్యోగులకు కొంత మెరుగుదల కనిపించినా, అవి యూఎస్ కంపెనీలు ఇచ్చే ప్రోత్సాహకాలతో పోల్చితే తక్కువగానే ఉంటాయి. ఉదాహరణకు, గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి సంస్థలు హెచ్–1బి ఉద్యోగులకు 120,000 – 200,000 డాలర్ల వరకు బేస్ పే, అదనపు ఈక్విటీ, స్టాక్ ఆప్షన్లు, గణనీయమైన బోనస్‌లు అందిస్తున్నాయి.

### ప్రయోజనాలు

హెచ్–1బి ఉద్యోగులకు హెల్త్ బెనిఫిట్స్ కింద ఆరోగ్య బీమా, డెంటల్, కంటి బీమా వంటి ప్రాథమిక ప్రయోజనాలు అందిస్తున్నారు. ఇవి సాధారణంగా కుటుంబ సభ్యులను కూడా కవర్ చేస్తాయి. అయితే, భారతీయ ఐటీ సంస్థలలో స్టాక్ ఆప్షన్లు, ఈక్విటీ వంటి లాంగ్–టర్మ్ ఇన్సెంటివ్‌లు చాలా అరుదుగా ఉంటాయి. ప్రత్యక్షంగా యూఎస్ కంపెనీలచే నియమితులైన ఉద్యోగులకు మాత్రమే ఇవి సాధారణంగా లభ్యమవుతాయి.ఈ పరిస్థితులలో హెచ్–1బి వీసాపై ఉన్న భారతీయ ఉద్యోగులు అమెరికాలో మెరుగైన జీవన ప్రమాణాలు అందుకుంటున్నా, తమ స్థానిక సహోద్యోగులతో పోల్చితే జీతాల పరంగా తక్కువగానే అందుకుంటున్నారు. దీన్నిబట్టి అమెరికాలో హెచ్–1బి వీసాల ప్రస్తుత పరిస్థితి గురించి ఆందోళన పడాల్సిన అవసరం లేదని అర్థమవుతుంది.

## తిరిగి వచ్చేయండి.. భయంతో జీవించవద్దు: శ్రీధర్ వెంబు

అమెరికా ప్రభుత్వం హెచ్1బీ వీసా ఫీజును లక్ష డాలర్లు పెంచుతూ సంచలన నిర్ణయం తీసుకుంది. దీనిపై జోహెూ కార్పొరేషన్ వ్యవస్థాపకులు, సీఈఓ 'శ్రీధర్ వెంబు' స్పందించారు.దీనికి సంబంధించిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. "విభజన సమయంలో అన్నీ వదిలి భారతదేశానికి ఎలా రావాల్సి వచ్చిందో.. సింధీ స్నేహితుల నుంచి నేను చాలా విషయాలను విన్నాను. వారు తమ జీవితాలను తిరిగి నిర్మించుకున్నారు. సింధీలు భారతదేశంలో బాగానే ఉన్నారు. ఇప్పుడు అమెరికాలో.. హెచ్1బీ వీసాపై ఉన్న భారతీయుల వంతు వచ్చింది. చెప్పడానికి బాధగా ఉన్నప్పటికీ.. మన దేశానికి తిరిగి వచ్చేయండి. మీ జీవితాలను మళ్లీ పునర్నిర్మించుకోవడానికి ఐదేళ్ల కాలం పట్టవచ్చు. కానీ అది మిమ్మల్ని బలపరుస్తుంది. భయంతో జీవించవద్దు. ధైర్యంగా ముందుకు సాగండి. మీరు బాగానే ఉంటారు" అని శ్రీధర్ వెంబు తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు.శ్రీధర్ వెంబు పోస్టుపై నెటిజన్లు తమదైన రీతిలో స్పందిస్తున్నారు. "వాస్తవాలు తెలియకుండా భయాన్ని వ్యాపింపజేస్తున్నారు. ఇప్పటికే హెచ్1బీ వీసాలో ఉన్న వ్యక్తులకు కొత్త నియమాలు వర్తించవు, కాబట్టి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కొత్త నియమాలు కొత్త హెచ్1బీ దరఖాస్తుదారులకు మాత్రమే" అని ఒక యూజర్ పేర్కొన్నారు. బెంగాలీలు, పంజాబీల నుంచి మీరు చాలా విషయాలను విని ఉండవచ్చు. కానీ వారు ఇప్పుడు ఉన్న స్థితికి చేరుకోవడానికి దాదాపు మూడు తరాలు పట్టింది. ఇది అంత సులభం కాదని ఇంకొకరు అన్నారు.ఇలాంటి సవాళ్లు అప్పుడప్పుడు ఎదుర్కోవాల్సి వస్తుంది. స్వదేశానికి తిరిగి వచ్చి, జీవితాలను పునర్నిర్మించుకోవడానికి చాలా కృషి అవసరం. కానీ భారతదేశంలో అవకాశాలు మెండుగా ఉన్నాయని.. ధైర్యం, పట్టుదలతో, అభివృద్ధి చెందవచ్చని.. మరో యూజర్ శ్రీధర్ వెంబు మాటలతో ఏకీభవించారు.

## పాలస్తీనాను దేశంగా గుర్తిస్తున్నాం

గాజాలో కాల్పుల విరమణకు, ఐరాస సాయం అనుమతికి, దీర్ఘకాలిక శాంతికి ఇజ్రాయెల్ అంగీకరించకపోతే.. పాలస్తీనాను దేశంగా గుర్తిస్తామని జులైలోనే స్టార్మర్ ప్రకటించారు. ఇటీవల బ్రిటన్ పర్యటనలో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్టార్మర్ ప్రభుత్వ ప్రణాళికలను వ్యతిరేకించారు. ఈ విషయంలో ప్రధాని స్టార్మర్‌తో విభేదాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు 140కి పైగా దేశాలు పాలస్తీనాను దేశంగా గుర్తించాయి. త్వరలోనే ఫ్రాన్స్ తదితర దేశాలూ ఈమేరకు ప్రకటనలు చేయనున్నట్లు సమాచారం. పాలస్తీనాను దేశంగా గుర్తించే విషయంలో బ్రిటన్ తదితర దేశాల ప్రణాళికలను అమెరికా, ఇజ్రాయెల్ దేశాల ప్రతినిధులు ఇప్పటికే ఖండించారు. ఉగ్రవాదంతోపాటు 2023 అక్టోబరు 7నాటి దాడుల విషయంలో హమాస్‌కు బ్రిటన్ బహుమతి ఇచ్చినట్లు ఇజ్రాయెల్ విదేశాంగశాఖ విమర్శించింది.



# ధర పెరిగినా.. డిమాండ్ తగ్గదు!




**న్యూఢిల్లీ:**భారతీయులకు బంగారంపై మక్కువ కొంత ఎక్కువే. ఈ కారణంగానే పెళ్లిళ్లకు, పండుగలకు గోల్డ్ కొనేస్తూ ఉంటారు. దీంతో ఇండియా ప్రపంచంలోనే అతిపెద్ద బంగారం వినియోగదారులలో ఒకటిగా అవతరించింది.భారతీయ కుటుంబాలు సుమారు 24,000 టన్నుల బంగారాన్ని కలిగి ఉన్నట్లు అంచనా. ఇది ప్రపంచ కేంద్ర బ్యాంకుల మొత్తం బంగారం నిల్వల కంటే ఎక్కువ. అయితే ప్రస్తుతం ధరలు భారీగా పెరిగాయి?. రాబోయి దసరా, దీపావళి సమయంలో పసిడి కొనుగోళ్లు ఎలా ఉండబోతున్నాయనే విషయాన్ని నిపుణులు అంచనా వేశారు.భారతదేశంలో పండుగ సీజన్ మొదలైంది. బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరాయి. ప్రస్తుతం ఇండియన్ మార్కెట్లో ఒక గ్రామ్ 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 11,000 దాటింది. కాగా గత సంవత్సరం ఇదే సమయంలో.. బంగారం ధర రూ.7,500 మాత్రమే!. దీన్ని బట్టి చూస్తే 12 నెలల్లో పసిడి ధర ఎంతలా పెరిగిందో అర్థం చేసుకోవచ్చు.మనదేశంలో మొదటిసారి 10 గ్రాముల బంగారం ధరలు లక్ష రూపాయలు దాటేసింది. ధర ఎంత పెరిగినా.. పండుగ సీజన్లో బంగారానికి డిమాండ్ పెరిగే సంకేతం ఉందని 'వరల్డ్ గోల్డ్ కౌన్సిల్' వెల్లడించింది. సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీ సంస్కరణలు అమలులోకి రానున్నాయి. ఇది ప్రజల బడ్జెట్‌లో కొంత మిగులును మిగిల్చే అవకాశం ఉంది. ఈ మిగులు బడ్జెట్ బంగారం కొనుగోలుకు దారితీసే అవకాశం ఉంది.బంగారం ధరలకు పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఇందులో రష్యా ఉక్రెయిన్ యుద్ధం, ఇరాన్–ఇజ్రాయెల్–పాలస్తీనా మధ్య మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు, భౌగోళిక రాజకీయాలు కొంత అస్తవ్యస్తంగా మారడం వల్ల.. ప్రపంచ దేశాల్లో భయం, అనిశ్చితి ఏర్పడింది. దీంతో కేంద్ర బ్యాంకులు మరింత బంగారం కొనుగోలు చేయడం ఆరంభించాయి.ట్రంప్ సుంకాలు ప్రకటించిన తరువాత బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పెట్టుబడిదారులు బంగారంపై ఇన్వెస్ట్ చేయడం మొదలుపెట్టారు. దీంతో గోల్డ్ కొనుగోలుచేసేవారి సంఖ్య కూడా పెరిగింది. ఓ వైపు శ్రావణమాసం.. మరోవైపు వస్తున్న పండుగ సీజన్. ఇవన్నీ కూడా బంగారం ధరలను మరింత పెంచేసాయి.

### ఏడిపించిన బంగారం..

దేశంలో బంగారం ధరలు గత వారం రోజులుగా స్థిరమైన పెరుగుదలను చూశాయి. కాలానుగుణ డిమాండ్, స్థూల ఆర్థిక అనిశ్చితి కారణంగా విస్తృత జాతీయ, ప్రపంచ ధోరణికి అనుగుణంగా పసిడ ధరలు ఎగిశాయి.హైదరాబాద్, విజయవాడ, విశాఖప ట్నం వంటి నగరాలు సహా రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం 24 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ .11,215 వద్ద ఉంది. ఇది వారం క్రితం ఉన్న రూ .11,117 తో పోలిస్తే రూ .98 పెరిగింది. అంటే తులానికి (10 గ్రాములు) రూ.980 పెరిగి రూ.1,1 2,150 కి చేరింది.మరోవైపు 22 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ.90 పెరిగి రూ.10,190 నుంచి రూ.10,280కు చేరుకుంది. వారం రోజుల్లో తులం బంగారం ధర ఏకంగా రూ.900 పెరిగి రూ.1,02,800 లకు ఎగిసింది.నవరాత్రి సీజన్ ప్రారంభం కావడంతో, దీపావళి కేవలం వారాల దూరంలో ఉండటంతో, స్థానిక ఆభరణాల వ్యాపారులు సాంప్రదాయ కొనుగోళ్లు లేదా పెట్టుబడులు పెట్టే వినియోగదారుల నుండి ఆసక్తి పెరిగినట్లు నివేదిస్తున్నారు. వివాహ సంబంధిత కొనుగోళ్లు, సాధారణంగా ఈ సమయంలో ప్రారంభమవుతాయి. ఇది కూడా డిమాండ్ ను పెంచుతుంది.

### అంతర్జాతీయ, దేశీయ కారకాలు

ఈ ధరల పెరుగుదల తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే కాదు. జాతీయంగా, ప్రధాన నగరాల్లో బంగారం పెరిగింది. ద్రవ్యోల్బణ ఆందోళనలు, కరెన్సీ హెచ్చుతగ్గుల మధ్య అంతర్జాతీయంగా బంగారం ధరలు పెరిగాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ప్రపంచ మార్కెట్ అస్థిరత మధ్య సురక్షితమైన స్వర్గధామ ఆస్తిగా బంగారాన్ని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
JANAMSAKSHI DAILY

# ఏఐటీయూసీపై విమర్శలు మానుకోవాలి

- ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, హెచ్‌ఎంఎస్‌ల తప్పుడు ప్రచారం
- ముఖ్యమంత్రికి వినతి ఇవ్వడం ఫేక్ న్యూస్‌నా?
- కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ కృషి
- సింగరేణిలో ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నాలు



**గోదావరిఖని, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** సింగరేణి కార్మికుల సంక్షేమం, వారి హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏఐటీయూసీ యూనియన్‌పై ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, హెచ్‌ఎం ఎస్ యూనియన్‌లు సోషల్ మీడియాలో అనవసర విమర్శలు చేయడం మానుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం డిమాండ్ చేశారు. ఆదివారం గోదావరిఖని ఓసీపీ-5లో జరిగిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడుతూ, సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ గెలిచిన తర్వాత కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం మూడు స్ట్రక్చర్ సమావేశాల్లో 28 డిమాండ్‌లను చర్చించగా, 14 డిమాండ్‌లను యాజమాన్యం అంగీకరించిన ప్పటికీ, ఆరు నెలలు గడిచినా సర్క్యు లర్‌లు జారీ చేయకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. దీంతో సెప్టెంబర్ 12న హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో జరిగిన స్ట్రక్చ ర్ సమావేశాన్ని ఏఐటీయూసీ బహిష్కరించినట్లు వారు తెలిపారు.

ఈ బహిష్కరణను అలక్ష్యం చేస్తూ ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, హెచ్‌ఎంఎస్ యూనియన్‌లు సోషల్ మీడియాలో ఏఐటీయూసీపై అసత్య విమర్శలు చేస్తూ కార్మికులను అయోమయానికి గురిచేశా యని వారు ఆరోపించారు. సెప్టెం బర్ 12న జరిగిన సమావేశంలో సీఅండ్ఎండీ పాల్గొనకుండా, గుర్తింపు సంఘంతో చర్చలు జరప కుండా, ఐఎన్‌టీయూసీ నాయకుల మాటలు విని అవమానకరంగా వ్యవహరించారని, దీంతో ఏఐటీయూసీ సమావేశాన్ని బహిష్కరించి నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో కార్మికుల పక్షాన నిలబడి సెప్టెంబర్ 19న సింగరేణి వ్యాప్తంగా అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద యాజమాన్యం మొండివైఖరికి నిరసనగా ధర్నాలు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. ఈ ధర్నాల్లో ఆర్‌జీ-1 ఏరియా కార్మికులు పాల్గొన్నందుకు అభినందనలు తెలిపారు.

ధర్నా తర్వాత ప్రభుత్వం నుంచి పిలుపు రావడంతో ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, యూనియన్ గౌరవ అధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శనివారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. అయితే, హెచ్‌ఎంఎస్ యూనియన్ ఈ సమావేశాన్ని ఫేక్ న్యూస్‌గా పేర్కొంటూ, ముఖ్యమంత్రి ఢిల్లీలో ఉన్నారని, ఏఐటీయూసీ కార్మికులను మోసం చేస్తోందని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిందని వారు ఆరోపించారు. వివిధ సమీక్ష సమావేశాల కోసం హైదరాబాద్‌లో ఉన్న ముఖ్యమంత్రిని ఢిల్లీలో ఉన్నారని చెప్పడం ద్వారా హెచ్‌ఎంఎస్ యూనియన్ కార్మికులను తప్పుదోవ పట్టించి, ఏఐటీయూసీని బదనాం చేసేందుకు ప్రయత్నిస్తోందని వారు మండిపడ్డారు. సింగరేణిలో అవగాహన లేని సంఘాలు కార్మికులకు మాయమాటలు చెప్పి, ఏఐటీయూసీని బదనాం చేస్తూ, యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వంతో మిలాఖతై కార్మికుల ఐక్యతను దెబ్బతీస్తున్నాయని వారు ఆరోపించారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఏఐటీయూసీ మాత్రమేనని వారు స్పష్టం చేశారు. కార్మిక సోదరులు వివిధ సంఘాల తప్పుడు ప్రచారాలను నమ్మకుండా, వాటిని తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉండాలని, కార్మికులకు అండగా ఏఐటీయూసీ ఎల్లప్పుడూ నిలబడుతుందని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ ఆర్‌జీ-1 బ్రాంచి ఉపాధ్యక్షుడు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్, నాయకులు బోగ సతీష్ బాబు, ఎం. చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసే వారికి క్యాన్సర్, గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తక్కువ

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాల**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, (జనం సాక్షి) :** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో పట్టణానికి చెందిన మురికి రాజు మాన వత దృక్పథంతో స్పందించి రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన సర్వేల ప్రకారం ప్రతి సంవత్సరం రక్తదానం చేసే వారికి గుండెచప్పుడు క్యాన్సర్,కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయి అని తెలియజేయడం జరిగిందని అన్నారు. దేశ వ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి సకాలంలో రక్తం అందకపోవడంతో ప్రాణాలు కోల్పో వడం జరుగుతుందని, మానవతదృక్పథంతో స్పందించి రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు రక్తదానంపైన ఉన్న అపోహలను విడనాడాలని సూచించారు.

## పెండింగ్‌లో ఉన్న డీఏలను మంజూరు చేయాలి

**పీఆర్సీని వెంటనే ప్రకటించాలి : టీపీటీయు రాష్ట్ర అధ్యక్షులు మట్టపల్లి రాధాకృష్ణ**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న డిఏలను మంజూరు చేస్తూ పీఆర్సీని వెంటనే అమలుపరచాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మట్టపల్లి రాధాకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం టిపిటియు జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సిపిఎస్ ను రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు.ఉపాధ్యాయ, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ తో నగదు రహిత హెల్త్ కార్డులను అమలు చేయాలన్నారు.వివిధ మండలాల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన గుణగంటి కృష్ణ కాసర్ల వెంకన్న, అనురాధ, వి.శ్రీనివాస్ రెడ్డి, ధర్మయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కడపర్తి శ్రీనివాస్ నాయుడు,రాష్ట్ర బాధ్యులు కె.నాగయ్య, బి.శ్రీనివాస్ గౌడ్,ఏ.రమేష్, బి.శంకర్ రావు, జి.కేశయ్య, ముంతా శ్రీనివాస్, వి.అంజ య్య, డి.ఉపేందర్, శ్రీనివాస్, సైదులు,రమేష్, శ్రీనివాస్, మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ మరోవైపు సామాజిక కార్యక్రమాలు

- అనాథ పిల్లలను ఆదుకుంటున్న డాక్టర్ సుధాకర్
- నిరుపేదల పట్ల అనాథల పట్ల దేవుడైన జిల్లా సర్వేయర్ల సంఘం మాజీ అధ్యక్షులు సర్వేయర్ డాక్టర్ సుధాకర్



**మోమిన్ పేట సెప్టెంబర్ 21(జనం సాక్షి) :** ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగంలో విధులు నిర్వహి స్తూ మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ నిరుపేదలు అనాథల పట్ల దయ చూపుతూ సమాజ సేవా కార్యక్రమాలు చేస్తున్న డాక్టర్ సుధాకర్‌ను ప్రతి ఒక్కరూ అభినంది ంచదగ్గ విషయం వికారాబాద్ జిల్లా మండలానికి మోమిన్ పేట మండల కేంద్రానికి చెందిన డాక్టర్ సుధాకర్ ఆదివారం తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వృద్ధులకు అనాథ పిల్లలకు దుస్తులు దుప్పట్లు అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. గత 20 సంవత్సరాలుగా ఈ తంతు కొనసాగుతోంది జిల్లా సర్వేయర్ల సంఘం మాజీ అధ్యక్షుడిగా సేవ చేస్తూ ఇటు పేద ప్రజలకు అటు ప్రభుత్వ ఉద్యోగులకు సహాయపడుతూ విశిష్ట సేవలు చేస్తున్నాడు. ఈయన సేవ కార్యక్రమాలను గుర్తించిన ఆస్ట్రేలియా యూనివర్సిటీ తరఫున గౌరవ డాక్టరేట్ అవార్డును అందజేశారు.

అదేవిధంగా అంబేద్కర్ సేవా పురస్కారాన్ని తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉత్తమ సర్వేయర్ అవార్డుతో ప్రభుత్వం పురస్కారం చేసింది. ప్రతి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వృద్ధులకు దుప్పట్లు బట్టలు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తూ అనాథ బాల బాలికలను ఆదరించి అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు.

తనతో పాటు తన కుటుంబ సభ్యుల పుట్టినరోజు వేడుకలను కూడా ఈయన వారితో కలిసి నిర్వహించడం విశేషం ఈ తతంగం గత 20 సంవత్సరాలుగా ఏకతాటిగా కొనసాగించడం ప్రతి ఒక్కరూ అభినందించదగ్గ విషయం డాక్టర్ సుధాకర్ సేవలను ప్రజాప్రతినిధులు సైతం అభినందిం చారు. ఇలాంటి జన్మదిన ఉత్సవాలు మరెన్నో జరుపుకోవాలని జిల్లాస్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు డాక్టర్ సుధాకర్ ను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## తెలంగాణ నీటి వాటాపై పార్టీలకతీతంగా కలిసి రావాలి

- ఆల్మట్టి ప్రాజెక్ట్ ఎత్తు పెంచితే కిందికి నీళ్లు వచ్చే పరిస్థితి లేదు
- మన బతుకు తెరువే వ్యవసాయం.. అది లేనిదే బతుకు లేదు
- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** తెలంగాణ నీటి వాటాపై గొంతెత్తాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ నిద్రావస్థ వీడి పాలమూరు ప్రాజెక్టుపై పోరుబాటకు పార్టీలకతీతంగా అందరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాభివృద్ధితోపాటు తెలంగాణ నీటి వాటా కోసం గొంతెత్తాలన్నారు. కొట్లాడి కేటాయించిన జలాలను సాధించుకోవాలన్నారు. కృష్ణానది ఎగువన కర్ణాటకలో సముద్రమట్టానికి 519 ఎత్తులో ఉన్న ఆల్మట్టి డ్యాంను 524 మీటర్ల ఎత్తుకు పెంచుతున్నారని, దీంతో కన్నడ రాష్ట్రంలో లక్షా 50 వేల ఎకరాల భూమిని సేకరించడంతోపాటు వందలాది గ్రామాలు ముంపునకు గురికానున్నాయని చెప్పారు. నీటి కేటాయింపులో ట్రిబ్యునల్ ఫైనల్ వాటా ఇచ్చేవరకు డ్యాం ఎత్తు పెంచే పనులు అడ్డుకోవాలని సూచించారు. రేవంత్ రేవంత్‌రెడ్డి ఆల్మట్టిపై ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 90శాతం పూర్తి చేశామని మిగతా పది శాతం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల న్నారు. అవసరమైతే కేంద్రంతో ఢిల్లీకి పోయి ఆందోళనకు సిద్ధం కావాలి.. రాష్ట్రవ్యాప్తంగా కూడా ఆందోళన చేపడుతామన్నారు. “2014 కంటే ముందు ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ సాగు పరిస్థితి ఎంత ఉందో ఆ తర్వాత ఎంత ఉందో ప్రత్యక్షంగా కళ్ళ ముందు కనిపిస్తుంది. ఇప్పుడు యూరియా కష్టాలు రైతులకు వెంటాడుతున్నాయి. ఒకరిపై ఒకరు విమర్శలు మాని సమస్య ఎందుకు వచ్చిందో తెలుసుకుని పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వ పెద్దలపై ఉంద”న్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వెంటనే చేపట్టకపోతే తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. సమావేశంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి చిట్టెం రామ్మోహన్ రెడ్డి అంజయ్య యాదవ్ పట్నం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సలీం తదితరులు పాల్గొన్నారు.



## మనస్థాపంతో మహిళ మృతి

**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 21 జనం సాక్షి :** కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది ఒక మహిళ విషం తాగింది.మహిళా చికిత్స పొందు తూ ఆదివారం మృతి చెందిన ఘటన ఆచ్చాయ పల్లి గ్రామంలో చోటు చేసుకుంది.ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... మండలం లోని ఆచ్చాయపల్లి గ్రామానికి చెందిన కొంపల్లి కమలాకర్ భవానీలకు ఏడున్నర సంవత్సరాల కిందట వివాహం జరిగింది.గత ఆరు నెలలుగా వీరి మధ్య గొడవలు జరుగుతున్నాయని పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి కాపురానికి పంపించారు.గొడవలతో విసుకు చెందిన భవాని మంగళవారం కులానికి వెళ్లి అక్కడ ఉన్న విషయం తాగింది.అపస్మారక స్థితిలో కనిపించిన ఆమెను నిజాంబాద్ ఆసుపత్రికి తరలించారు.అయితే మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు.భవాని (22) చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిందని మృతు రాలు తల్లి కౌసల్య ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్సై భార్గవ్ గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## ఎన్‌సిసి జాతీయ తలసైనిక్ క్యాంపును పూర్తిచేసిన పాల్సన్ రాజ్

**గోదావరిఖని, జనంసాక్షి :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోదావరిఖనిలో బీకాం సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థి పాల్సన్ రాజ్ ఎన్సిసి విభాగంలోని జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మకమైన తల్సైనిక్ క్యాంపు 2025ను విజయవంతం గా పూర్తి చేయడం జరిగింది. 9వ బెటాలియన్ కరీంనగర్లో క్యారెట్ గా ఉన్న పాల్సన్ నిజాంబాద్ గ్రూపు స్థాయిలో ఈ క్యాంపుకి ఎంపికైన ఏకైక విద్యార్థి కావడం గమనార్హం. ఈ క్యాంపులో భాగంగా 12 రోజులు న్యూఢిల్లీలోని డిజి ఎన్సిసి ఆధ్వర్యంలో ఫైరింగ్ విభాగంలో క్యాంపు ని విజయవంతంగా పూర్తి చేసి కళాశాలకు విచ్చేసిన సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా, వైస్ ప్రిన్సిపల్ సాంబశివరావు, ఎన్సిసి అధికారి బి. తిరుపతి, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

# దసరా సంబరాలకు ఘన ఏర్పాట్లు

- జవహర్‌లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో ఉత్సవ వైభవం
- ఎమ్మెల్యే చొరవతో సింగరేణి, మున్సిపాలిటీ సంయుక్త ఆధ్వర్యం ఏర్పాట్లు
- శివారెడ్డి పరిశీలన, కళాకారులతో అంగరంగ వైభవం
- పోలీసు, మున్సిపల్ సహకారంతో కార్యక్రమం విజయవంతం



**గోదావరిఖని, సెప్టెంబర్ 21 (జనం సాక్షి):** రామగుండం నియోజకవర్గంలోని జవహర్‌లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో సింగరేణి, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాబోయే దస రా సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ఊపందుకున్నాయి. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చొరవ, సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశాల మేరకు ఈ ఉత్సవాలను అంబరాన్నంటేలా జరుపనున్నారు. ఈ ఏర్పాట్లను పరిశీలించేందుకు సినిమా నటుడు, టీవీ యాంకర్ శివారెడ్డి క్రీడా మైదానాన్ని సందర్శించారు. ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ, దసరా సంబరాలను అపూర్వంగా నిర్వహించేందుకు అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు, కార్మిక కుటుంబాలకు ఆనందాన్ని పంచేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నామని, ఈ ఏర్పాట్లను పరిశీలించేందుకు హైదరాబాద్ నుంచి శివారెడ్డి ప్రత్యేకంగా విచ్చేసినట్లు చెప్పారు. పోలీసు శాఖ, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, ఇతర సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అనంతరం శివారెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే చొరవతో దసరా ఉత్సవాలను ఇప్పటివరకూ ఎన్నడూ లేని విధంగా ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. రావణ దహనం, మిరుమిట్లు గొలిపే లైటింగ్, క్రాకర్స్, సినిమా పాటలతో కూడిన భారీ సెట్టింగ్‌లు, ప్రముఖ నటులు, యాంకర్లు, కళాకా రులతో అంగరంగ వైభవంగా కార్యక్రమాలు జరుగనున్నాయని చెప్పారు. వేదికను అనుకూలంగా తీర్చిదిద్దేందుకు, ఏర్పాట్లను పరిశీలించేందుకు తాను సందర్శించినట్లు వివరించారు. యాంకరింగ్ నుంచి నృత్య ప్రదర్శనల వరకు అద్భుతమైన కళాకారుల బృందంతో ఈ ఉత్సవాలు ఆనందోత్సాహాల మధ్య జరుగనున్నాయని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎసిపి మడత రమేష్, సిఐ ఇంద్రసేనారెడ్డి, డిజిఎం సివిల్ వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, దీటి బాలరాజు, పొలసాని శ్రీనివాస్, పెద్దెల్లి ప్రకాష్, లింగస్వామి, ముస్తాఫా, గట్ల రమేష్, సన్నీ, అల్లి శంకర్, సాయి, విజయ్, సింగరేణి అధికారులు డిజిఎం ఏరియా వర్క్‌షాప్ జితేందర్ సింగ్, రామ్‌మోహన్, పర్సనల్ అధికారులు వేణు, హనుమంత రావు, శ్రావణ్ కుమార్, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### దుర్గాదేవి శరన్నవరాత్రి

# ఉత్సవాలకు పకడ్బందీ భద్రత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (జనం సాక్షి):** దసరా, దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, భద్రత, బందోబస్తు కోసం ఆన్‌లైన్ నమోదు తప్పనిసరని జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర సూచించారు. నవరాత్రి మండపాలు, ఊరేగింపులకు అనుమతి కోసం తెలంగాణ పోలీసు వెబ్‌సైట్ (https://policeportal.tspolice.gov.in)లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. మండప నిర్వాహకులు భద్రత, నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.

- ఆన్‌లైన్‌లో మండపాల నమోదు తప్పనిసరి
- సీసీ కెమెరాలు, క్యూలైన్లు ఏర్పాటు చేయాలి
- డీజేలు నిషేధం, రాత్రి 10 తర్వాత స్పీకర్లు వాడకూడదు
- అగ్ని ప్రమాదాల నివారణకు కఠిన జాగ్రత్తలు

ప్రతి మండప నిర్వాహకుడు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడం ద్వారా పోలీసు శాఖ సమర్థవంతమైన భద్రతా చర్యలు చేపట్టగలదని ఎస్పీ తెలిపారు. మండపాల పూర్తి బాధ్యత నిర్వాహకులదేనని, ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. శోభాయాత్ర, విగ్రహ నిమజ్జనం నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని, మండపాలు ప్రజా రవాణా, ఎమర్జెన్సీ వాహనాలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సంబంధిత శాఖల నుంచి మండప స్థలానికి అనుమతులు తప్పనిసరని, కమిటీ సభ్యుల వివరాలు, ఫోన్ నంబర్లు స్పష్టంగా ప్రదర్శించాలని తెలిపారు. రాత్రి 10 గంటల తర్వాత స్పీకర్లు వాడకూడదని, డీజేలు పూర్తిగా నిషేధమని ఎస్పీ స్పష్టం చేశారు. 24 గంటలూ వాలంటీర్లు హాజరుగా ఉండాలని, భక్తుల కోసం క్యూలైన్లు, అగ్ని ప్రమాదాల నివారణకు నీటి బకెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. మద్యం సేవించడం, పేకాట, అసభ్య నృత్యాలు, ఇతర మతాలను కించపరిచే ప్రసంగాలు నిషేధమని, ప్రతి మండపంలో తనిఖీ పుస్తకం ఉంచాలని ఆదేశించారు. అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. దీపాలను ఇసుక లేదా బియ్యం పై ఉంచి, ఎలక్ట్రిఫికేషన్ నిపుణులతో షార్ట్ సర్క్యూట్‌లను నివారించాలని, అలంకరణలో గాలి వల్ల అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విగ్రహ రవాణాలో కరెంటు తీగలకు తాకకుండా జాగ్రత్తలు పాటించాలని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని హెచ్చరించారు. సందేహాలు ఉంటే స్థానిక పోలీసులను లేదా డయల్ 100ను సంప్రదించాలని ఎస్పీ సూచించారు.





# సిరిసేడు గ్రామంలో పోలీసుల కార్డెన్ సెర్చ్

- నేరాలను అదుపు చేయడానికే ఈ కమ్యూనిటీ కాంట్రాక్ట్ కార్యక్రమాలు
- హుజురాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మాధవి

**జమ్మికుంట సెప్టెంబర్ 21 (జనం సాక్షి) :** ప్రజల్లో పోలీసుల పట్ల భయం పోగొట్టడంతో పాటు నేరాలను అదుపు చేయడానికి ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని హుజూరాబాద్ ఏసిపి మాధవీ అన్నారు. ఆదివారం ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో పోలీసులు ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి మాధవి మాట్లాడుతూ గ్రామం లో ఇంటింటి సోదాలు నిర్వహించి సరైన ధ్రువ పత్రాలు లేని 75 వాహనాలను సీజ్ చేశామన్నారు.నంబర్ ప్లేట్ లేని వాహనాలకు వారి రిజిస్ట్రేషన్ పత్రాలు పరిశీలించి వాటికి నంబర్ ప్లేట్లను పెట్టించామన్నారు. పోలీసులు ప్రజలతో వ్యక్తిగతమైన పరిచయాలు ఉంటే ప్రజలు ఏదైనా సమస్యలు వచ్చిన లేదా ఏదైన నేరపూరిత సమచారాన్ని వ్యక్తిగతంగా ఇస్తారని అన్నారు. అలాగే నేరాలను అదుపు చేయడానికి పోలీసులకు ప్రజల సహకారం కూడా అవసరమని, మైనర్లకు వెహికల్స్ ఇవ్వరాదని అన్నారు. రాబోయే దసరా పండుగ సెలవులలో తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్య క్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్, వీణవంక ఎస్ఐ తిరుపతితో పాటు దాదాపు నలభై మంది పోలీసులు పాల్గొన్నారని ఏసిపి మాధవి అన్నారు.



## గ్రామ గ్రామాన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** గ్రామ గ్రామాన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఆదివారం ప్రారంభమయ్యాయి. పితృ అమావాస్య నుండి 7,9 రోజులు బతుకమ్మ వేడుకలను నిర్వహించుకునేందుకు మహిళలు సిద్ధమయ్యారు. ఉదయం వేళనే మార్కెట్ ఏరియాలో గునుక, తంగేడు పువ్వులు, చామంతి, బంతి గడ్డిపువ్వులతో బతుకమ్మలను పేర్చారు.సాయత్రం మహిళలు పలు కూడలిలో బతుకమ్మ ఆటలు ఆడారు.మహిళలు రామా రామా ఉయ్యాలో...శ్రీరామా చంద్రుడు ఉయ్యాలో అంటూ పాటలు పాడి తమ సమీప ప్రాంతంలోని చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.అనంతరం దగ్గరలోని ఆలయాలకు వెళ్ళి స్వామి వారిని దర్శించుకున్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా గుర్తించాలి

- బాపూజీ చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి
- ప్రాంతమా పదవ అంటే.. ప్రాంతానికే ప్రాధాన్యమన్నారు
- జాతిపితగా ప్రకటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలిపా
- దశాబ్దాల పోరాటానికి ..నిలువెత్తు నిదర్శనం
- తెలంగాణ ఉద్యమానికి నాంది పలికింది బాపూజీయే
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి



రాయికల్ సెప్టెంబర్ 21(జనం సాక్షి )
తెలంగాణ తొలి దశ ఉద్యమం నుండి పదవి కాంక్ష లేకుండా ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిన కొండ లక్ష్మణ్ బాపూజీ పోరాటాన్ని పాఠ్యాంశంలో చేర్చడంతో పాటు తెలంగాణ జాతిపితగా గుర్తించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించినట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయికల్ పట్టణంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ప్రజలకు విముక్తి దొరకాలంటే ప్రత్యేక రాష్ట్రం తప్ప మరో దారి లేదనుకున్న బాపూజీ తెలంగాణ ఉద్యమానికి నాంది పలికారన్నారు.తొలి దశ తెలంగాణ ఉద్యమంలో బాపూజీది కీలక పాత్ర అని తెలంగాణ గౌరవం దెబ్బతిన్న ప్రతిసారి ఆయన తన నిరసన స్వరం వినిపించారని తెలిపారు.90 ఏళ్ల వయస్సులో ఎముకలు కొరికే చలిలో ఢిల్లీలో దీక్ష చేశారని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే తన ధ్యేయమని చెప్పి మాటకు కట్టుబడి చివరి నిమిషం వరకు చిత్తశుద్ధితో ఉద్యమించారని గుర్తు చేసారు.నిజం వ్యతిరేక పోరాటం, వెనుకబడిన కులాల ఉద్యమం,చేనేత సహకార ఉద్యమం,1969లో తొలి దశ తెలంగాణ ఉద్యమం లాంటి నాలుగు రకాల ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఉద్యమ స్ఫూర్తి ప్రదాత కొండ లక్ష్మణ్ బాపూజీ అని ఉద్ఘాటించారు.అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవడంలో ప్రధాన పాత్ర పోషించింది కొండ లక్ష్మణ్ బాపూజీ అని వివరించారు.కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి ఆరంభంలో ఉద్యమానికి మద్దతుగా కేంద్ర కార్యాలయం ఏర్పాటుకు కొండా లక్ష్మణ్ తన భవనాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు.బాపూజీ నికార్సైన గాంధీయవాది అని కాంగ్రెస్ రాజకీయాల్లో ఎదిగినప్పటికీ తెలంగాణ ఆకాంక్ష కోసం మంత్రి పదవిని లెక్క చేయలేదని నైజం స్టేట్ లో తెలంగాణ పద్మశాలి సంఘం స్థాపించి ఉద్యమించారని తెలిపారు.క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న కొండా లక్ష్మణ్ బాపూజీ 1952 నాన్ ముల్కీ ఆధీన ఉద్యమంలో పోరాటం చేశారన్నారు.ప్రాంతమా.. పదవ అంటే.. ప్రాంతానికే తన ప్రాధాన్యమని చాటిచెప్పిన గొప్ప మహోన్నత వ్యక్తి అన్నారు. గాంధీజీ మాదిరిగా శాంతియుత పోరాటంలో తెలంగాణ బాపూజీగా గుర్తింపు పొందారని అందుకే కొండా లక్ష్మణ్ బాపూజీ మూడు తరాల వారికి వారధిగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం,ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి ఆడెపు నర్సయ్య, మండల అధ్యక్షులు గాజెంగి అశోక్,యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్,పోపా సంఘం దాసరి రామస్వామి,
యువజన సంఘం ఉపాధ్యక్షులు సింగని సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్, కోశాధికారి బొమ్మ కంటి నవీన్,మాజీ అధ్యక్షులు మ్యాకల కాంతారావు, ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,సంఘం సభ్యులు మ్యాకల రమేష్,వాసం దిలీప్, గుట్ట సత్యనారాయణ, భూమేశ్వర్, రాజేశం, మచ్చ శేఖర్, లక్ష్మీనారాయణ, మధు, సింగని శ్యాం,మాచర్ల మారుతి, ఆనందం, అశోక్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పని చేసి
# అటవీ సంపద సంరక్షించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,సెప్టెంబర్ 21(జనంసాక్షి) :**
జిల్లాలోని రెవెన్యూ, పోలీసు, అటవీ శాఖ అధికారు లు సమన్వయంతో పని చేస్తూ అటవీ సంపదను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు, డీసీపీ కరుణాకర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో అటవీ నరికివేత జరగడానికి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడానికి వీలు లేదని, అటవి నరికివేతకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ కొత్త అటవీ ఆక్రమణలు అనుమతించవద్దని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి శివయ్య ఆటవి యొక్క స్థితిగతులపై ప్రొజెక్టర్ ద్వారా అధికారులకు వివరించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఏసీపిలు కృష్ణ, రమేష్, అటవీ శాఖ అధికారులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో నేటి నుండి శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో నేటి నుండి అక్టోబర్ 2 వరకు 11 రోజులపాటు శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు.నవరాత్రి ఉత్సవా ల సందర్భంగా శ్రీ స్వామివారి ఆర్జిత సేవలు, నిత్య కళ్యాణ ములు, మహా లింగార్చన, శ్రీ సత్య నారాయణ వ్రతములు, ఆకుల పూజలు, పల్లకి సేవలను ఆలయ అధికారులు రద్దు చేశారు. అభిషేకములు, అన్నపూజలు సమయాను కులముగా జరుగుతాయ న్నారు. అక్టోబర్ 1 బుధవారము మహార్ణ వమి సందర్భంగా అమ్మవారి తెప్పోత్సవము, 2 గురువారము విజయ దశమి (దసరా) అంబారి సేవ శమీ పూజల క్రమంలో రెండు రోజులు పెద్ద సేవ టికెట్లను రద్దు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# మహమ్మద్ ప్రవక్త (స) జీవితమే ఒక సందేశం






- ఇదే సకల మానవుల జీవితాల సాఫల్య మార్గం
- పలువురు ప్రముఖుల ఉవాచ

**ఖమ్మం, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :**
చీకటిలో వెలుగులా, ఎడారిలోఒయాసిస్సుల ఈ ప్రపంచానికి మార్గదర్శకుడిగా ప్రభవించిన మానవాళి చిట్టచివరి ప్రవక్త మహమ్మద్ (స) జీవితమే ఒక సందేశం అని ఇదే సకల మానవుల జీవితాలకు సాఫల్య మార్గమని పలువురు ప్రముఖులు ప్రవచించారు. శనివారం రాత్రి 7 నుండి రాత్రి 12 గంటల వరకు మహమ్మద్ ప్రవక్త (స) జీవితం-సందేశం అంశంపై ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా ముజాహిద్ ఇషాతి అధ్యక్షతన, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ పర్యవేక్షణలో స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలోజరిగిన ధార్మిక సభలో తొలుత ముస్లిం పర్సనల్ లా బోర్డు జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ రాజ్య సభ సభ్యులు మౌలానా ఉబేద్దుల్లా ఖాన్ అజ్మీ మాట్లాడుతూ.. మదర్ డే, ఫాదర్ డే, చిల్డ్రన్స్ డే, ఇండిపెండెన్స్ డే అంటూ మనం ఎన్నో డేలు జరుపుకుంటున్నాం.. నిజంగా మనం మానవులు అనే స్పృహతో మానవత్వంతో సత్ప్రవర్తన కలిగి ఉంటే.. సిరాతుల్ నబీ ఒకటే సరిపోతుందన్నారు. పైన చెప్పిన డేలు జరుపుకొనే వారంతా తమ తల్లితండ్రులను ఎలా చూసుకుంటున్నారని ప్రశ్నించారు. సిరా తుల్ నబీ చేయడం మంచిదే కానీ ఈ సందర్భంగా డీజేలు వాడటం మంచిది కాదని అంటూ ముస్లింలుగా పుట్టడం గొప్ప కాదు ముస్లింలుగా జీవించడం గొప్ప అన్నారు. ప్రవక్త పుట్టిన రోజు ప్రదర్శనలు ఎక్కడనుండి ప్రారంభం అయినా అవి ఆసుపత్రులు వద్ద ముగిసిపోవాలీ. ఆసుపత్రుల్లో ఉండే రోగులను కులమతాల తేడా లేకుండా ఆదుకోవాలని సూచించారు. తనను పుట్టించిన వాడి హక్కులను, తాను పుట్టించిన వారి హక్కులను నెరవేర్చేవాడే ముస్లిం అని స్పష్టం చేశారు. మహమ్మద్(స) జీవితం, సందేశం మనకు ఇదే బోధిస్తు ందన్నారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని రాంపూర్ ఎంపీ మౌలానా మహిబుల్లా నద్వి మాట్లాడుతూ.. అల్లా ద్వారా ఖురాన్ మాధ్యమంగా మహమ్మద్ (స) జీవితం బి సందేశంను ఆచరణ రూపంలో మన ప్రస్థానం సాగితే మన జీవితాలు సాఫల్యం చెందుతాయని పేర్కొన్నారు. జేఎన్ యురీ మాజీ ప్రొఫెసర్, సూఫీ సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ హఫీజుర్ రెహ్మాన్ మాట్లాడుతూ.. చరిత్రలో ఎన్నో పవిత్ర గ్రంథాలు వచ్చాయి, అంతరించిపోయాయి. అలాగే ఎంతో మంది ప్రవక్తలు వచ్చారు, వెళ్లిపోయారు. అల్లా స్వయంగా వాగ్దానం చేసినట్లు ఖురాన్ మాత్రమే ప్రళయం వరకు శాశ్వతంగా ఉంటుందని, అదేవిధంగా మహ్మద్ ప్రవక్త (స) జీవితం సందేశం కూడా ప్రభావితంగా ఉంటుందన్నారు.

ఖురాన్ చదువుకుంటూపోతే మహమ్మద్ ప్రవక్తను కూడా చదువుకుంటూ పోయినట్లేనని చెప్పారు. ఒక చరిత్ర విద్యార్థికు చరిత్రను బోధిస్తుంది. సైన్స్ విద్యార్థికి సైన్స్ పాఠాలను బోధిస్తుంది ఖురాన్ మాత్రమే అన్నారు. ఇస్లాం మార్గంలో ప్రయాణించే వారికి ఎలాంటి ఆటంకాలు ఎదురుకావని తెలిపారు. మౌలానా అనిస్ అహ్మద్ ఆజాద్ ఖాస్మి మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త ఎవరని సామాన్యులను అడిగితే ఫలానా ఆయన కుమారుడు, ఫలానా ఆమె కొడుకు, ఫలానా ఆయన మనవడు అంటూ చెప్పుకోస్తారని నిజానికి ఆయన ఎవరు? ఏమిటి ఆయనలోని విశేషాలు అనేది స్వయంగా తానే చెప్తానని అల్లా పేర్కొనడం గమనించదగ్గ అంశం అన్నారు. పగలు సూర్యుడు వల్ల వెలుగురాత్రులు లైట్ల వల్ల వెలుగు వలే మానవుల జీవితాలలో వెలుగులు నింపిన వ్యక్తి మహమ్మద్ ప్రవక్త (స) అన్నారు. మన ప్రధాన నేరం ఆయన జీవితాన్ని తద్వారా అందించిన సందేశాన్ని మనం ప్రజలలో వ్యాప్తి చేయకపోవడమే అని తెలిపారు. తెలుగు ప్రసంగికులు మౌలానా అబ్దుల్ వస్తా ఆన్ మాట్లాడుతూ.. మనమంతా ఆదామ్ సంతతి మనలో ఎలాంటి హెచ్చు తగులు లేవు. మనమంతా ఒకటే అనే ప్రబోధించిన మహమ్మద్ ప్రవక్త (స) సకల మానవాళి కోసం ప్రభవించిన ఆఖరి ప్రవక్త అని స్పష్టం చేశారు. సభకు ముందు సాయంత్రం ఎఫ్ సీఐ ప్రాంతం నుండి ఎస్ఎస్ పి గెస్ట్ హౌస్ వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ తలపెట్టారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ సయీద్ అహమద్ ఖాస్మి, హాఫిజ్ జవాద్ అహ్మద్, మహమ్మద్ అసద్, ఎండి. సాధిక్ అహ్మద్, హాఫిజ్ జక్కీవుల్ల, ఐక్య సంఘం తెలంగాణ నాయకులు షేక్ గౌస్ ఉద్దీన్, సయ్యద్ కరీం, షేక్. భాసిత్ అలీ, షేక్. మహబూబ్ పాషా, షేక్. అబ్దుల్ రెహమాన్, సయ్యద్ రషీద్, షేక్ గాలిబ్, షేక్ మహబూబ్ పాల్గొన్నారు.

# మహమ్మద్ బోధనలు సమస్త మానవాళికి మార్గదర్శకత్వం

- మొహమ్మద్ (స) కేవలం ముస్లింల దైవ ప్రవక్త కాదు, సమస్త మానవాళి కోసం వచ్చిన దైవ ప్రవక్త.
- జమాత్ ఇస్లామీ హింద్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అజరుద్దీన్.





కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):
జమాతే ఇస్లామీ హింద్ కరీంనగర్ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రవక్త మొహమ్మద్ (స) జన్మదిన మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు ప్రముఖ హోటల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అజరుద్దీన్, మహమ్మద్ ఫక్రుద్దీన్ జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర సెక్రెటరీ షోహెబ్ అహ్మద్ ఖాన్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ హైరుద్దీన్ లతో కలిసి ఈ సందర్భంగా జమాత్ ఇస్లామీ హింద్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అజరుద్దీన్
మాట్లాడుతూ... దైవ ప్రవక్త మహమ్మద్( స) బోధనలు సమస్త మానవాళికి మార్గదర్శకత్వం, మొహమ్మద్ (స) కేవలం ముస్లింల దైవ ప్రవక్త కాదు వారు సమస్త మానవాళి కోసం వచ్చిన చిట్టచివరి దైవ ప్రవక్త వారి బోధనల ద్వారా ఒక ఉత్తమ సమాజాన్ని నెలకొల్పే అవకాశం ఉందని జమాతే ఇస్లామీ హింద్ భావిస్తుందని ఇదే ఉద్దేశాన్ని దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ శాఖ వారు కుల మతాలకు అతీతంగా ఒక మాసం వరకు ఉద్యమాన్ని కొనసాగించారు. ఉద్యమంలో గురుద్వారా లో, సాయిబాబా మందిరంలో కుల సంఘాలు విద్యావంతుల సమావేశాలు రాజకీయ పార్టీల ముఖ్యులతో కలిసి ప్రవక్త మొహమ్మద్( స) బోధనలను తెలిపారు. సర్కస్ గ్రౌండ్లో సెప్టెంబర్ 19, 20, 21, మూడు రోజుల ప్రదర్శన నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో ఈ మూడు రోజుల్లో కుల మతాలకు అతీతంగా దరిదాపు 25 వేల మంది సందర్శకులు పాల్గొనడం జరిగిందని, 21వ తేదీన గొప్ప బహిరంగ సభను నిర్వహించడం జరిగిందని జమాతే ఇస్లామీ హింద్ మానవసేవే మాధవసేవ గా భావిస్తుందని, ఏ సమయంలో మానవులు బాధలు ఉంటే వారిని ఆదుకొనడానికి తన వంతు కృషిని చేస్తుంది జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు ఆసుపత్రులు వడ్డీ రహిత సొసైటీలో ఇలాంటి మొదలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అజరుద్దీన్, మహమ్మద్ ఫక్రుద్దీన్ జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర సెక్రెటరీ షోహెబ్ అహ్మద్ ఖాన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ హైరుద్దీన్ పాల్గొన్నారు.





హైదరాబాద్‌లో హైడ్రా మరోసారి బుల్డోజర్లకు పనిచెప్పింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో సర్వే నంబర్ 397లో 300 ఎకరాలకు పైగా ఉన్న భూమిలో నిర్మించిన ఇండ్లను కూల్చివేశారు. దీంతో బాధితులు లబోదిబోమంటూ బోరున విలపించారు. హైడ్రా మీద మన్నువడ.. మమ్మల్ని రోడ్డుపాలు చేసింద్రు అని మహిళలు మండిపడ్డారు.




# గూడు చెదిరే గుండె పగిలే

## ఈ పాపం ఎవరిది?

- తిలాపాపం తలా పిడికెడు..
- పండుగ పూట పగిలిన పేద గుండెలు


**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆనందోత్సవాల్లో మునిగి అమావాస్య బతుకమ్మ జరుపుకుంటున్న వేల కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం లోని బడుగు జీవుల బతుకుల లో అమావాస్య చీకటిని మిగిల్చింది.సొంత ఇల్లు ఉండాలి అనే ఆశతో కబ్జాదారుల కబంధ హస్తాల్లో చిక్కుకొని తక్కువ ధరకు సొంత ఇల్లు కల నెరవేరుతుందని ఆశపడ్డ బడుగు జీవుల అడియాశగా మారింది. వారి కలలు కలలుగానే మిగిలిపోయాయి. తాళిబొట్టు అమ్ముకొని గూడును నిర్మించుకున్న పేదవారి గూడు చెదిరిపోయింది. ఇక వివరాల్లోకి వెళితే గాజులరామారం సర్వే నెంబర్ 307 లో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ కు సంబంధించిన 317 ఎకరాల భూమి ఉంది. ఈ భూముల్లో కొందరు కబ్జాదారులు గత కొన్ని సంవత్సరాలుగా కబ్జాలకు పాల్పడి ఎలాంటి అనుమతులు లేకుండా 60 గజాల ప్లాట్లు లేఔట్ గా విభజించి ఎందరో నిరుపేదలకు విక్రయించారు. సొంతింటి కల ఆశయం నెరవేరుతుంది అన్న ఆశతో తాము కష్టపడి సంపాదించుకున్న సొమ్మును కబ్జాదారుల చేతుల లో పోసి నోటరీ పత్రాలను తీసుకొని తాము సొంతింటి వారి మయ్యామనే సంతోషపడ్డారు. వారి సంతోషం ఎక్కువసేపు నిలువలేదు పేద ప్రజల పై హైడ్రాబాంబు పడింది. అమావాస్య బతుకమ్మ సంబరాలు జరుపుకుందామని తెల్లవారి లేచేసరికి హైడ్రా,పోలీస్ డిపార్ట్మెంట్, డిఆర్ఎఫ్,రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ శాఖ తదితర డిపార్ట్మెంట్ల అధికారులు దాదాపు 400 మంది సిబ్బంది దాదాపు 40 జెసిబి లతో కూల్చివేతలను చేపట్టారు.

### తప్పు ఎవరిది?

సొంతింటి కల సహకారం చేసుకోవడానికి ప్రభుత్వ స్థలాన్ని కొనుగోలు చేసిన పేద ప్రజలదా? కబ్జా చేసి వారికి విక్రయించిన కబ్జాదారులదా? ప్రభుత్వ స్థలం దర్జాగా కబ్జా అవుతున్న పట్టించు కోని అధికారులదా? రాత్రికి రాత్రే కబ్జా ఖాళీగానే విషయం స్పష్టం గా అర్థమవుతుంది. దాదాపుగా పది సంవత్సరాల నుండి 307 సర్వే నెంబర్‌లో కబ్జా జరుగుతున్న అధికారులు ఎందుకు పట్టించు కోలేదు అనే అంశం చర్చనీయాంశంగా మారింది. రూములు నిర్మించుకున్న ప్రాంతంలో మున్సిపల్ అధికారులు సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ శాఖ అధికారులు కరెంట్ మీటర్ సదుపాయం కల్పించడం వలన సదరు నిరుపేద ప్రజలు తమ స్థలానికి, ఇండ్లకు ఎలాంటి డోకా లేదని భావించడంలో తప్పేముందని పలువురు ప్రశ్నిస్తున్నారు.




### బాధితుల ఆందోళన...




బతుకమ్మ పండుగను జరుపుకుంటున్నామని తెల్లవారు నిద్రలేచేసరికి తమ గూడును కోల్పోతామని ఊహించలే దని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. తమ పాఠ్య పుస్తకాలను సైతం వృక్తం కోల్పోయామని చిన్నారులు ఏడుస్తూ చెప్పిన మాటలు స్థానికులను కంటతడి పెట్టించా యి. తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఆకస్మాత్తు గా దాడులు జరపడే వెంటనే వారు ప్రశ్నించారు. జీవన ప్రభుత్వమని చెప్పుకుంటున్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీదల ఇళ్లను కూల్చివేయడం ఏమిటని ఆందోళన వ్యక్తం చేశారు. తాము కరెంట్ బిల్లులు, అదేవిధంగా కొందరు ఇంటి పన్నులను సైతం చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా నివాసం ఉంటున్న తమ నివాస గృహాలపై దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు.

### అధికారులపై తిరగబడిన స్థానికులు.. రాళ్లతో దాడి

కూల్చివేత జరుపుతున్న అధికారులపై కొందరు వ్యక్తులు రాళ్లతో దాడికి పాల్పడ్డారు. జెసిబిని ధ్వంసం చేశారు. ఈ ఘటనలో డిఆర్ఎఫ్ సిబ్బం దికి గాయాలయ్యాయి. ఈ సందర్భంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితు లు నెలకొన్నాయి.

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన పలువురు రాజకీయ నాయకులు

కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన శ్రీశైలం గౌడ్‌తోపాటు స్థానిక నాయకులు సంఘటన స్థలాన్ని చేరుకొని బాధితులను పరామర్శించారు.



### అధికారుల వివరణ

సర్వే నెంబర్ 307 పూర్తిగా స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు సంబంధించినదని ఈ సర్వే నెంబర్‌లో 317 ఎకరాల స్థలము ఉన్నట్లు తెలిపారు. ది ఈ స్థలాన్ని కబ్జాదాల నుండి కాపాడుకునే భాగంగానే కూల్చివేతలను జరిపినట్లు పేర్కొన్నారు. వ్యక్తులు నివసిస్తున్న గృహాలపై కూల్చివేతలు జరపడం లేదని తెలిపారు. ఈ స్థలం విలువ దాదాపు 15 వేల కోట్ల రూపాయల విలువ ఉంటుందని అధికారులు అంచనా వేశారు. చట్ట ప్రకారం ప్రభుత్వ స్థలాన్ని కాపాడడంలో భాగంగానే తాము విధులు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి

- నగర కాంగ్రెస్ కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ ద్వారా పలు సమస్యలు పరిష్కారం
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రులలో చికిత్స పొందిన నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ ఆపద్బంధుగా ఉపయోగపడుతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ పలు సమస్యల పరిష్కారానికి వేదిక అయ్యిందని సిఎం రిలీఫ్ ఫండ్ తో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి లబ్ది దారులు కార్యాలయానికి వస్తున్నారని అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నామని నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో 38 మందికి దాదాపు 15 లక్షల రూపాయల విలువైన చెక్కులు నరేందర్ రెడ్డి అందజేశారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించాలి

**విపైఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్**



**పెద్దపల్లి,సెప్టెంబర్ 21(జనంసాక్షి) :** తెలంగాణ తొలి తరం ఉద్యమ నేత, త్యాగధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని ఆదివారం యువజన సంఘాలు, మహిళా సంఘాలు, వివిధ కుల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థి యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ "కొండా లక్ష్మణ్ బాపూజీ నిజమైన ప్రజానాయకుడు. ఆయన పదవులు, అధికారం కోసం కాకుండా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం జీవితమంతా పోరాటం చేశారు. నేటి యువత ఆయన ఆశయాలను, ఆయన చూపిన త్యాగస్ఫూర్తిని మార్గదర్శకంగా తీసుకోవాలి. ప్రజల హక్కుల కోసం ఆయన పోరాడిన తీరు మనందరికీ స్ఫూర్తి కావాలి. మనమంతా కులాలకతీతంగా కలిసికట్టుగా బాపూజీ ఆశయాలను కొనసాగించేందుకు ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మహిళా ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షురాలు అమరగాని మమత, మల్లెత్తుల సునీత,సాంబారి పద్మ, కోడూరి శ్రీలత, చాంద్ భీ, వివిధ ప్రజా,యువజన, కుల సంఘాల ప్రతినిధులు పెద్దల్ల బీరయ్య, డాక్టర్ అయిల రాజిరెడ్డి, కుంట మోహన్ రెడ్డి, దొడ్ల రాజయ్య, బొమ్మనవేణి సతీష్ ముదిరాజ్, దీకొండ ఆంజనేయులు,సాంబారి ఆంజనేయులు,కోడూరి తిరుపతి, రుద్ర రాజేశం, నాగుల అన్వేష్, ఎం.డి హైమద్,అనిల్,మహిళా ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూల్ డ్రింక్ అనుకుని యాసిడ్ తాగేశాడు

### చిరు వ్యాపారి మృతి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** కూల్ డ్రింక్ అనుకుని యాసిడ్ తాగేశాడు. దీంతో ఓ చిరు వ్యాపారి మృతి చెందాడు. ఈ ఘటన రహ్మత్‌నగర్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఒడిశాకు చెందిన సుశాంత్‌కుమార్ సాహు (43) తమ కుటుంబంతో కలిసి రహ్మత్‌నగర్‌లో నివాసం ఉంటుంటారు. రహ్మత్‌నగర్ చౌరస్తాలో సాహు టీ స్టాల్‌ను నిర్వహిస్తుండగా.. అతని భార్య సుమిత్ర టీచర్‌గా పనిచేస్తుంటారు. బాత్రూమ్ శుభ్రం చేసే యాసిడ్‌ను కొనుగోలు చేసిన సుమిత్ర ఖాళీ కూల్ డ్రింక్ బాటిళ్లల్లో నింపి వంటగదిలో దాచింది. ఈనెల 19వ తేదిన సాయంత్రం సాహు తన కుమార్తెను స్కూల్‌నుంచి ఇంటికి తెచ్చాడు. ఇంట్లో భోజనం చేశాక కూల్ డ్రింక్ తాగేందుకు కిచెన్ రూమ్‌లోకి వెళ్లాడు. కూల్‌డ్రింక్ అనుకుని యాసిడ్ బాటిల్‌ను తాగి పడిపోయాడు. గమనించిన కుటుంబీకులు సాహుకు వైద్యం కోసం అమీర్‌పేట్‌లోని ప్రైవేట్ దవాఖానాకు తరలించగా..చికిత్స పొందుతూ మృతి చెందాడు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విలువలతో రాజకీయాలు కొనసాగించిన కొండా లక్ష్మణ్ బాపూజీ

- టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీ గౌడ్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** విలువలతో రాజకీయాలు కొనసాగించిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీ గౌడ్ అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి పురస్కరించుకొని ట్యాంక్ బండ్ వద్ద వారి విగ్రహానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, విశారదన్ మహరాజ్, నారగోని, జాజుల శ్రీనివాస్ గౌడ్ తదితరులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తాను ఎంపీగా పనిచేసినప్పుడు తెలంగాణ ఏర్పాటు, తదితర విషయాలపై పలుమార్లు వారితో మాట్లాడిన జ్ఞాపకాలను మర్చిపోలేనని పేర్కొన్నారు. విలువలతో కూడిన రాజకీయాలను కొనసాగించిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. సాధించినది సగం తెలంగాణ మాత్రమేనని, సాధించాల్సింది సామాజిక తెలంగాణ అన్నారు. బహుజన వర్గాలకు రాజ్యాధికారం సాధించడమే కొండా లక్ష్మణ్ బాపూజీకి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఇందుకు బహుజన వర్గాలు ఐక్యంగా పని చేయాలన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు తీవ్ర అన్యాయం గురయ్యాయని పేర్కొన్నారు. తమ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత లభిస్తుందని.. ఎవరి డిమాండ్లనైనా విని పరిష్కరించే ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు.

## ఎవరిపైనా భాషను రుద్దడం లేదు

- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

**హైదరాబాద్ (జనంసాక్షి) :** త్రిభాషా విధానాన్ని వ్యతిరేకిస్తున్న తమిళనాడు ప్రభుత్వంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఏ రాష్ట్రంపైనా భాషను బలవంతంగా రుద్దడం లేదని, అటువంటి వాదనలు రాజకీయ ప్రేరేపితమని అన్నారు. ఐఐటీ మద్రాస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.''ఈ అంశంపై పార్లమెంటులో ఇప్పటికే స్పష్టత ఇచ్చాం. తమిళనాడు పాఠశాలలో తమిళం, ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ, మలయాళం, కన్నడ వంటి అనేక భాషలు బోధిస్తున్నారు. తమిళం, ఇంగ్లీష్ కాకుండా అనేక భాషలు బోధిస్తున్నప్పుడు మూడో భాషతో ఇబ్బంది ఏంటీ? ఇది తమిళనాడు ప్రభుత్వ రాజకీయ నిర్ణయం.ఒకటి నుంచి ఐదు వరకు రెండు భాషలు, ఆరు నుంచి పది వరకు మూడు భాషలు బోధించాలి. మాతృభాష తప్పనిసరి. మిగతా రెండు.. విద్యార్థుల ఐచ్ఛికాలు. కేంద్ర ప్రభుత్వం ఏ భాషనూ బలవంతంగా రుద్దడం లేదు. రాజకీయ భావజాలం ఉన్నవారు మాత్రమే దీన్ని వ్యతిరేకిస్తున్నారు. సమాజంలో కొత్త ఆలోచనను సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు'' అని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు.అనేక రాష్ట్రాలు ఇప్పటికే త్రిభాషా విధానాన్ని అనుసరిస్తున్నాయని కేంద్ర విద్యాశాఖ మంత్రి పేర్కొన్నారు. సంకుచిత రాజకీయ దృక్పథం ఉన్నవారే దీన్ని వివాదంగా మారుస్తున్నారని విమర్శించారు. భాష ఆధారంగా విభజన సృష్టించాలనుకున్న వారు విఫలమయ్యారని, వాటిని దాటి సమాజం ఎంతో ముందుకు సాగిందన్నారు.

## తెలంగాణలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

- హైదరాబాద్ శివారులో భారీ వర్షం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో నేడు, రేపు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.నేడు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్‌తో పాటు రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, భద్రాద్రి కొత్తగూడెం, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలకు భారీవర్ష సూచన ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.రేపు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాలకు భారీ వర్ష సూచన ఉంది. ఈ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. నగర శివారులోని పలు ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. భారీ వర్షానికి వాహనదారులు, ప్రయాణికులు అవస్థలు పడ్డారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై పలు చోట్ల వర్షపు నీరు చేరడంతో వాహనాల రాకపోకలు నెమ్మదిగా సాగుతున్నాయి.రాగల 3 రోజులు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అదే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వెల్లడిరచింది. ఈనెల 25 నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతం దాని సమీపంలోని ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో ఒక అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు. ఆ అల్పపీడనం దక్షిణ ఒడిశా.. ఉత్తరాంధ్ర కోస్తా తీరం సమీపంలో ఈనెల 26 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని తెలిపారు. ఈనెల 27 నాటికి అదే ప్రాంతంలో వాయుగుండం తీరం దాటే అవకాశం ఉందని వివరించారు.

# మేడారంలో ఎల్లుండి సీఎం పర్యటన

- రంగంలోకి దిగిన సీతక్క
- మేడారంలో అధికారులు, పూజారులతో సమీక్షలు
- లోటుపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 21(జనంసాక్షి) :** ఎల్లుండి మేడారం పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో మంత్రి సీతక్క రంగంలోకి దిగారు. సీఎం పర్యటన విజయవంతం చేసేందుకు ఆమె మేడారంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికార యంత్రాంగంతో పాటు సమ్మక్క సారలమ్మల పూజారులతో సమీక్ష చేపట్టారు. ఎస్ఎస్ తాడ్వాయి మండలం లోని మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం ను మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందర్శించనున్న నేపద్యం లో చేపట్టవలసిన ఏర్పాట్ల ను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పి షభరిష్ లతో కలిసి పరిశీలించారు. సమ్మక్క సారలమ్మ దేవాలయం, కమాండ్ కంట్రోల్ రూమ్ తో పాటు పరిసర ప్రాంతాలను వీక్షించి ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 23న మేడారానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్నారని, ఛాపర్ ద్వారా మేడారం చేరుకుంటారని, సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం, మేడారం మహా జాతరకు సంబంధించిన పనులను శంకుస్థాపన, అధికారులు, పూజారులతో సమీక్ష సమావేశం, ప్రెస్ మీట్ అనంతరం గుడి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన, సమ్మక్క సారలమ్మ అభివృద్ధిపై డిజైన్లను విడుదల చేయనున్నరని వివరించారు. సమ్మక్క సారలమ్మ దేవతలపై ముఖ్యమంత్రికి అపార నమ్మకం ఉన్నదని, మేడారానికి ముఖ్య మంత్రి రావడం చాలా సంతోషకరమని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా అధికారులకుపలు సూచనలు చేశారు. ఈ పర్యటనకు జిల్లా అధికార యంత్రాంగం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్ పి శబరిష్ ల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. అంతకు ముందు మేడారం ఐటీడీఏ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్ల పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఈఓ వీరస్వామి, ఏపిఓ వసంత రావు, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, జిల్లా అధికారులు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

- మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** వరద బాధితులకు సాయం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు.సికింద్రాబాద్ పరిధి రాంగోపాల్‌పేట్‌లోని వరద ముంపు ప్రాంతాల్లో ఆయన పర్యటించి మాట్లాడారు. వర్షాలతో ప్రజలు గల్లంత్కైన పరిస్థితి ఏర్పడటానికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని ఆరోపించారు. సీఎం వైఖరి ఆయన హోదాను తగ్గించే విధంగా ఉందన్నారు. బాధితులకు ఆర్థిక సాయం, నిత్యావసర సరకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నాలాల పూడికతీత పనులు చేపట్టాలని కోరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేల అంశంపై హరీశ్‌రావు స్పందించారు. బహిరంగంగా కాంగ్రెస్ కండువా మార్చుకుని పార్టీ మారలేదని చెప్పడం సిగ్గుచేటన్నారు. బతుకమ్మ పండుగ నేపథ్యంలో ప్రభుత్వం నిధులు విడుదల చేసి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

## భద్రతా ప్రమాణాలే పరిశ్రమ ప్రగతికి పునాది

- జాయింట్ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్‌ప్లోసివ్స్ మిశ్రా



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** భద్రతా ప్రమాణాలే పరిశ్రమ ప్రగతికి బలమైన పునాది అని పెట్రోలియం అండ్ ఎక్స్‌ప్లోసివ్స్ సేఫ్టీ ఆర్గనైజేషన్ జాయింట్ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్‌ప్లోసివ్స్ వీకే మిశ్రా తెలిపారు. దేశంలోని పారిశ్రామిక, వైద్య వాయువుల పరిశ్రమ ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ గ్యాసెస్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ 50వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 'ఇండస్ట్రియల్, మెడికల్ గ్యాసులపై ప్రాంతీయ భద్రతా సదస్సు'ను హైదరాబాద్‌లోని హోటల్ వెస్టిన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాలంలో ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ గ్యాసెస్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ విశేషంగా అభివృద్ధి చెందిందన్నారు. కోవిడ్ వంటి సంక్షోభ సమయంలో పరిశ్రమ చేసిన పనులు చాలా ప్రశంసనీయమైనవన్నారు. అయితే, మనం మన వంతు కృషి పూర్తిగా చేశామా? లేక మరింత మెరుగ్గా చేయడానికి అవకాశం ఉందా? అనే ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. అప్పుడే భవిష్యత్తు సంక్షోభాలను మరింత సమర్థవంతంగా ఎదుర్కోగలమన్నారు. ఆ సమయంలో లిక్విడ్ ఆక్సిజన్ నిల్వ, క్రయోజెనిక్ సిలిండర్ల ఏర్పాటు వంటి రెండు ప్రధాన అంశాలు సక్రమంగా ఉంటే, పరిస్థితుల నిర్వహణ మరింత సులభంగా జరిగేదేమోనని చెప్పారు. అలాంటి అంశాలపై పునరాలోచన చేయాలన్నారు. ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ గ్యాసెస్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ పరిశ్రమకు, వ్యాపారవేత్తలకు అందించిన సహకారం అభినందనీయం అన్నారు. భద్రతా ప్రమాణాలను ఉన్నతంగా ఉండాలంటే, సిలిండర్ల గుర్తింపు, పీరియాడిక్ టెస్టింగ్, వాడని సిలిండర్లను రద్దు చేయడం వంటి అంశాలపై కఠినంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ గ్యాసెస్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాకేత్ టికూ మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాల్లో ఈ అసోసియేషన్ భారత గ్యాస్ పరిశ్రమకు స్వరంగా నిలిచిందన్నారు. పరిశ్రమ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ భద్రత, ఆవిష్కరణలకు అగ్రగామిగా ఉందన్నారు.

## నగర వ్యాప్తంగా బతుకమ్మ పండుగకు జీహెచ్‌ఎంసీ విస్తృత ఏర్పాట్లు



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** సాంప్రదాయ బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు గ్రేటర్ జీహెచ్‌ఎంసీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఈసారి నగర వ్యాప్తంగా 384కి పైగా బతుకమ్మ కుంటలు, చెరువులు, తాత్కాలిక కుంటలు, ట్యాంకులు సిద్ధం చేశారు. ప్రజల సౌకర్యార్థం 82 తాత్కాలిక మరుగుదొడ్లు, 45 వేల తాత్కాలిక విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. వేడుకలు జరిగే ప్రదేశాలలో 1,450 శానిటేషన్ సిబ్బంది పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టనున్నారు. ప్రధాన వేడుకల వేదికలు పీపుల్స్ ప్లాజా-నెక్లెస్ రోడ్, ఎల్.బి స్టేడియం, జలవిహార్, కాప్రా చెరువు, ఉప్పల్ నల్లా చెరువు, సరూర్ నగర్ చెరువు, చార్మినార్, రాజేంద్రనగర్, మెహదీపట్నం, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కూకట్‌పల్లి, ముషీరాబాద్, అంబర్‌పేట్, సికింద్రాబాద్, బేగంపేట్, సేరిలింగంపల్లి తదితర ప్రాంతాల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు. చెరువుల వద్ద శుభ్రత కార్యక్రమాలు, దోమల నివారణ స్ప్రేలు, భద్రతా చర్యలు ఇప్పటికే చేపట్టారు. మహిళా సంఘాలు, వాలంటీర్లు, స్థానిక సంఘాల సహకారంతో ఈసారి బతుకమ్మ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో మరింత ఉత్సాహభరితంగా జరిగేలా ఏర్పాట్లు చేసారు.

## ఎస్సీ స్టడీ సర్కిల్స్‌కు నిధులు కేటాయించాలి

- ఉచిత కోచింగ్ ఇవ్వాలి
- డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్

**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 ఎస్సీ స్టడీ సర్కిల్లో 9 నెలలుగా నిధుల కొరతతో ఎటువంటి కోచింగ్ నడపటం లేదని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ లు ప్రకటన లో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 ఎస్సీ స్టడీ సర్కిల్ సెంటర్లలో సంవత్సరానికి రెండు బ్యాచ్స్ తో మొత్తం 2400 మందికి ఉచితంగా కోచింగ్ ఇవ్వవలసి ఉండగా దాదాపు 12 నెలలుగా ఎటువంటి కాంపిటేటివ్ కోచింగ్ ఇవ్వడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటిసున్న ఈ సమయంలో ఎస్సీ స్టడీ సర్కిల్లో ఉచిత కోచింగ్ అందుబాటులో లేకపోవడంతో ఎస్సీ విద్యార్థులు కాంపిటేషన్ లో వెనకబడి తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. పోటీ పరీక్షల్లో ఉండే పోటీని తట్టుకొని ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాలంటే ఖచ్చితంగా కోచింగ్ అవసరమని, పేద పరిస్థితిలో ఉన్న ఎస్సీ విద్యార్థులు ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో అధిక ఫీజులు చెల్లించే పరిస్థితి లేదు కావున ఉద్యోగాలు సాధించే అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని, ఎస్సీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిధులను మంజూరు చేయించి ఎస్సీ స్టడీ సర్కిల్లో ఉచిత కోచింగ్ ఇప్పించుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు.

# ఐటీ వృత్తిదారుల ప్రయోజనాలను కాపాడాలి

- భారత ప్రభుత్వం వెంటనే దౌత్యపరమైన చర్యలు తీసుకోవాలి
- హెచ్-1బి వీసా ఫీజు పెంపుపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆందోళన

**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** అమెరికా ప్రభుత్వం హెచ్-1బి వీసా ఫీజును సుమారు రూ.90 లక్షలు (సుమారు 1 లక్ష అమెరికన్ డాలర్లు) వరకు పెంచే నిర్ణయంపై రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. "ఇండో-అమెరికా సంబంధాల బలం ప్రతిభ, సాంకేతికత పరస్పర మార్పిడిలో ఉంది. ఇంత భారీగా ఒక్కసారిగా ఫీజు పెంపు చేయడం మా యువతపై, అంతర్జాతీయ స్థాయిలో పనిచేస్తున్న కంపెనీలపై తీవ్రమైన అనిశ్చితి కలిగిస్తుంది. మన దేశం, ముఖ్యంగా తెలంగాణ ఐటీ వృత్తిదారుల ప్రయోజనాలను కాపాడేలా భారత ప్రభుత్వం వెంటనే దౌత్యపరమైన చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకొని అమెరికాకు వెళ్తున్న వేలాది మంది ఐటీ నిపుణులు ఈ నిర్ణయం వల్ల ఉద్యోగ, వ్యాపార అవకాశాలపై ప్రభావం పడే ప్రమాదం ఉందని మంత్రి పేర్కొన్నారు. అమెరికా ప్రభుత్వం ఈ విషయంలో ఆర్థిక, వ్యాపార పరమైన దుష్పరిణామాలను అర్థం చేసుకునేలా ఐటీ కంపెనీలు, పరిశ్రమ సంఘాలు, ఎన్ఆర్ఐ నెట్‌వర్కులు ఒకే వేదికపైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. తొలగింపులు లేదా ఇబ్బందులు ఎదుర్కొనే నిపుణుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అవసరమైన సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని మరియు కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసి రాష్ట్ర ప్రతిభకు తగిన రక్షణ కల్పించడానికి కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా ఇచ్చారు.

# వర్షపు నీటిని భూమిలో ఇంకిద్దాం

- భూగర్భజలాలను పెంపొందిద్దాం
- వర్షపు నీటి సంరక్షణతోనే నీటి ఎద్దడి సమస్యకు పరిష్కారం
- హైదరాబాద్ నగరంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తప్పనిసరి
- ఇంకుడు గుంతల పై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి
- హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఇటీవల నగరంలో సాధారణం కన్నా అధికంగా వర్షపాతం నమోదవుతున్నా... పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరిస్తున్న నివాస, వాణిజ్య సముదాయలతోపాటు ఖాళీ స్థలాలు, బహిరంగ ప్రదేశాలన్నింటిని కాంక్రీట్‌తో కప్పేస్తుండటంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకే పరిస్థితి లేక భూగర్భజలాలు అడిగంటిపోతున్నాయి. ఫలితంగా తాగు నీటి కంటే నిత్యావసరాల నీటికోసం ట్యాంకర్ల డిమాండ్ పెరుగుతోంది. నగర తాగు నీటి అవసరాల కోసం జలాలను సుదూర ప్రాంతాల జలాశయాల నుంచి తరలించి శుద్ధి చేసి సరఫరా చేస్తుందుకు కోట్లాది రూపాయలు ఖర్చు అవుతుండగా... నగరంలో కురుస్తున్న వర్షపు మిలియన్ కొద్ది చుక్కలు వరద ప్రవాహంగా మారి మురుగు నాలల్లో వృధాగ కలిసి పోతున్నాయి.భూగర్భజలాలను పెంచితే సీజన్‌తో సంబంధం లేకుండా నిత్యావసరాల కోసం సరఫరా చేసే ట్యాంకర్ తాకిడి తగ్గుతుంది.నీటి సంరక్షణలో భాగంగా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూమిలోకి ఇంకేలా చేసి భూగర్భ జలాలను పెంచవచ్చు.మరోవైపు భారీ వర్షాలు కురిసినప్పుడు నగరంలో వరదలను నివారించవచ్చు.

### 'ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత'

మహానగంలో నీటి సంరక్షణ చర్యల ద్వారా ప్రతి ఇంటా భూగర్భ జలాలను రీస్టోర్ చేసుకునే దిశగా ఇప్పటికే నల్లా కనెక్షన్ ఉన్న వారితో పాటు కొత్త కనెక్షన్ తీసుకోవాలనుకునే వారి ఇంటి ప్రాంగణంలో ఇంకుడుగుంతల ఏర్పాటు హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ తప్పనిసరి చేసింది. నగరంలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పథకంలో భాగంగా ' ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత'అనే పేరుతో గతంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఇంకుడు గుంత నిర్మించుకోవడానికి అర్హత కలిగిన జియాలజిస్టులతో అవసరమైన సాంకేతిక సహకారాన్ని జలమండలి అందించనుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 300 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీరణంలో నిర్మించే ఇళ్లలో ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరి. నల్లా కనెక్షన్కు సంబంధించిన పర్మిషన్ లెటర్ లో సైతం ఇంకుడు గుంతల ఏర్పాటు షరతు ఉంటుంది. అయితే భవన నిర్మాణం సమయంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకున్నా.. కాలక్రమేణా దాన్ని పునరుద్ధరించుకోవడంలో ఆసక్తి చూపని వాళ్లను, మరి కొందరు అసలు ఇంకుడు గుంతలు నిర్మాణమే చేపట్టకుండానే ఇళ్లు నిర్మించుకున్న వాటిని గుర్తించి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని వారికి సూచించారు. శాస్త్రీయ పద్ధతిలో ఇంకుడు గుంతల నిర్మాణం హైదరాబాద్ లో భూగర్భ జలాలు క్షీణత లేకుండా ఉండేందుకు శాస్త్రీయ పద్ధతిలో ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టే విధంగా వినియోగదారులకు అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. భూగర్భజలాల పెంపు కోసం ప్రజా స్థలాలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. స్థలాలు, కాలనీలు, ప్రభుత్వ సముదాయాలు, విద్యా సంస్థలు,రోడ్డు పక్కన గల నివాస, వాణిజ్యసముదాయల రూఫ్ టాప్ నుండి కిందికి పడే వర్షపు నీటిని పైపుల ద్వారా సంరక్షణ కోసం ప్రజా ఇంకుడు గుంతల ఏర్పాటుకు సిద్ధమైంది. ఇప్పటికే జలమండలి బృందాలు ఎన్జీవోల సహకారంతో సర్వే ద్వారా ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలని ప్రాంతాలు గుర్తించింది. ఈ సంవత్సరం కాలనీలు మరియు ప్రభుత్వ పాఠశాల భవనాలలోని సాధారణ ప్రాంతాలలో ఎండిపోయిన/నిర్జీవమైన హ్యాండ్/పవర్ పంపుల బోర్ బావుల చుట్టూ వర్షపు నీటి సేకరణ నిర్మాణాలను చేపట్టడం జరిగింది. ఈ సంవత్సరం సుమారు 16000 వాటర్ హార్వెస్టింగ్ నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకొని హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్, జీహెచ్ ఎంసీ, హెచ్‌ఎండీఏ సమన్వయంతో లక్ష్యం దిశగా సాగుతుంది.

## ఈసారి గజగజే..

### పంజా విసరనున్న చలి..!

**న్యూఢిల్లీ (జనంసాక్షి) :** లా నినా కారణంగా భారత్‌లో.. ముఖ్యంగా ఉత్తర భారతదేశంలో ఎక్కువగా చలి ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పసిఫిక్ మహాసముద్రం చల్లబడడం కారణంగా నవంబర్, డిసెంబర్ నెలల్లో ఉత్తరభారతంలో మరింత మంచు కురుస్తుందని.. చలిగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. యూఎస్ నేషనల్ వెదర్ సర్వీస్ వాతావరణ అంచనా కేంద్రం అక్టోబర్, డిసెంబర్ మధ్య లా నినా అభివృద్ధి చెందే అవకాశం 71 శాతం ఉంటుందని అంచనా వేసింది.

ప్రపంచ వాతావరణ సంస్థ సెప్టెంబర్ ప్రారంభంలో లా నినా దృగ్విషయాన్ని ప్రకటించింది. తాత్కాలిక శీతల ప్రభావం ఉన్నప్పటికీ చాలా దేశాలలో ప్రపంచ ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా ఉంటాయని సంస్థ అంచనా వేసింది. భారత్‌లో భారీ వర్షాలు కురిశాయని.. ఈ క్రమంలో ప్రజలు తీవ్రమైన చలిని ఎదుర్కోవాల్సి ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. పసిఫిక్ మెరైన్ ఎన్విరాన్‌మెంట్ ల్యాబ్ ప్రకారం.. లా నినా భూమధ్యరేఖ పసిఫిక్‌లో అసాధారణంగా చల్లని సముద్ర ఉష్ణోగ్రతల ద్వారా వర్గీకరించబడుతుందని.. అయితే ఎల్ నినో భూమధ్యరేఖ పసిఫిక్‌లో అసాధారణంగా వెచ్చని సముద్ర ఉష్ణోగ్రతల ద్వారా వర్గీకరిస్తారన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370